# భారత శక్తి®
తెలుగు దినపత్రిక
Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 20 సంచిక:50 హైదరాబాద్, బుధవారం, 6 ఆగస్టు 2025 పేజీలు: 12 వెల: 1.00

## గతంలో బూతులు మాట్లాడిన నేతలు ఎవరూ గెలవలేదు: వెంకయ్య నాయుడు

హైదరాబాద్: పత్రికలు సమాజానికి దర్పణం లాంటివని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు అన్నారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 'విలీనం-విభజన' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. "సమాజంలోని అవినీతిని ప్రజలకు జర్నలిస్టులు వివరించాలి. నిజాన్ని తెలియజేసి తీర్పును ప్రజలకే వదిలేయాలి. మనం మాట్లాడే భాష హుందాగా ఉండాలి. గతంలో బూతులు మాట్లాడిన నేతలు ఎవరూ గెలవలేదు. అలాంటి వారిని నిలువరించాలని ఓ మహిళ నాతో అన్నారు. పోలింగ్‌బూత్‌ల ద్వారా బూతు నేతల నోరు మూయించాలని ఆమెకు చెప్పాను" అని వెంకయ్యనాయుడు అన్నారు.

## నేటి భారతం...

భక్తి అనేది ఒక అనిర్వచనీయమైన అనుభూతి..
మనసుతో ప్రార్థన చేయడం దేవుడికి ఎంతో ప్రీతి..
భక్తి పేరుతో అరాచకం, ఉన్మాదం అవాంఛనీయం..
హంగు, ఆర్భాటాలు ఏ దేవుడూ కోరుకోడు..
ఎదుటి వారికి కష్టం, నష్టం కలిగించకపోవడమే నిజమైన భక్తి..
సహాయం చేయకపోయినా పర్వాలేదు..
ఎదుటివారికి అన్యాయం చేయకండి..
మీ భక్తి.. ఆనందం కలిగించాలి గానీ.. అనార్థాలు తీసుకురావద్దు..
అందుకే అంటారు.. వీలైతే పాలు..
అవికూడా లేకపోతే నీళ్లు..
అదీ దొరక్కపోతే ఒక పుష్పం..
ఇవన్నీ లేకపోయినా భక్తితో ఒక నమస్కారం..

అది చాలు ఆ పరమేశ్వరుడి మనసు గెలవడానికి..
ఈ నిజం తెలుసుకుంటే మీలో ప్రతి ఒక్కరు ఒక కన్నప్ప అవుతాడు..
మీరో ఒక మహనీయుడు వెలుస్తాడు..

– బోయినపల్లి రమణా రావు,
సీనియర్ జర్నలిస్ట్..

భారత శక్తి®



# గణేశ మండపాలా.. గల్లీలను మూసేసే అవరోధాలా..?

భక్తి అనేది పవిత్రం ఉండాలి.. మనసులో ఉండాలి.. పారవశ్యంతో మైమరచిపోవాలి.. అంతేగానీ ఆర్భాటాలకు పోయి, ఒకరిని మించి ఒకరు భారీ ఎత్తున ఖర్చుపెడుతూ, పెద్ద పెద్ద మండపాలు కడుతూ.. భక్తిని ప్రదర్శించడం ఎంతవరకు భావ్యం.. దానికోసం అయ్యే ఖర్చును బలవంతంగా చందాల రూపాన వసూలు చేయడం మరొక దుర్మార్గపు చర్య.. రోడ్డు మధ్యలో మండపాలు నిర్మిస్తూ.. విద్యుత్ దీపాలతో అలంకరిస్తూ.. డీజే సౌండ్లతో అందరినీ ఇబ్బంది పెడుతూ గణేశ నవరాత్రులు జరుపుకోవడం ఎంతవరకు కరెక్ట్.. వీరు చేస్తున్న హంగామా వల్ల ఎంతమందికి ఇబ్బందులు ఎదురవుతున్నాయో ఒక్కసారైనా ఆలోచించారా..? ట్రాఫిక్ జామ్స్, యాక్సిడెంట్స్, క్యారెట్ షాకులు ఏర్పడటం.. ఎంత ప్రాణనష్టం జరుగుతుందో తెలుస్తోందా..? అసలు ఎందుకీ ఉన్మాదం..? ఒక్కసారి అందరూ.. ముఖ్యంగా యువత ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తోంది " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "..

- భక్తి ఉన్మాదంగా మారితే భయంకర పరిస్థితులు నెలకొంటాయి..
- మంటపాల పేరుతో రోడ్లను ఆక్రమిస్తే జనజీవనం అస్తవ్యస్తమౌతుంది..
- వాహనదారులకు, పాదచారులకు తీరని అసౌకర్యం కలుగుతుంది..
- దేవుడి పేరుతో చేస్తున్న దౌర్జన్యకాండలకు అంతం లేదా..?
- ఇతరులకు ఇబ్బంది కలిగిస్తూ పూజలు చేస్తే పుణ్యం వస్తుందా..?
- చెవులు చిల్లులు పడే డీజేలు.. తాగి తందనాలు ఇదేనా దేవుడి సేవ..?
- ఉత్సవాలు చేసుకోవద్దని ఎవరూ చెప్పడం లేదు.. ఒక పద్ధతిగా ఉండాలన్నదే చర్చ..
- హంగు, ఆర్భాటాలు ఆ విగ్నేశ్వరుడికి నచ్చుతాయా..? వరాలు కురిపిస్తాడా..?
- బలవంతపు చందాలు వసూలు చేసి, మండపాలు కడితే ముక్తి లభిస్తుందా..?
- ఇదేమి భక్తి.. ఇదేమి పద్ధతి..? అంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్న మేధావులు..
- ప్రభుత్వం దృష్టిపెట్టి ఈ పద్ధతికి చరమ గీతం పాడాలి..
- శాంతియుత వాతావరణంలో గణేశ నవరాత్రులు జరగాలి..
- ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ అందిస్తున్న ప్రత్యేక కథనం..

12లో





## మాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం: మంత్రి శ్రీధర్‌బాబు

12లో

# ధరాలి బాధితుల క్షేమం కోసం ప్రార్థిస్తున్నా: మోదీ



12లో



12లో

## తెలంగాణలో స్థానికత వ్యవహారంపై సుప్రీంలో ముగిసిన విచారణ.. తీర్పు రిజర్వు



## మంత్రి పదవి ఇస్తానంటేనే కాంగ్రెస్‌లోకి వచ్చాను ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

మంత్రి పదవి ఇస్తానంటేనే కాంగ్రెస్‌లోకి వచ్చా అని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కుండబద్దలు కొట్టారు. జూనియర్లకు మంత్రిపదవి ఇచ్చి తనను దూరం పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇవాళ(మంగళవారం) ఆయన మీడియాతో మాట్లాడారు.

12లో



## అద్వానీ రికార్డు బద్దలు కొట్టిన అమిత్ షా

ఢిల్లీ, ఆగష్టు 5 : భారతదేశ రాజకీయ చరిత్రలో కేంద్ర హెూం మంత్రిగా అత్యధిక కాలం పనిచేసిన వ్యక్తిగా అమిత్ షా రికార్డు సృష్టించారు. 2019 మే 31 నుంచి కేంద్ర హెూం మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అమిత్ షా, ఆరు సంవత్సరాల 64 రోజులకు పైగా ఈ పదవిలో కొనసాగుతూ, బీజేపీ అగ్రనేత ఎల్.కె. అద్వానీ (1998-2004) రికార్డును అధిగమించారు. ప్రధాని నరేంద్ర మోదీకి సన్నిహిత సహచరుడిగా, భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో కీలక వ్యూహకర్తగా అమిత్ షా పేరుగాంచారు.

గుజరాత్‌లో హెూం మంత్రిగా, బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా తన నాయకత్వ నైపుణ్యాన్ని చాటుకున్న అమిత్ షా, 2019లో మోదీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి హెూం మంత్రిగా కొనసాగుతున్నారు. అమిత్ షా హయాంలో ఆర్టికల్ 370 రద్దు, నక్సలిజం నిర్మూలనకు కఠిన చర్యలు, అంతర్గత భద్రత బలోపేతం వంటి కీలక నిర్ణయాలు ఆయన హయాంలోనే తీసుకున్నారు. మణిపూర్‌లో జాతుల ఘర్షణల సమయంలో రాష్ట్రపతి పాలన విధించడం వంటి సందర్భాల్లోనూ అమిత్ షా నిర్ణయాత్మక పాత్ర పోషించారు.

ఇక, అమిత్ షా రాజకీయ ప్రస్థానం 14 ఏళ్ళ వయసులో ఆర్.ఎస్.ఎస్‌లో చేరడంతో ప్రారంభమై, గుజరాత్ రాష్ట్ర శాసనసభ సభ్యుడిగా, బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా కొనసాగింది. 2019లో గాంధీనగర్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఎంపీగా గెలిచిన అమిత్ షా, కేంద్ర సహకార శాఖ మంత్రిగా కూడా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

భారత శక్తి

# ట్రంప్ తెంపరితనం...

ట్రంప్ నాలుక ఎప్పుడు మడతెట్టేస్తాడో ఎవరికీ తెలియదు.. ఏం మాట్లాడుతాడో అర్థం కాదు. అమెరికా ఫస్ట్ అనే నినాదంతో అమెరికా తప్ప ఇతర ఏ దేశంపైన అయినా తన నోటిదూల వ్యక్తం చేస్తుంటాడు. తాజాగా భారత్ పైనే అదే అసహనాన్ని వెళ్లగక్కాడు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల భారత ఆర్థిక వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా పెద్ద చర్చకు దారితీశాయి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా పేరుపొందిన భారతదేశాన్ని "డెడ్ ఎకానమీ" అని ఆయన వ్యాఖ్యానించడం చాలామందిని ఆశ్చర్యపరిచింది.భారత ప్రధాని నరేంద్రమోదీ నాకు మంచి మిత్రుడు. భారత్ అమెరికాకు మంచి మిత్ర దేశం.. రెండు దేశాల మధ్య వాణిజ్యం, వ్యాపారంతోపాటు సైనిక సహకారం బాగుంది' ఇదీ మొన్నటి వరకు ట్రంప్ పలికిన చిలుక పలుకులు. కానీ, ఇప్పుడు భారత్ అన్నా.. మోదీ అన్నా ట్రంప్ నిప్పులు చెరుగుతున్నారు. ఉరిమి చూస్తున్నారు. భారత్‌తో దోస్తీ కటీఫ్ చేసి.. పాకిస్తాన్‌తో మిత్రుత్వం పెంచుకుంటున్నారు. ఇక ప్రతీకార సుంకాలు భారీగా విధించారు. దీంతో భారత్, పాక్ సంబంధాలు దెబ్బతింటున్నాయి. ఈనేపథ్యంలో అసలు ట్రంప్‌కు కోపం ఎందుకు అన్న చర్చ జరుగుతోంది.ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ ఎదుగుతుండటం అమెరికాకు ఒక సవాలుగా మారింది. భారత్ వేగవంతమైన ఆర్థిక వృద్ధి, స్వతంత్ర విదేశాంగ విధానం, ఆంక్షలను ఎదుర్కొనే సామర్థ్యం ట్రంప్‌కు ఆందోళన కలిగిస్తోంది. గతంలో వాజ్‌పేయి ప్రభుత్వం ఫోఖ్రాన్ అణు పరీక్షల సమయంలో అమెరికా ఆంక్షలను సమర్థవంతంగా ఎదుర్కొన్నట్లే, ప్రస్తుతం కూడా భారత్ ఈ ఆంక్షలను బలంగా ఎదుర్కొంటోంది.భారత ప్రధాని నరేంద్రమోదీ నాకు మంచి మిత్రుడు. భారత్ అమెరికాకు మంచి మిత్ర దేశం.. రెండు దేశాల మధ్య వాణిజ్యం, వ్యాపారంతోపాటు సైనిక సహకారం బాగుంది' ఇదీ మొన్నటి వరకు ట్రంప్ పలికిన చిలుక పలుకులు. కానీ, ఇప్పుడు భారత్ అన్నా.. మోదీ అన్నా ట్రంప్ నిప్పులు చెరుగుతున్నారు. ఉరిమి చూస్తున్నారు. భారత్‌తో దోస్తీ కటీఫ్ చేసి.. పాకిస్తాన్‌తో మిత్రుత్వం పెంచుకుంటున్నారు. ఇక ప్రతీకార సుంకాలు భారీగా విధించారు. దీంతో భారత్, పాక్ సంబంధాలు దెబ్బతింటున్నాయి. అసలు ట్రంప్‌కు కోపం ఎందుకు అన్న చర్చ జరుగుతోంది.భారత్, అమెరికా మధ్య సంబంధాలు చారిత్రకంగా సమతుల్యంగా సాగుతున్నప్పటికీ, ఇటీవలి కాలంలో డొనాల్డ్ ట్రంప్ నాయకత్వంలో అమెరికా, భారత్‌పై కోపంతో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. భారత్ ఆర్థిక వృద్ధి, విదేశాంగ విధానం, వాణిజ్య ఒప్పందాలపై స్వతంత్ర నిర్ణయాలు తీసుకోవడం వంటి అంశాలు ఈ ఉద్రిక్తతకు కారణాలుగా కనిపిస్తున్నాయి.అమెరికా డెయిరీ ఉత్పత్తులను భారత్ కొనుగోలు చేయడానికి నిరాకరించడం ట్రంప్ కోపానికి ఒక ముఖ్య కారణం. చైనా అమెరికా డెయిరీ ఉత్పత్తులను కొనుగోలు చేయకపోవడంతో, భారత్‌ను కొత్త మార్కెట్‌గా చూసిన అమెరికా, ఈ విషయంలో నిరాశకు గురైంది. అమెరికాలో పశువులకు మాంసాహార ఆహారం ఇవ్వడం వల్ల ఉత్పత్తి అయ్యే పాల ఉత్పత్తులు భారత సాంస్కృతిక, ఆహార ఆచారాలకు అనుగుణంగా లేకపోవడంతో ప్రధాని మోదీ ఈ ఒప్పందాన్ని తిరస్కరించారు. ట్రంప్ దీనిని అమెరికా ఆర్థిక ప్రయోజనాలకు అడ్డంకిగా భావించారు.రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడం అమెరికాకు మరో కీలక సమస్యగా మారింది. రష్యా?ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు ఆర్థికంగా మద్దతు ఇస్తున్న దేశంగా భారత్‌ను అమెరికా దృష్టిలో ఉంచింది. ఈ యుద్ధం ఆగితే ఉక్రెయిన్‌లోని అరుదైన ఖనిజాలను స్వాధీనం చేసుకోవాలన్న ట్రంప్ ఆలోచనకు భారత్ అడ్డంకిగా కనిపిస్తోంది. భారత్ యొక్క ఈ విదేశాంగ విధానం, తన శక్తి అవసరాలను స్వతంత్రంగా నిర్వహించుకునే ప్రయత్నంగా ఉన్నప్పటికీ, అమెరికా దీనిని తమ భౌగోళిక రాజకీయ లక్ష్యాలకు వ్యతిరేకంగా భావిస్తోంది.పాకిస్తాన్‌లోని అణ్వాయుధాలపై అమెరికా పెట్టిన నియంత్రణ ఆపరేషన్ సిందూర్ ద్వారా బహిర్గతమవడం అమెరికాకు, ముఖ్యంగా ట్రంప్‌కు తీవ్ర ఆఘాతం కలిగించింది. ఈ ఆపరేషన్ ద్వారా అమెరికా రహస్య ఎజెండా బయటపడడంతో, భారత్ దాని విదేశాంగ విధానంలో మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. ఈ సంఘటన భారత్?పాకిస్తాన్ సంబంధాల్లో అమెరికా పాత్రను ప్రశ్నార్థకం చేసింది, ఫలితంగా ట్రంప్ భారత్‌పై కోపాన్ని మరింత పెంచింది.భారత్?పాకిస్తాన్ యుద్ధాన్ని ఆపివేయడంలో తామే కీలక పాత్ర పోషించామని ట్రంప్ పదే పదే చెప్పుకుంటున్నారు. భారత్ ప్రధాని మోదీ ఈ విషయంలో మూడో దేశం జోక్యం లేదని పార్లమెంటులో స్పష్టం చేశారు. ఈ ప్రకటన ట్రంప్ వ్యక్తిగత గౌరవాన్ని దెబ్బతీసింది. భారత్ ఈ స్వతంత్ర ధోరణి, అమెరికా ఆధిపత్య ఆలోచనలకు వ్యతిరేకంగా ఉండటం ట్రంప్ కోపానికి మరో కారణంగా మారింది.అమెరికా వాణిజ్య ఒప్పందాల్లో తన షరతులను రుద్దేందుకు ప్రయత్నించినప్పటికీ, భారత్ తన ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకోవడంలో దృఢంగా ఉంది. ఈ నేపథ్యంలో, ట్రంప్ భారత ఉత్పత్తులపై 25 శాతం టారిఫ్ విధించారు. అయితే, భారత్ ఈ ఆంక్షలను సమర్థవంతంగా ఎదుర్కొంటూ, పరస్పర ప్రయోజనాల ఆధారంగా మాత్రమే ఒప్పందాలకు సిద్ధమని స్పష్టం చేసింది. ఈ ధోరణి ట్రంప్‌కు మరింత కోపం తెప్పించింది.ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ ఎదుగుతుండటం అమెరికాకు ఒక సవాలుగా మారింది. భారత్ వేగవంతమైన ఆర్థిక వృద్ధి, స్వతంత్ర విదేశాంగ విధానం, ఆంక్షలను ఎదుర్కొనే సామర్థ్యం ట్రంప్‌కు ఆందోళన కలిగిస్తోంది. గతంలో వాజ్‌పేయి ప్రభుత్వం ఫోఖ్రాన్ అణు పరీక్షల సమయంలో అమెరికా ఆంక్షలను సమర్థవంతంగా ఎదుర్కొన్నట్లే, ప్రస్తుతం కూడా భారత్ ఈ ఆంక్షలను బలంగా ఎదుర్కొంటోంది.

# ఆపరేషన్ కుంకీ సక్సెస్

తిరుపతి, ఆగస్టు 5



రాష్ట్రంలో 'ఆపరేషన్ కుంకీ' మొదలైంది. కర్ణాటక నుంచి తెచ్చిన కుంకీ ఏనుగులతో చేపట్టిన తొలి ఆపరేషన్ విజయవంతమైంది. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం మొగిలి వద్ద మామిడి తోటలను ధ్వంసం చేస్తున్న ఏనుగుల గుంపును కుంకీలు దారి మళ్లించి, అడవుల్లోకి తరిమికొట్టాయి. కృష్ణ, జయంత్, వినాయక అనే పేరు గల కుంకీలు అటవీ ఏనుగులు పంటల వైపు రాకుండా అడ్డుకున్నాయి. మొగిలి గ్రామ ప్రాంతంలో 15 రోజులుగా ఏనుగుల సంచారం ఉంద నే సమాచారంతో అధికారులు కుంకీ ఆపరేషన్ నిర్వహించారు. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వర కూ సాగిన ఈ ఆపరేషన్‌లో కృష్ణ అనే కుంకీ చాలా చురు గ్గా పాల్గొందని అటవీశాఖ అధికారులు సోమవారం తెలిపారు. కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులను తెచ్చాక రెండు నెలల శిక్షణ అనంతరం ఈ ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించడం పట్ల ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల రైతులు, ప్రజలకు ఈ ఆపరేషన్ భరోసా ఇస్తుందన్నారు. తదుపరి ఆపరేషన్ పుంగనూరు అటవీ ప్రాంతంలో చేపడతామన్నారుమామిడి తోటలు, అరటి తోటలు, మిర్చి తోటలు ఏ పంటనైనా నాశనం చేస్తున్నాయి. రైతులు కాపలా కాసినా ఏం లాభం లేదు. కొన్నిసార్లు ఇంటి పెరటిలోకి వచ్చేసి, గదుల వరకూ చేరిపోయాయి. అటవీ శాఖ ఎంత ప్రయత్నించినా ఏనుగుల గుంపు అదుపులోకి రాలేదు. అక్కడే రంగంలోకి దిగింది 'ఆపరేషన్ కుంకీ'! ఈ సంక్షోభాన్ని అధిగమించేందుకు అటవీ శాఖ ఒక ప్రత్యేక యోచనకు వెళ్లింది. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ అటవీ శాఖ మంత్రి కూడా కావడంతో ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించారు. కర్ణాటక రాష్ట్రం నుంచి కుంకీ ఏనుగులు తీసుకురావాలని నిర్ణయించారు. వీటిని సాధారణ ఏనుగులా అనుకోవద్దు. ఇవి ప్రత్యేకంగా శిక్షణ పొందిన ఏనుగులు. అడవిలో దారి తప్పిన, అల్లరి చేస్తున్న, ప్రజలకు ముప్పుగా మారిన ఏనుగుల్ని దారి మళ్లించడంలో ఇవి గజదళ పటాపంజలాలు. ఈసారి కృష్ణ, జయంత్, వినాయక్ అనే మూడు కుంకీ ఏనుగులు రంగంలోకి దిగాయి. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు కొనసాగిన ఆపరేషన్‌లో ఇవి అద్భుతంగా పని చేశాయి. మొగిలి ప్రాంతంలో సంచరిస్తున్న ఏనుగుల గుంపును పంటప్రాంతాల వైపు రాకుండా అడ్డుకుని, అటవీ దారుల్లోకి మళ్లించాయి. ఎంతోకాలం తర్వాత వచ్చిన గెలుపు శబ్దం రైతులకు ఇది చిన్న విజయం కాదు. ఇది పంట రక్షణ కాదే కాదు.. ప్రాణాల రక్షణ. గత కొన్ని వారాలుగా సరిహద్దు ప్రాంత రైతులు, గ్రామస్థులు భయంతో ఇళ్లే వదిలిపెట్టి పొలాల్లోకి వెళ్లటం మానేశారు. ఈ ఆపరేషన్ విజయవంతం కావడం వల్ల, ఆ గ్రామాల్లో మళ్లీ కాస్త నిశ్చింత శాసనం నెలకొంది. ఇది కేవలం మొదటి ఆపరేషన్ మాత్రమే. కుంకీ ఏనుగులను రాష్ట్రానికి ఇచ్చిన కర్ణాటక ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకి, పర్యావరణ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రేకి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న అటవీ శాఖ అధికారులకు, మావటిలకు, కావడిలకు అభినందనలు తెలియజేశారు. కుంకీ ఏనుగులు అంటే ఏమిటి? వీటి ప్రత్యేకత ఏంటి? కుంకీలు అంటే ఏనుగుల మధ్య అంతరంగిక భాషను, సంకేతాలను అర్థం చేసుకునే శిక్షణ పొందిన ప్రత్యేక ఏనుగులు. ఇవి సాధారణ గజరాజుల్లా అల్లరి చేయవు. మార్గదర్శకుల్లా, నియంత్రకుల్లా పని చేస్తాయి. అడవిలో తప్పిపోయిన ఏనుగులకు ఇది నీ దారి కాదు.. వెనక్కి వెళ్లు అన్నట్టుగా సంకేతాలు ఇస్తాయి. అటవీ శాఖ అధికారులు, మావటిలు వీటిపై అధిక నియంత్రణ కలిగి ఉంటారు కర్ణాటక, కేరళ వంటి రాష్ట్రాల్లో ఇలాంటివి చాలా విజయవంతంగా పనిచేస్తున్నాయి. ఇప్పుడు ఆ మోడల్‌ను మొదటిసారి ఏపీకి తీసుకురావడం ఇది. రెండు నెలల శిక్షణ తర్వాత మొదటి ఆపరేషన్‌లోనే మంచి ఫలితాలు రావడం ప్రభుత్వ ప్రణాళికా విజయంలో భాగం అని చెప్పొచ్చు. ఈ తరహా చర్యల అవసరం ఎందుకు ఏర్పడింది? పర్యావరణ మార్పులు, అడవుల సంకుచితత వల్ల జంతువులు నివాస ప్రాంతాల వైపు వస్తున్నాయి. వాటికి ఆహారం దొరకడం లేదంటే, తాగునీటి కోసం బయటకు వస్తున్నాయి. కానీ వాటివల్ల పంటలు నాశనం అవుతున్నాయి. కొన్నిసార్లు ప్రజల ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడుతోంది. ఏనుగులు అతి పెద్ద వన్యమృగాలు కావడంతో, ఇవి రోడ్డుపైకి వచ్చాయంటే ఆ ప్రాంతమంతా అల్లకల్లోలం అవుతుంది. అందుకే వాటిని హింసించకుండా, వాటిని గమనించగలిగే, క్రమబద్ధంగా అడవిలోకి మళ్లించగలిగే మార్గంగా కుంకీలు ఉపయోగపడతాయి. ఇదే మొదటి అడుగు.. మరెన్నో ముందున్నాయి! పవన్ కళ్యాణ్ చెప్పినట్టుగా ఈ విజయవంతమైన మొదటి ఆపరేషన్‌తో ఏపీ ప్రభుత్వం ఆపరేషన్ కుంకీని మరింత విస్తరించబోతోంది. తదుపరి ఆపరేషన్‌ను పుంగనూరు అటవీ ప్రాంతంలో చేపట్టేందుకు ఏర్పాట్లు మొదలయ్యాయి. సరిహద్దు రైతులకు భరోసా ఇవ్వడమే కాకుండా, వన్యప్రాణుల్ని హింసించకుండా నిర్వహించే విధానానికి ఇది మార్గదర్శకమవుతుంది. ఏనుగులు అడవిలో ఉన్నాయంటే.. అటవీ సంపద. కానీ అదే ఏనుగులు గ్రామాల్లోకి వస్తే ప్రమాదం. ఈ రెండు మధ్య సానుకూల సమతుల్యత కోసం కుంకీ ఏనుగుల జోక్యం అనివార్యం. ఈ విజయవంతమైన ఆపరేషన్‌కు అటవీ శాఖకు అభినందనలు తెలపాల్సిందే. అదే సమయంలో, రైతులకు నిజమైన భరోసా ఇచ్చేందుకు ప్రభుత్వం చూపుతున్న తక్షణ చర్యలకు ప్రజల నుంచే మంచి స్పందన రావాలి. ఆపరేషన్ కుంకీతో సరిహద్దు ప్రాంత రైతులకి భరోసా. ? కుంకీ ఏనుగుల తొలి ఆపరేషన్ విజయవంతం? పంటల్ని ధ్వంసం చేస్తున్న ఏనుగుల్ని.. కుంకీలు దారి మళ్లించాయి? తొలి ఆపరేషన్ విజయవంతం చేసిన అటవీ శాఖ అధికారులు, సిబ్బందికి అభినందనలంటూ ట్వీట్ చేశారు. ఏనుగుల గుంపుల బారి నుంచి పంటలు, ప్రజల ప్రాణాలను కాపాడే దిశగా సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్ర భుత్వం ప్రణాళికాబద్ధంగా పని చేస్తోందని, ఈక్రమంలో కుంకీలతో చేపట్టిన తొలి ప్రయత్నం ఫలించడానికి కృషి చేసిన మావటీలు, అటవీ అధికారులకు ఆయన అభినందనలు తెలిపారు. అడగ్గానే కుంకీ ఏనుగులు ఇచ్చిన కర్ణాటక సీఎం సిద్దరామయ్య, అటవీమంత్రి ఈశ్వర్ ఖండ్రేకు పవన్ మరోసారి కృతజ్ఞతలు తెలిపారు.

# పర్యటనలకే పరిమితమా

విజయవాడ, ఆగస్టు5,

వైసీపీ అధినేత వైఎస్ జగన్ జిల్లా పర్యటనల్లో ఊపు కనిపిస్తుంది. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం వైసీపీ గత ఐదేళ్ల పాలనపై మాత్రం ప్రజల మనసుల నుంచి తొలగిపోలేదు. జిల్లా పర్యటనలు సక్సెస్ అయినంత మాత్రాన సరిపోదు. గ్రౌండ్ లెవెల్ లో ఓటు బ్యాంకును పెంచుకునే ప్రయత్నం చేయాల్సి ఉంటుంది. కానీ జగన్ ఆ పని చేయకుండా తాను జిల్లాల్లో పర్యటిస్తూ కేవలం క్యాడర్, లీడర్ కు దగ్గరవుతున్నారు తప్పించి గత ఎన్నికల సమయంలో దూరమయిన వర్గాలను దగ్గరకు చేసుకునే ప్రయత్నం మాత్రం చేయడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కేవలం పర్యటనలతోనే పార్టీకి హైప్ తెచ్చే ప్రయత్నం కొంత వరకూ సక్సెస్ అవుతుందేమో కాని, గెలిచేటంత లేదని మాత్రం వైసీపీ నేతలే చెబుతున్నారు. జగన్ జిల్లాల పర్యటనలు కూడా అధికార పక్షానికి విమర్శలు చేయడానికి ఊతమిచ్చే విధంగానే మారుతున్నాయి. పరామర్శల పేరుతో జగన్ జైలు యాత్రలు చేస్తున్నారు తప్పించి ప్రజలకు ఉపయోగపడే పర్యటనలు చేయడం లేదని పార్టీ నేతలే అంటున్నారు. ఇప్పటి వరకూ కేసులు నమోదయి జైళ్లలో ఉన్న నేతలను, జిల్లాల్లో పార్టీ ముఖ్య నేతల పరామర్శలకే పరిమితమవుతున్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంపై జగన్ క్షేత్రస్థాయిలో కార్యక్రమాలను పార్టీ నేతలకు, కార్యకర్తలకే వదిలేశారు. తాను మాత్రం ఇప్పటి వరకూ ప్రజా సమస్యలపై ఆందోళనకు మాత్రం దిగలేదన్నవిమర్శలు సొంత పార్టీ నేతల నుంచి వినిపిస్తున్నాయి. రైతుల సమస్యలపై గుంటూరు, పొదిలి, బంగారు పాళ్యం వెళ్లినప్పటికీ ఎక్కువ యాత్రలు నేతల పరామర్శకేనని అంటున్నారు. 2019 ఎన్నికలకు ముందు జరిగిన విషయాలను ఈ సందర్భంగా నేతలు గుర్తు చేస్తున్నారు. గతంలో జగన్ వివిధ అంశాలపై నిరాహార దీక్షలతో పాటు ధర్నాలుకూడా చేశారని, కానీ ఇప్పుడు ఆందోళన విషయంలో మాత్రం పాలు పంచుకోకుండా నేతలకే అప్పజెప్పడంపై కొందరు నేతలు కూడా అభ్యంతరం తెలుపుతున్నారు. ఆ దీక్షలు.. ధర్నాలు జగన్ ను లీడర్ గా చేశాయి. కానీ ఇప్పుడు మాత్రం పరామర్శలకు, ఓదార్పు యాత్రలకు మాత్రమే పరిమితమవుతున్నారని, గత ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయాలపై అధికార పార్టీ దూకుడు పెంచుతుంటే జగన్ మాత్రం నిదానంగా వ్యవహరించడం మాత్రం క్యాడర్ ను కూడా ఒకింత అయోమయంలోకి నెడుతుంది. ఇప్పటికైనా జగన్ ప్రజా సమస్యలపై నేరుగా పోరాటం చేస్తే గెలుపునకు దగ్గరవుతామన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

# లొంక కేసారం మహిళామణుల ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం

కమాన్ పూర్

గత 10 సంవత్సరాలుగా రహదారులు బాగాలేక ఎన్నో కష్టాలు పడుతున్న మాకు కల్వచర్ల గ్రామంలోని ప్రధాన రహదారినీ ఇటీవల గ్రామానికి విచ్చేసిన రాష్ట్ర మంత్రివర్యులు దుదిళ్ళ శ్రీధర్ బాబు గతంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యను పరిష్కరించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ లొంకకేసారం గ్రామానికి చెందిన రోడ్డ వరలక్ష్మి ఆధ్వర్యంలో గ్రామ మహిళామణుల కలిసి దాదాపు జడ్పీటీసీ గంటవెంకటరమణ రెడ్డికి ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. అనంతరం వరలక్మీ మాట్లాడుతూ గ్రామంలోని



ప్రధాన సమస్యను పరిష్కరించి, రోడ్డు నిర్మాణ పనులను దాదాపు 80రోజులు ప్రతి క్షణం పర్యవేక్షిస్తూ రోడ్ నిర్మాణం పూర్తిచేయడంలో కీలక పాత్ర పోషించిన మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి కి, రోడ్డు నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేసిన పిడిఆర్ కన్స్ట్రక్షన్స్ వారికి గ్రామ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతూ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి మోడల్ విలేజ్ గా తయారు చేయాలని కోరారు. అనంతరం మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ రోడ్డు గ్రామ ప్రజలందరి సహకారంతోనే పూర్తయిందని , లొంక కేసారం కి గ్రామం రోడ్డు కూడా త్వరలోనే ప్రారంభం అవుతుందని తెలిపారు అలాగే భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ సోషల్ మీడియా ఇంచార్జ్ మేకల మారుతి యాదవ్,లొంకకేసారం కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు వీరగోని శ్రీనివాస్ గౌడ్,ఉమ్మడి కల్వచర్ల మాజీ అధ్యక్షులు రవీందర్ గౌడ్, రోడ్డ సంపత్ సీనియర్ నాయకులు బూడిద రాజేందర్, ఆసం రాజు, కన్నూరి శ్రీనివాస్, కన్నూరి సంపత్, యాదగిరి కుమార్,వేముల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీకి బయలుదేరిన మంత్రులు, ఎమ్మెల్యేలు

హైదరాబాద్

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును ఆమోదించుకోవడానికి తెలంగాణ కాంగ్రెస్ ఢిల్లీలో చేపట్టిన మూడు రోజుల కార్యాచరణలో భాగంగా మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, పలువురు ఎమ్మెల్యేలు, బీసీ సంఘాల నేతలు శంషాబాద్ విమానాశ్రయం నుండి ఢిల్లీ బయలుదేరారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ రోల్ మోడల్ గా రాహుల్ గాంధీ గారి వాగ్దానం మేరకు తెలంగాణ వ్యాప్తంగా ఇంటింటి సర్వే జరిపి ఎస్సీ ఎస్టీ బీసీల లెక్కలు తీసి సబ్ కమిటీ, కేబినెట్,శాసన సభ ఆమోదం తెలిపి గవర్నర్ ద్వారా రాష్ట్రపతి గారికి బిల్లును పంపించడం జరిగిందని అన్నారు.

శాసన సభ మద్దతు ఇచ్చిన భారతీయ జనతా పార్టీ ఢిల్లీకి వెళ్లిన తర్వాత ముస్లింల పేరు మీద బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు.. తెలంగాణలో ఉన్న ప్రతి రాజకీయ పార్టీ నాయకులు బలహీన వర్గాలకు రిజర్వేషన్లు ఇవ్వాలని ఆకాంక్షతో సామాజిక న్యాయం కోరుకునే ప్రతి వ్యక్తి ఈ మూడు రోజుల పాటు ఢిల్లీ వచ్చి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవాల్సిందే. తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా అందరికి విజ్ఞప్తి చేస్తున్న . కాంగ్రెస్ శ్రేణులు అంతా ముఖ్యమంత్రి ,పిసిసి అధ్యక్షుడు ఆలోచన మేరకు ఎఐసిసి ఆదేశాల మేరకు ఢిల్లీలో జరుగుతున్న 5, 6, 7వ తేదీల్లో జరిగే కార్యక్రమాల్లో ఎటువంటి ఆలోచనల లేకుండా కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చే కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు.

===========================

# రగులుతున్న రాప్తాడు...

అనంతపురం, ఆగస్టు 5,

రాయలసీమలో ఫ్యాక్షన్ తగాదాలు ఇంకా సమసిపోయినట్లు కనిపించడం లేదు. ఇటు వైసీపీ, అటు టీడీపీ నేతలు చేస్తున్న కామెంట్స్ ఇందుకు నిదర్శనం. పరిటాల రవి హత్య తర్వాత కొన్నాళ్లు పాటు ప్రశాంతంగా ఉన్న అనంతపురం జిల్లాలో తిరిగి ఘర్షణ వాతావరణం తలెత్తింది. తాడిపత్రిలో జేసీ ప్రభాకర్ రెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డిల మధ్య మాటల యుద్ధం పీక్స్ కు చేరుకుంది. తాడిపత్రిలోకి పెద్దారెడ్డిని అడుగుపెట్టనివ్వనని జేసీ, ఎలా అడ్డుకుంటాడో చూస్తానంటూ పెద్దారెడ్డి సవాళ్లు, ప్రతిసవాళు విసురుకుంటున్నారు. ఇదే రకమైన వ్యవహారం ఇప్పుడు అదే జిల్లాలోని రాప్తాడు నియోజకవర్గంలోనూ కనిపిస్తుంది. మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే పరిటాల సునీత మధ్య వార్ మొదలయింది. ఇద్దరు నేతలు తగ్గేదేలేదంటున్నారు. రాప్తాడులో కొంతకాలం జగన్ పర్యటించిన తర్వాత ఇది మరింత తీవ్రంగా మారింది. రాప్తాడు నియోజకవర్గంలో అవినీతిపైన తాను పోరాటం చేస్తానని తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి అంటుంటే.. గత ప్రభుత్వంలోనే అవినీతి విచ్చలవిడిగా జరిగిందని, త్వరలో తోపుదర్తి ప్రకాశ్ రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయమని సునీతమ్మ అంటున్నారు. దీనిపై ప్రకాశ్ రెడ్డి స్పందించారు. తాను నాలుగైదు నెలలకు జైలుకు వెళ్లనని ఇరవై 0సంవత్సరాల పాటు జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానంటూ ప్రకాష్ రెడ్డి బహిరంగంగా ప్రకటించారు. గతంలోనూ పరిటాల రవీంద్ర అరాచకాలపై తాను పోరాడిన విషయాన్ని ఆయన గుర్తు చేస్తున్నారు. తాను మానసికంగా సిద్ధంగా ఉన్నానని కూడా చెప్పారు అయితే దీనికి పరిటాల సునీత ఘాటుగా స్పందించారు. తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి వ్యాఖ్యలు చూస్తుంటే మళ్లీ హత్యలు చేసేందుకు సిద్ధమైనట్టు కనిపిస్తోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఇరవై ఏళ్లు జైలులో ఉండాలంటే హత్యలు చేసే వెళ్లాలని, అలాంటి ఆలోచనలు ఏమైనా ఉంటే మానుకొని జాగ్రత్తగా ఉండు ప్రకాష్ రెడ్డి అంటూ సునీతమ్మ హెచ్చరించారు. తాము నీలాగా ఆలోచిస్తే.. నువ్వు ఇంత స్వేచ్ఛగా మాట్లాడగలుగుతావా అని ప్రశ్నించారు. గతంలో జరిగిన చరిత్రను వక్రీకరిస్తూ మా పార్టీ నాయకులు, కార్యకర్తలను రెచ్చగొడుతున్నావంటూ మండిపడ్డారు. పరినువ్వు చేసిన పాపాలు పండాయని.. జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని పరిటాల సునీత సూచించారు. తమ ప్రభుత్వంలో అంతా చట్ట ప్రకారం ఉ ంటుంది కాబట్టే నీ జైలు బాటకు కాస్త సమయం పడుతోందన్నారు. దీంతో రాప్తాడు నియోజకవర్గంలో ఎప్పుడు ఏం జరుగుతుందన్న టెన్షన్ నెలకొంది.

# జిహెచ్ఎంసి పబ్లిక్ స్థలాలు అక్రమ రిజిస్ట్రేషన్లు కాపాడే నాథుడే లేడా..

ఎల్బీనగర్,(భారత శక్తి) ఆగస్టు 5 :


- విశ్వేశ్వరాయ ఇంజనీర్స్ కో-ఆపరేటివ్ హౌసింగ్ లో వెలుగు చూసిన అక్రమ ఘటన..
- సొసైటీ సెక్రెటరీ కే. రవీందర్ రెడ్డి చేసిన నిర్వాకం..
- ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్న సొసైటీ సభ్యులు..
- ఈమేరకు జీ.హెచ్.ఎం.సి. జోనల్ కమిషనర్ కి ఫిర్యాదు..
- అయితే ఇప్పటికే ఈ సొసైటీ రద్దు కాబడినది..
- రద్దైన సొసైటీకి ఇంకా సెక్రెటరీగా చెప్పుకుంటూ అక్రమాలు..
- తప్పుడు రిజల్యూషన్ సృష్టించి ప్లాట్ల విక్రయం..
- సబ్ రిజిస్టర్ భారీ ముడుపులు తీసుకుని అక్రమ పద్ధతిలో రిజిస్ట్రేషన్...


ఎల్బీనగర్ నియోజకవర్గం లో వెలుగు చూసిన అవినీతి అక్రమాలు..











నివాస స్థలాలకు, గృహనిర్మాల కోసం అందరూ ఏకమై ఒక సొసైటీని సృష్టించుకున్నారు.. సదరు సొసైటీ రిజిస్టర్ కూడా చేసుకున్నారు.. కానీ కొన్ని అనివార్య కారణాల వలన సొసైటీ రద్దు కాబడింది.. అయిననూ రద్దైన ఆ సొసైటీకి ఇంకా సెక్రటరీ అని చెప్పుకుంటున్న ఒక వ్యక్తి సొసైటీకి సంబంధించిన ప్లాట్లను అక్రమ పద్ధతిలో ఇతరులకు విక్రయిస్తున్న సంఘటన వెలుగు చూసింది.. ఆ వివరాలు ఒకసారి చూద్దాం.. కాగా ఇదే విషయమై సొసైటీకి సంబంధించిన సభ్యులు ఈ అక్రమ విక్రయాల వివరాలను పొందుపరుస్తూ జె.హెచ్.ఎం.సి. జోనల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు..కర్మన్ ఘాట్ సర్వే నెంబర్ 59లో విశ్వేశ్వర ఇంజనీర్స్ కాలనీలో ప్లాట్ నెంబర్ 398, 399,400,401,402,403, ఈ ఫ్లాట్ల మొత్తం 2000 గజాలు విశ్వేశ్వరయ్య ఇంజనీర్స్ హౌసింగ్ సొసైటీపై ఉన్నాయి.. కానీ అక్రమంగా హౌసింగ్ సొసైటీ మాదే అని ఒక ఫేక్ రెజల్యూషన్ ద్వారా కొందరు వ్యక్తులతో కుమ్మక్కై వారి పేరుమీద రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది.. కాగా విశ్వేశ్వరాయ ఇంజనీర్స్ కాలనీ సంక్షేమ సభ్యులు జిల్లా కలెక్టర్ కి హౌసింగ్ సొసైటీ వారికి సంబంధిత వ్యక్తిపై ఫిర్యాదు చేయడం జరిగింది.. ఇట్టి హౌసింగ్ సొసైటీ గత 40 సంవత్సరాల నుంచి ఎటువంటి కార్యక్రమాలను, లావాదేవీలను జరపడం లేదు. అప్పుడున్న సభ్యులకు సంబంధం లేకుండా ఒకే వ్యక్తి ఫేక్ రెజల్యూషన్ తనకై తానే సొంతంగా తయారు చేసుకొని తనకు అధికారం ఉంది అని కొందరు వ్యక్తులతో కుమ్మక్కయి.. ప్లాట్లను 30 మే 2025 నాడు రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది.. అయితే ఇట్టి అంశంపై సబ్ రిజిస్టర్ కి ఫిర్యాదు కూడా చేయడం జరిగింది.. అలాగే సంబంధిత సభ్యులు ఈ అంశంపై జిల్లా కలెక్టర్ కి అదే విధంగా హౌసింగ్ సొసైటీ వారికి ఫిర్యాదు చేసి, సంబంధిత న్యాయస్థానంలో కూడా న్యాయ పోరాటం చేయడానికి పూనుకున్నారు.. కావున ఈ సంబంధిత ప్లాట్లకు ఎటువంటి నిర్మాణ అనుమతులను మంజూరు చేయకూడదని సభ్యులు మనవి చేస్తున్నారు..

సదరు సొసైటీ రద్దుఅయినప్పటికి కె. రవీందర్ రెడ్డి అనే వ్యక్తి 2021వ సంవత్సరములో తప్పుడు రిజల్యూషన్ తయారుచేసి, సదరు రిజల్యూషన్ లో కె. రవీందర్ రెడ్డి కి సదరు సొసైటీకి సంబంధించిన ప్లాట్లను విక్రయించుటకు అధికారము ఇచ్చినట్లు పేర్కొని, సదరు సొసైటీకి సంబంధించిన 07 (ఏడు) పాట్లు, ప్లాటు నెంబర్లు: 398 నుండి 404, సుమారు 2,000 చదరపు గజములను విక్రయించి వారి పేర్లపై రిజిస్ట్రేషన్ చేసి, కొనుగోలుదారులనుండి పైకము తీసుకొనివున్నారు..

కావున జోనల్ కమిషనర్ ఈ విషయాలను క్షుణ్ణంగా పరిశీలించి, తగిన విచారణ జరిపించి.. కె. రవీందర్ రెడ్డి పై చట్టరీత్యా చర్యతీసుకొని, సదరు కె. రవీందర్ రెడ్డి రిజిస్ట్రేషన్ చేసిన ప్లాట్లను రద్దు చేయాలని సభ్యులు మనవి చేశారు..

కాగా 1982వ సంవత్సరములో విశ్వేశ్వరాయ ఇంజనీర్స్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెట్ కె. రవీందర్ రెడ్డి, తండ్రి : కె. పురుషోత్తం రెడ్డి సెక్రటరీగా వ్యవహరిస్తూ, మిగిలిన సభ్యులతో 1982వ సం.లో టి.బి. నెంబరు: 313 దాఖలా ప్రారంభించి తదుపరి సదరు సొసైటి రద్దుకాబడినది. ఇది గమనించగలరని వారు విజ్ఞప్తి చేశారు..

సంబంధిత డాక్యుమెంట్స్ నెంబర్స్ ఈ విధంగా ఉన్నాయి..

# పవన్ .. వన్ గా ఎదుగుతారా

## కాపు సామాజిక వర్గంలో చర్చ

అనంతపురం, ఆగస్టు 5,



జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు ఎన్నికలకు ముందు ఉన్న పొలిటికల్ పాపులరిటీ ఇప్పుడు ఉందా? లేదా? అన్న చర్చజరుగుతుంది. విపక్షాలు సయితం పవన్ కల్యాణ్ ను అంత తేలిగ్గా విమర్శించడానికి ముందుకు రావడం లేదు. అందుకు ఒకే ఒక ప్రధానకారణం.. పవన్ కల్యాణ్ వెంట లక్షలాది మంది అభిమానులు ఉండటం ఒక కారణమయితే .. మరొకవైపు ప్రధానమైన, అధికారంలోకి రావడానికి ఎక్కువ స్థానాలు గెలిచి పాలన పగ్గాలు చేపట్టడానికి నెలవైన తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలే కారణం. పవన్ కల్యాణ్ కు గత ఎన్నికల్లో కేవలం అభిమానులు మాత్రమే కాకుండా కాపు సామాజికవర్గం కూడా వెనక నిలబడింది. తమ నేత అధికారంలోకి వస్తారని భావించి అందరూ ఒక్కటయి పవన్ కు సపోర్టు చేశారు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన ఏడాది గడిచిన తర్వాత పవన్ కల్యాణ్ కు తాము చొక్కాలు చించుకుని మద్దతిచ్చినా తమ వైపు చూడటం లేదన్న బాధ కాపు సామాజికవర్గంలో వ్యక్తమవుతుంది. ముఖ్యంగా తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో కాపు సామాజికవర్గం తీవ్రమైన అసంతృప్తితో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. పవన్ కల్యాణ్ కు మద్దతిచ్చినందు వల్ల తమకు ప్రత్యేకంగా జరిగిన ఉపయోగం లేదని, తమ ప్రయోజనాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలోనూ పవన్ కల్యాణ్ సరిగా వ్యవహరించడం లేదని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. తమకు న్యాయపరంగా దక్కాల్సిన పథకాలు కూడా అందడం లేదని వారు వాపోతూ కామెంట్స్ పెడుతున్నారు. పథకాలు.. పదవులు... అధికారానికి రావడానికి తామే ప్రధాన కారణమని తెలిసినా పవన్ కల్యాణ్ మాత్రం దానిని పట్టించుకోకుండా కేవలం ఉప ముఖ్యమంత్రి గానే ఉంటూ కూటమి ప్రభుత్వంలో ఒక మంత్రిగానే వ్యవహరిస్తున్నారన్న అభిప్రాయం వారిలో ఏర్పడిందంటున్నారు. తమకు అవసరమైన సాయం చేయలేనప్పుడు మనోడు అనుకోవడం కూడా వృథాయేనని బహిరంగంగా కామెంట్స్ చేస్తున్నారు. కనీసం రాజకీయ పదవులు కావచ్చు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు కావచ్చు. తమను దూరం పెట్టినా కూడా పవన్ ప్రశ్నించడం లేదని అంటున్నారు. అయితే పవన్ కల్యాణ్ సన్నిహితులు మాత్రం లబ్దిదారుల అర్హత ఉన్నవారందరికీ కులాలు, మతాలకు అతీతంగా పథకాలు అందుతున్నాయని, ఇందులో ప్రత్యేకించి సిఫార్సు చేయడం ఉండదని అంటున్నారు. మొత్తం మీద ఏడాది తర్వాత పవన్ పాపులారిటీపై కాపు సామాజికరవర్గంలో చర్చ జరుగుతోంది.

# ఉక్కు...ఎవరి హక్కు...

విశాఖపట్టణం, ఆగస్టు 5,




విశాఖ స్టీల్ ప్రైవేటీకరణకు సంబంధించి అదే అస్పష్టత కొనసాగుతోంది. ఒకవైపు ప్రైవేటీకరణ చేయమని చెబుతూనే.. పెట్టుబడులు ఉపసంహరించుకుంటామనే సంకేతాలు ఇస్తోంది కేంద్ర ప్రభుత్వం. ఒకవైపు విశాఖ స్టీల్ ఉత్పత్తి పెంచేందుకు గాను భారీగా ఆర్థిక సాయం ప్రకటించింది కేంద్ర ప్రభుత్వం. దీంతో ప్రైవేటీకరణ ఉండదని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. కానీ చట్టసభల్లో మాత్రం ప్రైవేటీకరణ తప్ప మరో గత్యంతరం లేదన్నట్లు మాట్లాడుతోంది. స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ లో విలీనం కూడా అసాధ్యమని చెబుతోంది. ఒకవైపు రాష్ట్రానికి వస్తున్న కేంద్ర ప్రతినిధులు ప్రైవేటీకరణ ఉండదని చెబుతున్నారు. పార్లమెంటుకు వచ్చేసరికి భిన్న ప్రకటనలు చేస్తున్నారు. దీంతో మరింత ఆందోళనకు గురవుతున్నారు విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగ కార్మికులు. అయితే కేంద్ర ప్రభుత్వం భిన్నంగా వ్యవహరిస్తుండడం ఏమిటన్న ప్రశ్న వినిపిస్తోంది. ఏదైనా నిర్ణయం కరెక్ట్ గా ఉండాలన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది.అయితే తాజాగా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశానికి సంబంధించి.. తాము వెనక్కి తగ్గే యోచనలో లేమని విషయాన్ని స్పష్టం చేసింది కేంద్రం. 100% పెట్టుబడుల ఉపసంహరణ ఉంటుందన్న క్యాబినెట్నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం మరోసారి వెల్లడించింది. ఏపీకి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు వైవి సుబ్బారెడ్డి, గొల్ల బాబురావు అడిగిన ప్రశ్నలకు గాను కేంద్ర ఉక్కు సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ లిఖితపూర్వక సమాధానమిచ్చారు.' విశాఖ స్టీల్ ప్లాంట్లో 100% పెట్టుబడుల ఉపసంహరణ చేయాలని క్యాబినెట్ నిర్ణయించింది. స్టీల్ ప్లాంట్ ను సెయిల్ లో విలీనం చేసే ప్రతిపాదన లేదు. ఇప్పటివరకు ప్లాంట్లో 1017 మంది ఉద్యోగులు టిఆర్ఎస్ కు దరఖాస్తు చేశారు. అదే సమయంలో కేంద్రం అందించే 11 వేల కోట్ల సాయానికి సంబంధించి ఇప్పటివరకు రూ.984 కోట్లు విడుదల చేసినట్లు కూడా మంత్రి తెలిపారు. ఒకవైపు సెయిల్ లో విలీనం లేదని చెబుతున్నారు. పెట్టుబడుల ఉపసంహరణ తప్పదని తేల్చేశారు.విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ అంశం గత కొన్నేళ్లుగా కుదిపేస్తోంది. కేంద్రం నుంచి అనేక రకాల ప్రతిపాదనలు కూడా వచ్చాయి. ప్రైవేటీకరణ అంశం బయటకు వచ్చిన నాటి నుంచి కార్మికులతో పాటు ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు. ఉత్తరాంధ్ర ప్రజల నుంచి కూడా తీవ్ర అసంతృప్తి వ్యక్తం అయింది. ఇటువంటి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ లోవిలీనం చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు కేంద్రం లీకులు ఇచ్చింది. ఆర్థికంగా కష్టాల్లో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ మనుగడ సాధించాలంటే సెయిల్ లో విలీనం చేస్తే మంచిదనే ఆలోచనకు వచ్చింది. అయితే అటువంటి ప్రక్రియ ఏమీ జరగలేదు. 11 వేల కోట్ల రూపాయలకు పైగా సాయం ప్రకటించినా.. ఇప్పటివరకు 1000 కోట్లు కూడా మంజూరు చేయలేదు. మరోవైపు విశాఖ స్టీల్ నష్టాల బారి నుంచి బయటపడేందుకు స్టీల్ ప్లాంట్ కు చెందిన 1500 నుంచి 2000 ఎకరాల భూములను ఎన్ ఎం డి సి కి విక్రయించే ప్రతిపాదనలు, బ్యాంకు రుణాల వంటి అంశాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. మరోవైపు వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయాలని గతంలో నిర్ణయించగా.. అప్పటినుంచి ఇప్పటివరకు ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో వైసీపీ సభ్యులు ప్రశ్నించడం.. సంబంధిత మంత్రి సమాధానాలు ఇవ్వడం చూస్తుంటే మాత్రం.. పలు అనుమానాలకు తావిస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# స్త్రీ శక్తికి అంతా సిద్ధం

ఏలూరు, ఆగస్టు 5

గస్టు 15 నుంచి మహిళలకు ఓ చక్కని స్వేచ్ఛ దక్కబోతోంది. పొద్దున్న బయటకి వస్తే.. బస్సు ఎక్కాలనిపిస్తే.. టికెట్ విషయంలో ఆలోచించాల్సిన పనిలేదు. ఎందుకంటే ఆ రోజు నుంచి ఏపీలో అమలు కానున్నది.. మహిళల ఉచిత బస్సు పథకం. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ఇది ఒకటి. ఇప్పుడు ఆ హామీని నిలబెట్టుకుంటూ మహిళలకు నిజమైన ప్రయాణ స్వాతంత్ర్యం ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఎక్కడి నుంచి ఎక్కడికైనా.. టికెట్ లేదు! ఈ పథకం ద్వారా రాష్ట్రంలో ఎక్కడినుంచి ఎక్కడికైనా ప్రయాణించాలన్నా టికెట్ తీసుకోవాల్సిన అవసరం లేదు. ఉచిత బస్సు ప్రయాణానికి రాష్ట్ర ప్రభుత్వం పూరి సన్నాహాలు పూర్తిచేసింది. మొదటి విడతగా 6,700 బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చారు. వీటిలో పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ వంటి తరగతులు ఉన్నాయి. అంటే ఒకే రూల్.. ఈ కేటగిరీలో ఉన్న బస్సుల్లో ప్రయాణించండి, టికెట్ అడగరు! ప్రతి రూపాయి ప్రజలకే? ఖర్చు ఏటా రూ.1,950 కోట్లు ఉచిత ప్రయాణం అంటే ఖర్చు లేనట్టు కాదు. ప్రభుత్వం మాత్రం బడ్జెట్ మీద భారీ భారం వేసుకోవడానికి సిద్ధంగా ఉంది. ఏటా రూ.1,950 కోట్లు ఖర్చు చేస్తూ.. రాష్ట్రంలోని మహిళల ప్రయాణ భద్రత, ఆర్థిక స్వేచ్ఛ కోసం ఈ పథకాన్ని తీసుకొచ్చింది. ఇది ఓ పెట్టుబడి లాంటిది.. మహిళల అభివృద్ధిలో పెట్టే పెట్టుబడి! ముగ్గురు మంత్రుల అధ్యయన యాత్ర ముగ్గురు మంత్రులతో కలిసి మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలకి వెళ్లారు. అక్కడ ఉచిత బస్సు పథకం ఎలా అమలవుతోంది? ప్రజలకు ఏమవుతుంది? ప్రభుత్వం ఎలా నడుపుతోంది? అన్నీ తెలుసుకున్నారు.

# తెలంగాణ చరిత్రలో ఎప్పటికీ గుర్తుండిపోయే వ్యక్తి జయశంకర్ సార్

( పెండ్యాల రామ్ కుమార్,మంథని )

తెలంగాణ సిద్ధాంతకర్తగా, ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన వ్యక్తి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్.. తెలంగాణ సిద్ధాంతకర్తగా, ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన నిరంతర కృషిని, ఆయన ధృఢ సంకల్పాన్ని తెలంగాణ రాష్ట్రం ఎప్పటికీ మరచిపోదు.తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ పాత్ర మరువలేనిది. తెలంగాణ చరిత్రలో ఎప్పటికీ గుర్తుండిపోయే వ్యక్తి జయశంకర్ సార్ తెలంగాణ సిద్ధాంతకర్త, తెలంగాణ జాతిపిత మన ప్రొఫెసర్ స్వర్గీయ కొత్తపల్లి జయశంకర్ 1934, ఆగస్టు 6 న వరంగల్ జిల్లా, ఆత్మకూరు మండలం అక్కంపేటలో జయశంకర్ విశ్వబ్రాహ్మణ కులం లో జన్మించారు. తల్లి మహాలక్ష్మి, తండ్రి లక్ష్మీకాంత్‌రావు. ఆయనకు ముగ్గురు అన్నదమ్ములు, ముగ్గురు అక్కచెల్లెళ్లు ఉన్నారు. జయశంకర్ తల్లిదండ్రులకు రెండో సంతానం. సొంత కుటుంబాన్ని నిర్మించుకోకుండా తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా మిగిలిపోయాడు.. తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీషు భాషల్లో మంచి ప్రావీణ్యం ఉన్న జయశంకర్ తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా జీవించారు. ఆర్థికశాస్త్రంలో పీహెచ్‌డి పట్టా పొంది, ప్రిన్సిపాల్‌గా, రిజిస్ట్రార్‌గా పనిచేసి కాకతీయ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ వరకు ఉన్నత పదవులు పొందారు. 1969 తెలంగాణ ఉద్యమంలోనూ, అంతకు ముందు నాన్ ముల్కీ ఉద్యమంలో, సాంబార్- ఇడ్లీ గోబ్యాక్ ఉద్యమంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఏర్పాటులో కె.చంద్రశేఖరరావుకు సలహాదారుగా, మార్గదర్శిగా వెన్నంటి నిలిచారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై పలు పుస్తకాలు రచించారు.అధ్యాపకుడిగా ఆయన ఎంతో మందికి మార్గనిర్దేశం చేశారు. వృత్తిపట్ల నిబద్ధతను, తెలంగాణ ఉద్యమం పట్ల చిత్తశుద్ధిని వారిలో నూరిపోశారు. ఎమ్జన్సీ కాలంలో ఆయన సీకేఎం కళాశాలకు ప్రిన్సిపల్‌గా పనిచేశారు. సీకేఎం కళాశాల అంటేనే జిల్లాలో విప్లవ విద్యార్థి ఉద్యమానికి కేంద్రంగా అప్పట్లో పేరుండేంది. విప్లవకవి వరవరరావు లాంటి వాళ్లు ఆ కాలేజీలో అధ్యాపకులుగా వ్యవహరించారు. ఎమ్జన్సీ గడ్డురోజుల్లో ఆయన కళాశాలను నడిపి ఎంతో మంది విద్యార్థుల్ని, అధ్యాపకుల్ని ఆయన నిర్బంధం నుంచి కాపాడారు. ఆయన అధ్యాపకుడిగా హన్మకొండలోని మల్టీపర్పస్ స్కూల్లో మొదట తెలుగు బోధించారు. ఒక అధ్యాపకున్ని విద్యార్థులు గుర్తుపెట్టుకోవడం సర్వసాధారణమే కానీ ఒక అధ్యాపకుడే తన విద్యార్థుల్ని గుర్తుపెట్టుకొని పేరుపెట్టి పిలవడం ఒక్క జయశంకర్ కే సాధ్యం అంటూ ఆయనకు తనకు 35 ఏళ్ల అనుబంధం ఉందని, ప్రముఖ సాహితివేత్త రామశాస్త్రి కన్నీళ్లపర్యంతమయ్యారు. జయశంకర్ విద్యార్థుల్లో అనేక మంది దేశవిదేశాల్లో ప్రస్తుతం ప్రముఖ స్థానంలో ఉన్నారు. వీరిలో కేయూ మాజీ ప్రొఫెసర్ ఎన్. లింగమూర్తి, ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, ప్రొఫెసర్ కే. సీతారామావు తదితరులు అనేక మందికి ఆదర్శ గురువు జయశంకర్. తెలంగాణా ఉద్యమంలో 1969 తెలంగాణా ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నాడు. 1952 లో జయశంకర్ నాన్ ముల్కీ ఉద్యమంలో, సాంబార్, ఇడ్లీ గోబ్యాక్ ఉద్యమంలో పాల్గొన్నాడు. తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల విలీనాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థి నాయకుడిగా ఆయన 1954 లో ఫజల్ అలీ కమిషన్‌కు నివేదిక ఇచ్చాడు. కె.సి.ఆర్‌కు సలహాదారుగా, మార్గదర్శిగా తోడ్పాటు అందించాడు. తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై ఆయన పుస్తకాలు రాశాడు. తెలంగాణలోనే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లో, విదేశాల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత గురించి ప్రసంగాలు చేశాడు. జయశంకర్ తన ఆస్తిని, జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేశాడు. అబ్ తొ ఏక్ హీ ఖ్వాయిష్ హై, వొ తెలంగాణ దేఖ్‌నా ఔర్ మర్‌జానా' (ఇప్పుడైతే నాకు ఒకే కోరిక మిగిలింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కళ్ళారా చూడాలి, తర్వాత మరణించాలి) అని అనేవాడు.విదేశాల్లో తెలంగాణ ఉద్యమాన్ని నడిపిన తెలంగాణ ఉద్యమాన్ని గల్లీ నుంచి ఢిల్లీదాకా, ఢిల్లీ నుంచి అమెరికా దాకా వ్యాప్తిచేయడంలో ఆయన పాత్ర మరవలేనిది. విద్యార్థి దశ నుంచే తెలం'గానం'ఆచార్య జయశంకర్ విద్యార్థి దశ నుంచే తెలంగాణకు జరుగుతోన్న అన్యాయాల పట్ల, అసమానతల పట్ల తీవ్రంగా పోరాటం చేశారు. 1952 నాన్ ముల్కీ ఉద్యమంలోకి ఉరికి ఆనాటి నుంచి సమరశీల పాత్రను పోషించారు. ఎవరూ మాట్లాడటానికి సాహసించని కాలంలోనే 1954 విశాలాంధ్ర ప్రతిపాదనను ఎండగట్టిన ధీశాలి జయశంకర్. విశాలాంధ్ర ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ మొదటి ఎస్సార్సీ కమిషన్ ముందు హాజరై తెలంగాణ వాణిని బలంగా వినిపించిన మేధావి కొత్తపల్లి జయశంకర్. అధ్యాపకునిగా, పరిశోధకుడిగా ఆయన ఏం చేసినా తెలంగాణ కోణంలోనే నిత్యం ఆలోచించి ఆచరించే మహనీయుడు. తెలంగాణ డిమాండ్‌ను 1969 నుంచి సునిశితంగా అధ్యయనం చేస్తూ, విశ్లేషిస్తూ ప్రతీరోజూ రచనలు చేసాడు.తెలంగాణలోని ప్రతీపల్లె ఆయన మాటతో పోరాట గుత్ప అందుకున్నది. ఆయన తిరగని ప్రాంతం లేదు. తెలంగాణ విషయంలో ఆయన చెప్పని సత్యం లేదు. జాతీయ, అంతర్జాతీయ వేదికలమీద, విశ్వవిద్యాలయాల పరిశోధనా సంస్థల సభలో, సమావేశాల్లో తెలంగాణ రణన్నినాదాన్ని వినింపించిన పోరాట శీలి.ఉస్మానియాను తలుచుకుంటే తెలంగాణ వాడినైనందుకు గర్వంతో ఛాతి ఉబ్బుతుంది. ఎన్నెన్ని పోరాటాలకు, ఆరాటాలకు అది వేదికైంది చెప్పు.. అందరికీ ఉస్మానియా యూనివర్సిటీ అంటే చెట్లు కనిపిస్తయి.. కానీ మొన్నటికి మొన్న తెలంగాణ కోసం అమరులైన అనేక మంది విద్యార్థులు ఆ చెట్ల సాక్షిగా నాకు కళ్లముందే కదుల్తు కనిపిస్తరు. దు:ఖమొస్తది..

# ప్రైవేట్ సైన్యం మధ్యలో జగన్

నెల్లూరు, ఆగస్టు 5,

జన్మోహన్ రెడ్డి భద్రతపై కీలక నిర్ణయం తీసుకున్నారా? ప్రైవేటు టీం తో సెక్యూరిటీ నియామకం జరిగిందా? ఓ 40 మంది టీం ఇకనుంచి భద్రత కల్పించనుందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. మొన్నటి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది. కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. దీంతో ప్రోటోకాల్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ పరంగా సరైన భద్రత కల్పించడం లేదు. దీనిపై జగన్మోహన్ రెడ్డి న్యాయ పోరాటం చేస్తున్నారు కూడా. అయితే తాజాగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆర్మీలో రిటైర్ అయిన వారితో కూడిన బృందాన్ని భద్రత కోసం వినియోగించుకున్నట్లు సమాచారం. ఇప్పటికే ఓ 40 మందిని ఎంపిక చేస్తారని.. ఈనెల 6న కర్నూలు జిల్లా డోన్ టూర్ లో వారు విధుల్లో చేరనున్నట్లు తెలుస్తోంది.వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో జగన్ భద్రత కోసం వేలాది మంది పోలీసులను వినియోగించుకునే వారన్న విమర్శ ఉంది. జగన్ జిల్లాల పర్యటనకు వెళ్ళినప్పుడు కూడా పోలీసులు భారీగా మోహరించేవారు. అప్పట్లో పోలీస్ సేవలను దుర్వినియోగం చేశారన్న విమర్శలను జగన్మోహన్ రెడ్డి మూటగట్టుకున్నారు. అయితే ఏపీలో అధికారం కోల్పోయేసరికి జగన్మోహన్ రెడ్డికి భద్రత తగ్గించింది ఏపీ ప్రభుత్వం. కనీసం ప్రతిపక్ష హోదా కూడా లేకపోవడంతో.. ఓ సామాన్య ఎమ్మెల్యే గానే ఆయనకు రక్షణ ఉంది. అయితే ఓ మాజీ ముఖ్యమంత్రిగా, ఒక పార్టీ అధినేతగా సరైన భద్రత కల్పిస్తూ వస్తున్నారు. అయితే ఈ భద్రత తనకు ఎంత మాత్రం చాలడం లేదని.. పైగా జిల్లాల పర్యటనలో అపశృతుల చోటు చేసుకున్న దృష్ట్యా భద్రత పెంచాలని జగన్మోహన్ రెడ్డి కోరుతూ వచ్చారు. అయితే ఇప్పటికే దీనిపై న్యాయపరంగా పోరాటం చేస్తున్నారు. అయితే నిబంధనల మేరకు తాము భద్రత



కల్పిస్తున్నామని.. జగన్మోహన్ రెడ్డి విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం చేయడం లేదని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది.ఇటీవల జగన్మోహన్ రెడ్డి జిల్లాల పర్యటన సమయంలో అపశృతులు దొర్లుతున్నాయి. పార్టీ శ్రేణులు కాన్వాయ్ పై దూసుకు వస్తున్నారు. ఈ క్రమంలో జగన్మోహన్ రెడ్డి అసౌకర్యానికి గురవుతున్నారు. అందుకే ఆర్మీలో రిటైర్మెంట్ తీసుకున్న మెడికల్లాంటి ప్రైవేటు సైన్యాన్ని ఏర్పాటు చేసుకున్నారు జగన్మోహన్ రెడ్డి. ఓ 40 మందితో కూడిన బృందాన్ని జగన్మోహన్ రెడ్డి భద్రతకు నియమించారు. జగన్ జిల్లాల పర్యటన చేసిన సమయంలో రోప్ వేతోపాటు ఇతరత్రా భద్రత కల్పించనుంది ఈ బృందం. ఈనెల 6న డోన్లో మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి కుమారుడు వివాహం జరగనుంది. ఆ కార్యక్రమానికి హాజరుకానున్నారు జగన్మోహన్ రెడ్డి. నాటి నుంచే ఈ ప్రైవేటు సైన్యం జగన్మోహన్ రెడ్డికి భద్రత కల్పించనుంది. త్వరలో జిల్లాల పర్యటనకు శ్రీకారం చుడుతున్న నేపథ్యంలో ఈ ప్రైవేటు సైన్యాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇటీవల జగన్మోహన్ రెడ్డి భద్రతపై పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో సీనియర్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే ఈ ప్రైవేట్ సైన్యాన్ని ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది.

# గల్లా రీ ఎంట్రీ...

గుంటూరు, ఆగస్టు 5, (

డీపీలోకి వస్తా, రాజకీయాల్లోకి రీ ఎంట్రీ ఇస్తానంటున్నారు మాజీ ఎంపీ గల్లా జయదేవ్ . ఆయన హర్యానా మాజీ డిప్యూటీ సీఎం దుష్యంత్ సింగ్ చౌతాలాతో కలిసి చిత్తూరు జిల్లా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామిని దర్శించుకున్నారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను అందుకున్నారు.. పొలిటికల్ రీ ఎంట్రీపై మీడియా ప్రతినిధుల అడిగిన ప్రశ్నలకు గల్లా జయదేవ్ స్పందించారు. ' దేవుడి అనుగ్రహం, నా అవసరం ఉంటే మళ్లీ రాజకీయాల్లోకి వస్తా.. పార్టీ పెద్దలతో చర్చిస్తున్నాను. రాజ్యసభ ఎంపీగా వస్తాను. నేను ప్రజా సేవకు ఎప్పుడు సిద్ధంగా ఉంటాను.. కానీ సరైన సమయం వచ్చినప్పుడు మాత్రమే రాజకీయ నిర్ణయాలు తీసుకుంటాను' అని తేల్చి చెప్పారు.రాష్ట్ర విభజన తర్వాత గల్లా జయదేవ్ తన తల్లి, మాజీ మంత్రి గల్లా అరుణకుమారితో కలిసి టీడీపీలో చేరారు. గల్లా జయదేవ్ 2014 ఎన్నికల్లో గుంటూరు ఎంపీగా టీడీపీ తరఫున పోటీచేసి విజం సాధించారు. గల్లా అరుణకుమారి చంద్రగిరి నుంచి ఎమ్మెల్యేగా పోటీచేసి ఓడిపోయారు. గల్లా జయదేవ్ పార్లమెంట్ వేదికగా చేసిన ప్రసంగాలకు ప్రశంసలు వచ్చాయి. జయదేవ్ 2019 ఎన్నికల్లో గుంటూరు నుంచి ఎంపీగా పోటీచేసి మరోసారి విజయం సాధించారు. అయితే ఆయన అనూహ్యంగా 2024 ఎన్నికలకు ముందు తాను రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత ఆయన తన వ్యాపారాల్లో బిజీ అయ్యారు. గల్లా జయదేవ్ స్థానంలో పెమ్మసాని చంద్రశేఖర్ టీడీపీ తరఫున




గుంటూరు ఎంపీగా పోటీచేసి విజయం సాధించారు.. ఏకంగా కేంద్రమంత్రి అయ్యారు. జయదేవ్ రాజకీయాల్లో కొనసాగి ఉంటే కచ్చితంగా కేంద్రమంత్రి అయ్యేవారనే టాక్ నడిచింది.

జగన్ మందలించాల్సిందిపోయి ఇలా చేస్తే ఎలా.. చంద్రబాబుజయదేవ్ తండ్రి గల్లా రామచంద్రనాయుడు ప్రముఖ పారిశ్రామికవేత్త.. వారు అమర రాజా గ్రూప్‌ను నడిపిస్తున్నారు. జయదేవ్ తల్లి అరుణ కుమారి గతంలో కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేశారు.. మంత్రి పదవులు చేపట్టారు. గల్లా జయదేవ్ సతీమణి పద్మిని ప్రముఖ నటుడు సూపర్‌స్టార్ కృష్ణ కుమార్తె.. సూపర్ స్టార్ మహేశ్ బాబు జయదేవ్‌కు బావమరిది అవుతారు. అంతేకాదు జయదేవ్ కుమారుడు అశోక్ కూడా ఒకటి, రెండు సినిమాలు తీశారు.

# సింధూ జలాలపై విద్యుత్ ప్రాజెక్టులు

శ్రీనగర్, ఆగస్టు 5,

జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో యాత్రీకులపై ఏప్రిల్ 22న ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. 26 మందిని హతమార్చారు. ఈ ఘనతో భారత్‌తోపాటు యావత్ ప్రపంచం ఉలిక్కిపడింది. అయితే ఈ దాడిని నిరసగా మోదీ భారత్?పాక్ మధ్య ఉన్న సిందూ జలాల ఒప్పందాన్ని హెల్డ్‌లో పెట్టింది. ఆ తర్వాత నుంచి మోదీ పాకిస్తాన్‌ను ఓ ఆటాడుకుంటున్నారు. మోదీ తీసుకున్న తాజా నిర్ణయం అంతర్జాతీయ రాజకీయాల్లోనూ, దేశీయ శక్తి అవసరాల్లోనూ కీలకమైనది. సిందూ జలాల ఒప్పందం ప్రస్తుతం స్తంభించిన నేపథ్యంలో, భారత్‌కు కేటాయించిన 20 శాతం జలాలను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు చినాబ్ నదిపై సబల్‌పూర్ జలవిద్యుత్ కేంద్రం నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధమయ్యాయి. ఈ నిర్ణయం ద్వారా భారత్ శక్తి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడమే కాక, పాకిస్తాన్‌తో జలవివాదాల్లో వ్యూహాత్మక ఆధిక్యత సాధించాలని మోదీ లక్ష్యంగా పెట్టుకున్నారు1960లో భారత్, పాకిస్తాన్ మధ్య కుదిరిన సిందూ జలాల ఒప్పందం ప్రకారం, సిందూ నది, దాని ఉపనదులైన రావి, బియాస్, సట్లెజ్, చినాబ్, ఝీలం, ఇండస్ నదుల జలాలను ఇరు దేశాలు పంచుకోవాలి. ఈ ఒప్పందంలో చినాబ్ నది జలాల్లో భారత్‌కు 20 శాతం, పాకిస్తాన్‌కు 80 శాతం వాటా కేటాయించబడింది. అయితే, ఒప్పందంలోని క్లాజ్?6 ప్రకారం, భారత్‌లో ప్రవహించే ఈ నదుల్లో పూడిక తీసినా, జలవిద్యుత్ కేంద్రాలు నిర్మించినా పాకిస్తాన్ అనుమతి తప్పనిసరి. ఈ నిబంధన భారత్‌కు పెద్ద సవాల్‌గా మారింది. ప్రస్తుతం ఒప్పందం స్తంభించిన నేపథ్యంలో, పాకిస్తాన్ జలవనరుల వినియోగంపై అడ్డంకులు సృష్టిస్తోందని భారత్ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో అవసరమైనప్పుడు నీరు విడుదల చేయకపోవడం, అనవసర సమయంలో వరదలను సృష్టించడం వంటి చర్యలతో భారత్ ఇప్పుడు పాకిస్తాన్‌పై వ్యూహాత్మకంగా ఒత్తిడి తెస్తోంది. ఈ పరిస్థితుల్లో మోదీ ప్రభుత్వం సిందూ జలాలను సమర్థవంతంగా వినియోగించుకునే దిశగా అడుగులు వేస్తోందిచినాబ్ నదిపై సబల్‌పూర్‌లో జలవిద్యుత్ కేంద్రం నిర్మాణం



కోసం మోదీ ప్రభుత్వం టెండర్లు ఆహ్వానించింది. ఈ ప్రాజెక్ట్‌తో పాటు, సిందూ నదీ వ్యవస్థలో మొత్తం ఆరు జలవిద్యుత్ కేంద్రాల నిర్మాణానికి ప్రణాళిక రూపొందించబడింది. ఈ కేంద్రాలు సమిష్టిగా 5,000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే సామర్థ్యం కలిగి ఉంటాయి. ఈ చర్య భారత్క్ శక్తి అవసరాలను తీర్చడమే కాక, పాకిస్తాన్‌పై జలవనరుల వినియోగంలో వ్యూహాత్మక ఆధిపత్యాన్ని స్థాపించే దిశగా ఒక ముందడుగు. ఈ ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా భారత్‌కు కేటాయించిన 20 శాతం జలాలను పూర్తిగా వినియోగించుకోవడంతోపాటు, జమ్మూ కశ్మీర్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో విద్యుత్ సరఫరాను మెరుగుపరచవచ్చు. అదే సమయంలో, ఈ ప్రాజెక్టులు పర్యావరణ అనుకూల శక్తి ఉత్పత్తికి దోహదపడతాయి, ఇది భారత్ యొక్క సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా ఉంటుంది.ప్రస్తుతం సిందూ జలాల ఒప్పందం హోల్డ్‌లో ఉన్న నేపథ్యంలో, మోదీ ప్రభుత్వం వేగవంతమైన చర్యలతో పాకిస్తాన్‌తో చర్చలు పునరుద్ధరించే నాటికి జలవిద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణాన్ని పూర్తి చేయాలని భావిస్తోంది. ఈ వ్యూహం ద్వారా భారత్ తన హక్కులను సమర్థవంతంగా వినియోగించుకోవడమే కాక, పాకిస్తాన్‌తో భవిష్యత్ చర్చల్లో బలమైన స్థానాన్ని సంపాదించవచ్చు. అంతర్జాతీయ రాజకీయాల్లో ట్రంప్ నిర్ణయాలు, సుంకాలు, పార్లమెంటు చర్చలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్న వేళ, మోదీ మాత్రం సిందూ జలాలపై దృష్టి కేంద్రీకరించారు. ఈ నిర్ణయం దేశ శక్తి భద్రత, ఆర్థిక స్థిరత్వం, అంతర్జాతీయ సంబంధాల్లో భారత్ స్థానాన్ని మరింత బలోపేతం చేసే అవకాశం ఉంది.

# రోగులకు మెరుగైన వైద్యనీ అందాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి

ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రనీ తోపాటు, పెద్దపల్లి పట్టణం రంగంపల్లి లోని బస్తీ దావాఖానాను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి వస్తున్న ఔట్ పేషెంట్



వివరాలు, ల్యాబ్ లో జరుగుతున్న వ్యాధి నిర్ధారణ పరీక్షలు, ఫార్మసి విభాగంలో అందుబాటులో ఉన్న మందుల వివరాలు, డెంగ్యూ కేసులు, పి.హెచ్.సి పరిధిలో జరుగుతున్న ప్రసవాల సంఖ్య మొదలగు అంశాలను కలెక్టర్ తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ బస్తీ దావాఖానాలో షుగర్ పరీక్షించేందుకు గ్లుకో మీటర్ మంజూరు చేస్తామని అన్నారు. ఎన్.సి.డి రోగులకు ప్రతి నెలా మందులు సరఫరా చేయాలని అన్నారు. గర్రెపల్లి పి.హెచ్.సి ఆసుపత్రిలో ఉన్న సి.బి.పి మెషిన్ మరమ్మత్తు మూడు రోజుల్లో చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాల ల్లో వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, డెంగ్యూ ,మలేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధుల లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆయన వెంట డాక్టర్లు రామకృష్ణ, స్వప్న, సిందూజ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాలీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడుని సన్మానించిన యూత్ కాంగ్రెస నాయకులు

మంథని

మంథని ట్రాలీ ఓనర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన ఎండి.సల్మాన్ ను మంథని మండల



యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో మంగళవారం శాలువతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.లక్కేపూర్ గ్రామానికి చెందిన ఎండి.సల్మాన్ మంథని మండలం ట్రాలీ ఓనర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడిగా ఓటింగ్ ద్వారా భారీ మెజార్టీతో గెలుపొందడం జరిగిందని ఇలాంటి ఉన్నతమైన పదవులు మరెన్నో పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం అని శ్రీకాంత్ అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది ఆర్ల నాగరాజు,యూత్ కాంగ్రెస్ నాయకులు ఎరుకల రమేష్ బాబు, సూరయ్య పల్లి యూత్ ప్రెసిడెంట్ విజయ్, ఎరుకల సురేష్, పోరండ్ల రంజిత్, ఆర్ల విఖిల్ తదితరులు పాల్గొన్నారు

# ఫిజిక్స్ గెస్ట్ ఫ్యాకల్టీ నియామకం కొరకు దరఖాస్తుల ఆహ్వానం

మంథని మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫిజిక్స్ ను (భౌతికశాస్త్రం) బోధించడానికి ఆసక్తి ఉండి అర్హత కలిగిన అభ్యర్థుల నుండి ఖాళీ గా ఉన్న ఒక గెస్ట్ ఫ్యాకల్టీ నియామకం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జై కిషన్ ఓఝా తెలిపారు. కళాశాలలో ఫిజిక్స్ బోధించే ఒక్క పోస్టు ఖాళీగా ఉందని,ఎమ్మెస్సీ ఫిజిక్స్ సబ్జెక్ట్ లో కనీసం 55శాతం, ఎస్సీ,ఎస్టీలుఅభ్యర్థులు 50శాతం మార్కులు పొంది ఉండాలన్నారు. సంబంధిత సబ్జెక్టు ఎమ్మెస్సీ ఫిజిక్స్ లో ఎన్ఈటి/ ఎస్ఈటి/ ఎస్ఎల్ఈటి / పీహెచ్డీ కలిగిన అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు.డిగ్రీ కళాశాలలో బోధనానుభవం ఉన్న వారికి కూడా తగిన ప్రాధాన్యత ఇవ్వబడుతుందని ఆసక్తి ఉన్న మరియు అర్హతలు కలిగిన అభ్యర్థులు వారి విద్యార్హతలను తెలియజేసే సర్టిఫికెట్స్ నకలు కాపీ తో పాటు ఫోటో అంటించిన వారి బయో డేటా ఫారం ను కళాశాల కార్యాలయంలో ఈ నెల12న సాయంత్రం నాలుగు గంటల లోపు అందజేయలన్నారు .ఇంటర్వ్యూ అండ్ డెమో క్లాస్ నిర్వహించబడునని,ఇంటర్వ్యూ తేది సకాలంలో సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి షార్ట్ లిస్ట్ చేసిన తరువాత ఫోన్ ద్వారా మరియు మెసేజ్ ద్వారా తెలియజేయబడునని, ఇంటర్వ్యూ రోజు అభ్యర్థులు వారి ఒరిజినల్ సర్టిఫికెట్స్ తీసుకొని ఉదయం 10:00 గంటల వరకు, కాలేజీ నందు రిపోర్టు చేయగలరని ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జై కిషన్ ఓఝా తెలియజేశారు.

# ఎల్ బీ నగర్ దగ్గర డబుల్ డెక్కర్ రోడ్డు

హైదరాబాద్, ఆగస్టు 5,

హైదరాబాద్ -విజయవాడ జాతీయ రహదారిపై ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ఎలివేటెడ్ కారిడార్‌ను తెలంగాణ ప్రభుత్వం చేపడుతోంది. ఎల్‌బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకూ 5.5 కిలోమీటర్ల మేర 8వరుసలతో డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని నిర్ణయించారు. ఇందుకు రూ.650 కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనా...! ఈ రోడ్డు నిర్మాణం చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేయనున్నామని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. నాగ్‌పూర్‌లో నిర్మించిన డబుల్ డెక్కర్ కారిడార్ నమూనాలోనే ఇక్కడ కూడా నిర్మించాలని భావిస్తున్నారు. ఎల్‌బీనగర్ వద్ద ట్రాఫిక్ పరిస్థితిని ఆయన స్వయంగా క్షేత్రస్థాయిలో సమీక్షించారు. విజయవాడ- హైదరాబాద్ రోడ్డు మార్గంలో ఏ స్థాయిలో రద్దీ ఉంటుందో అందరికీ అనుభవమే. ఎల్బీనగర్ దగ్గర అవుటర్ వరకూ రోడ్డు విపరీతంగా రద్దీ ఉంటుంది. ఈ మధ్య కాలంలో ఆ రోడ్లను వెడల్పు చేసినప్పటికీ రద్దీ ఏమాత్రం తగ్గడం లేదు. జాతీయ రహదారిపై నుంచి వచ్చే వాహనాలకు లోకల్ ట్రాఫిక్ కలవడంతో చాలా ఎక్కువ రద్దీగా ఉంటోంది. అందుకే వాహనాలు నేరుగా ఎల్బీనగర్‌కు చేరుకునేలా..ఇటు నుంచి కకూడ అంతరాయం లేకుండా వెళ్లేలా పూర్తిగా ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించాలని అనుకుంటున్నారు విస్తరణలో భాగంగా ప్రస్తుతం ఉన్న మెట్రో లైన్‌ను హయత్‌నగర్ వరకూ విస్తరించాలని ఇంతకు ముందే నిర్ణయించారు. ఇప్పుడు చేపట్టబోయే నిర్మాణం దానిని కూడా దృష్టిలో ఉంచుకుని చేయనున్నారు. ఇందులో కింద సర్వీసు రోడ్డు ఉంటుంది. మధ్యలో 8వరుసల ఫ్లైఓవర్.. దానిపైన మెట్రో మార్గం ఉంటుంది. ఇలా డబల్ డెక్కర్ రోడ్డును 5.5 కిలోమీటర్ల వరకూ నిర్మిస్తారు. ప్రస్తుతం విజయవాడ- హైదరాబాద్ జాతీయ రహదారి విస్తరణ జరుగుతోంది. నగరానికి వెలుపల కొన్ని చోట్ల రోడ్ల విస్తరణ చేపట్టారు. చౌటప్పల్ దగ్గర ఉన్న మల్కాపూర్ నుంచి ఎల్బీనగర్ వరకూ ఉన్న రోడ్డు ఇరుకుగా ఉండటంతో దానిని విస్తరించడానికి 541కోట్ల వ్యయంతో పనులు చేపట్టారు. రాఖీఖీ లోపల పెద్ద



అంబర్‌పేట్ వరకూ రోడ్డు విస్తరణ పూర్తైంది. ఆ తర్వాత కూడా రోడ్డు వెడల్పు బాగానే ఉన్నప్పటికీ నగరంలోని ట్రాఫిక్ హైవేపైకి వచ్చి ఇబ్బంది అవుతోంది. సిటీ మధ్యలో ఉండటంతో రోడ్డును డివైడర్‌తో క్లోజ్ చేయడం ఇబ్బంది అవుతోంది. చాలా చోట్ల పాసింగ్ కోసం రోడ్డును ఓపెన్ చేయాల్సి వస్తోంది. అందుకే పెద్ద అంబర్‌పేట్ నుంచి ఎల్బీనగర్ వరకూ ఎలాంటి అంతరాయం లేకుండా ఎలివేటెడ్ మార్గం వేయాలని అనుకుంటున్నారు. మెట్రో కోసం ఎలాగూ ఎలివేటెడ్ మార్గాన్ని వేయాలి కాబట్టి రెండింటికీ కలిసొచ్చేలా దీనిని ప్రతిపాదించారు. ఈ మార్గాన్ని ఏడాది లోగా పూర్తి చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తామని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. దీనిపై 6వతేదీన కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీని కలుస్తున్నామని చెప్పారు.విజయవాడ హైదరాబాద్ మధ్య పెరుగుతున్న రద్దీ దృష్ట్యా మరో గ్రీన్‌ఫీల్డ్ హైవేకు కేంద్రం ఓకే చెప్పింది. ఏపీ కొత్తరాజధాని అమరావతి నుంచి.. ఫ్యూచర్ సిటీ దగ్గర రాఖీఖీకు కలిసేలా దీనిని తెలంగాణ ప్రభుత్వం అడుగుతోంది. ఏపీ సీఎం చంద్రబాబు కూడా హైదరాబాద్- విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ హైవే కావాలని రెండు రోజుల కిందట విజయవాడ వచ్చిన గడ్కరీని కోరారు. ఆయన వెంటనే ఆమోదం తెలిపారు. యాక్సెస్ కంట్రోల్డ్.. గ్రీన్‌ఫీల్డ్ హైవేతో రెండు గంటల్లోనే హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లిపోవచ్చని కోమటిరెడ్డి అంటున్నారు.

# ఏడు నెలలు...148 మంది అధికారులు

## ప్రతి 3 రోజులలో ఇద్దరు ట్రాప్

## కొనసాగుతున్న ఏసీబీ దూకుడు

హైదరాబాద్, ఆగస్టు5, (

తెలంగాణ ఏసీబీ జనవరి నుంచి జూలై వరకు 148 కేసులు నమోదు చేసింది. 93 ట్రాప్ కేసులు, 9 ఆదాయానికి మించిన ఆస్తుల కేసులు, 15 క్రిమినల్ దుష్ప్రవర్తన కేసులు, 11 రెగ్యులర్ ఎంక్వైరీలు, 17 ఆకస్మిక తనిఖీలు ఉన్నట్లు వెల్లడించింది.గత కొద్ది నెలలుగా తెలంగాణ ఏసీబీ దూకుడుగా ముందుకెళ్తోంది. అవినీతి అధికారులను పక్కాగా పట్టేసుకునే పనిలో ఉంటోంది. గతేడాది కూడా భారీగానే కేసుల సంఖ్య నమోదైంది. ఈ ఏడాదిలోనూ ఎక్కువ సంఖ్యలోనే అధికారులు, సిబ్బంది చిక్కుతున్నారు. జనవరి నుంచి జూలై నెల వరకు నమోదైన కేసుల వివరాలను ఏసీబీ ఓ ప్రకటన ద్వారా వెల్లడించింది.తెలంగాణ అవినీతి నిరోధక శాఖ? (ఏసీబీ) జూలైలో 13 ట్రాప్ కేసులు నమోదు చేసింది. అంతేకాకుండా ఒక ఆదాయానికి మించిన ఆస్తుల కేసు, ఒక క్రిమినల్ దుష్ప్రవర్తన కేసు, ఒక సాధారణ విచారణ, ఆరు ఆకస్మిక తనిఖీలతో సహా మొత్తం 22 కేసులను నమోదు చేసింది.ఇద్దరు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు/ ప్రైవేటు వ్యక్తులతో సహా 20 మంది ప్రభుత్వ ఉద్యోగులను ట్రాప్ చేసి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఏసీబీ అధికారి ఒకరు తెలిపారు. వివిధ శాఖల ట్రాప్ కేసుల్లో రూ.5.75 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. అక్రమాస్తుల కేసులో రూ.11.5 కోట్ల విలువైన ఆస్తులు బయటపడ్డాయి. ఆర్టీఏ చెక్ పోస్టులు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో లెక్కల్లో చూపని రూ.1.49 లక్షలు పట్టుబడ్డాయి.2025 జనవరి నుంచి జూలై మధ్య కాలంలో ఏసీబీ 148 కేసులను నమోదు చేసింది. 93 ట్రాప్ కేసులు, 9 ఆదాయానికి మించిన ఆస్తుల కేసులు, 15 క్రిమినల్ దుష్ప్రవర్తన కేసులు, 11 రెగ్యులర్ ఎంక్వైరీలు, 17 ఆకస్మిక తనిఖీలు మరియు 3 వివేకవంతమైన విచారణలు ఉన్నాయి. 10 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు / ప్రైవేట్ వ్యక్తులతో సహా 145 మంది ప్రభుత్వ ఉద్యోగుల ట్రాప్ కేసులలో 30 లక్షల రూపాయలను స్వాధీనం చేసుకున్నారు.2025 జూలైలో?. 21 కేసులను ఖరారు చేసి తుది నివేదికలను ఏసీబీ ప్రభుత్వానికి పంపింది. జనవరి 2025 నుంచి జూలై 2025 మధ్య కాలంలో నమోదైన కేసులను కూడా ఖరారు చేసి తుది నివేదికలను ప్రభుత్వానికి అందజేసింది.ఏసీబీ డైరెక్టర్ జనరల్? ఈ నెల 23న అర్ధ వార్షిక క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న కేసులను సమీక్షించి దర్యాప్తు వేగవంతం చేసి ప్రధాన కార్యాలయానికి నివేదికలు సమర్పించాలని దర్యాప్తు అధికారులను ఆదేశించారు. అధికారుల పనితీరును కూడా అభినందించారు.ఇక 2024 ఏడాదిలో వివిధ ప్రభుత్వ శాఖల్లో లంచాలకు మరిగిన సుమారు 170 మంది అధికారులను అరెస్టు చేసింది. ముఖ్యంగా రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖల్లో ఎక్కువమంది అధికారులు అవినీతికి పాల్పడ్డారు. ఏసీబీ అరెస్టు చేసిన వారిలో ఈ శాఖ అధికారులే ఎక్కువగా ఉన్నారు. అయితే ఈ ఏడాది నమోదయ్యే కేసుల సంఖ్య ఎక్కువగానే ఉండే అవకాశం కనిపిస్తోంది..!

# హైదరాబాద్ వాసుల కష్టాలు తీరబోతున్నాయి

హైదరాబాద్, ఆగస్టు5,

విశ్వనగరం హైదరాబాద్‌లో అతిపెద్ద సమస్య ట్రాఫిక్.. డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో నగర వాసులు నరకం అనుభవిస్తున్నారు. చిన్నపాటి వర్షం పడినా కిలోమీటర్లకొద్ది ట్రాఫిక్ నిలిచిపోతోంది. గంటలకొద్ది రోడ్లపైనే ఉండాల్సిన పరిస్థితి. ఈ సమస్య పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వాలు ఫ్లై ఓవర్లు నిర్మస్తున్నాయి. మెట్రో విస్తరణకు కూడా ప్రణాళిక సిద్ధం చేస్తోంది. కానీ సమస్యకు శాశ్వత పరిష్కారం కావడం లేదు. ఈ క్రమంలో తాజాగా కేబీఆర్ పార్కు చుట్టూ ఫ్లై ఓవర్లు, అండర్‌పాస్‌లు నిర్మాణం చేపట్టాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) సన్నాహాలు చేస్తోంది. అయితే, ఈ ప్రాజెక్ట్‌లు పార్కు ఈకో సెన్సిటివ్ జోన్ (ఈఎస్‌జెడ్)పై ప్రభావం చూపే అవకాశం, చెట్ల తొలగింపు అంశంపై జీవ వైవిధ్యాన్ని కాపాడేందుకు సరికొత్త డిజైన్లతో పనులు చేపట్టేందుకు జీహెచ్‌ఎంసీ సిద్ధమవుతోంది.కేబీఆర్ పార్కు చుట్టూ ఆరు కూడళ్ల వద్ద ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు పైవంతెనలు, అండర్ పాస్‌ల నిర్మాణం జరగనుంది. ఈ ప్రాజెక్ట్ కోసం 307 ఆస్తుల సేకరణ అవసరమని, ఈ ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ తెలిపారు. ఈ అభివృద్ధి పనులు నగరంలో రవాణా సౌలభ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా ఉన్నప్పటికీ, పర్యావరణ ప్రభావంపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. గత ప్రభుత్వం రూపొందించిన వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమం(ఎస్‌ఆర్‌డీపీ) డిజైన్లు ఈఎస్‌జెడ్‌ను దెబ్బతీసే అవకాశం ఉండటంతో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త డిజైన్లను రూపొందించింది.కొత్త డిజైన్ల ప్రకారం, పైవంతెనలు, అండర్‌పాస్‌ల నిర్మాణం కోసం 1,942 చెట్లను తొలగించాల్సి ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ఈ చెట్లలో సగం వృక్షాలను వేరే ప్రాంతాల్లో తిరిగి నాటే ప్రణాళిక ఉన్నట్లు ముఖ్య ఇంజినీరు భాస్కర్‌రెడ్డి తెలిపారు. అయినప్పటికీ, ఈ పెద్ద ఎత్తున చెట్ల తొలగింపు కేబీఆర్ పార్కు యొక్క జీవవైవిధ్యంపై, స్థానిక వాతావరణంపై గణనీయమైన ప్రభావం చూపవచ్చనే ఆందోళనలు ఉన్నాయి. పార్కు చుట్టూ ఉన్న ఈఎస్‌జెడ్ హైదరాబాద్‌లో పర్యావరణ సమతులతకు కీలకమైన ప్రాంతంగా ఉంది. చెట్ల తొలగింపు, నిర్మాణ పనుల వల్ల గాలి కాలుష్యం, ఉష్ణోగ్రత పెరుగుదల వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.కంటోన్‌మెంట్ నియోజకవర్గంలో ఏఓసీ (ఆర్మీ ఆర్డినెన్స్ కార్ప్స్) రోడ్లు తరచూ రక్షణ శాఖ మూసివేస్తోంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు 6 కి.మీ. పొడవైన ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి టెండర్లు పిలిచారు. ఈ కారిడార్ పూర్తయితే, మల్కాజ్‌గిరి?సికింద్రాబాద్ మధ్య రాకపోకలు ఏఓసీ రోడ్లపై ఆధారపడకుండా సాగనున్నాయి. మొత్తంగా ఈ ప్రాజెక్ట్‌లు ట్రాఫిక్ సమస్యను చాలా వరకు పరిష్కరిస్తాయని అంచనా. అయితే నిర్మాణం పూర్తయ్యే వరకూ సమస్య మరింత ఇబ్బందిగా మారుతుంది.

# సామర్లకోట ట్రిపుల్ మర్డర్ కేసుని ఛేధించిన పోలీసులు

సామర్లకోట ఆగస్టు 5,

సామర్లకోటలో జరిగిన తల్లి, ఇద్దరు కూతుర్ల హత్య కేసును పోలీసులు ఛేదించారు. వాళ్లను చంపింది సురేష్ అనే వ్యక్తి అని నిర్ధారించారు. నిందితుడు సురేష్ని పాలకొల్లులో అదుపులోకి తీసుకున్నారు. సురేష్తో మృతురాలి మాధవికి వివాహేతర సంబంధం ఉందని వెల్లడించారు. ఈ మధ్య.. మాధురి, సురేష్ మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో సురేష్ కోపంతో మాధురి, పుష్ప, జెస్సీలని సురేష్ హత్య చేసినట్లు పోలీసులు తేల్చారు.

# సకల కోటి జీవరాశికి మూలం మార్తాండ (సూర్యుడు)


బ్రహ్మంగారిమఠం ఆగస్టు 5

సకల కోటి జీవరాశికి మూలం సూర్య దేవుడని రచయిత చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ అన్నారు.సోమవారం ఆయన వల్లూరు మండలం లోని పుష్పగిరి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత ప్రసిద్ధి చెందిన దక్షిణ కాశీ,పంచ నదీ క్షేత్రం పుష్పగిరిలోని సూర్య భగవానుని విగ్రహం హైదరాబాద్ మెగా సిటీలోని బి.యం బిర్లా సైన్స్ మ్యూజియంలో ఉందని ఆదివారం సీనియర్ జర్నలిస్ట్ బొమ్మిశెట్టి మోహన్ తనకు చెప్పారని రమేష్ తెలిపారు. ఆ విగ్రహం సూర్య దేవుని విగ్రహమని,14వ శతాబ్దం నాటిదని పురావస్తు శాఖ వారు స్పష్టంగా రాశారని చెప్పారు. విశ్వానికి వెలుగునిచ్చేవారు సూర్యుడు. తన బంగారు రథంలో ఏడు గుర్రాలతో ఆకాశంలో ప్రయాణిస్తాడని తెలిపారు. ఇది ఒక నక్షత్రం. హైడ్రోజన్, హీలియం వాయువుల మిళితమన్నారు. పూషణ,ప్రభాకర,కతి రవన్,వివస్వత్ అనునామాలు సూర్యదేవునికి ఉన్నాయని తెలిపారు.కశ్యపుడు, అదితి వీరి తల్లిదండ్రులనన్నారు. ఛాయా,సంజ్ఞ వీరి భార్యలని చెప్పారు.వీరికి వైవస్వతమను,యమ, అశ్విన్స్,రేవంత,శని, సావర్ణిమను,సుగ్రీవ,కర్ణ కుమారులని,యమునా, తపతి కుమార్తెలని వెల్లడించారు.ఈ విగ్రహంలో సూర్య భగవానుడు నిలుచుని నడునీ నుంచి వస్త్రాదరణ పిక్కల (తొడల) వరకు ఉందన్నారు.కాళ్లకు, చేతులకు కడియాలు ధరించి ఉన్నారని తెలిపారు.తలకు కిరీటనీ,తల క్రింద చక్రం,మెడలో నగలు,చెవులు చాలా పెద్దవిగా,చేతులలో పుష్పా(తామర)లనుపట్టుకున్నట్లుగా ఆనాటి శిల్పులు చాలా అందంగా చెక్కారని రచయిత వివరించారు.

# లెక్చరర్ మందలించాడని నదిలో దూకిన విద్యార్థి

విశాఖపట్నం

అవంతి కళాశాల లో రెండో సంవత్సరనీ బి. టెక్



విద్యార్థి, తనను లెక్చరర్ మందలించారని తగరపువలస బ్రిడ్జి నుండి గోస్తని నదిలోకి దూకాడు. గమనించిన ట్రాఫిక్ పోలీసులు గజ ఈతగాళ్లనీ రప్పించి విద్యార్థి ప్రాణాలు కాపాడారు.

# గవర్నర్ అశోక్ గజపతి రాజు దంపతులకు టిడిపి ఎంపీల సన్మానం

## కేంద్రమంత్రి పెమ్మసాని నివాసంలో అల్పాహార విందు

న్యూ ఢిల్లీ :

కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఆహ్వానం మేరకు ఢిల్లీలోని ఆయన నివాసానికి ఢిల్లీ పర్యటనలో వున్న గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు, సతీమణి సునీలా గజపతిరాజు మంగళవారం విచ్చేశారు. కేంద్ర మంత్రి పెమ్మసాని నివాసంలో ఏర్పాటు చేసిన అల్పాహార విందులో గవర్నర్ అశోక్ గజపతి రాజు దంపతులతో పాటు టిడిపి ఎంపీలు పాల్గొన్నారు. అనంతరం అశోక్ గజపతి రాజు-సునీలా గజపతి రాజులను టిడిపి ఎంపీలందరూ కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్, బైరెడ్డి శబరి,వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఉదయ్ శ్రీనివాస్, కలిశెట్టి అప్పల నాయుడు, ఎం.శ్రీ భరత్, రాజ్యసభ ఎంపీ లు సానా సతీష్, బీద మస్తాన్ రావు పాల్గొన్నారు.

# మీర్ పేట్ లో బుల్లెట్ కలకలం

హైదరాబాద్

పాత నేరస్థుడి దగ్గర బుల్లెట్ దొరకడం కలకలం రేపింది. సెల్ ఫోన్ దొంగతనం కేసులో పాత నెరస్థుడు చంద్రశేఖర్ ని మీర్ పేట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తనిఖీ చేయగా అతని వద్ద నుండి బుల్లెట్ లభ్యం అయింది. పోలీసులు విచారిస్తున్నారు.

# నల్గొండ, ఖమ్మం జిల్లాలకు మహర్దశ

నల్గొండ, ఆగస్టు 5,

ఏ పట్టణానికి అయినా.. ఔటర్ రింగ్ రోడ్డు వస్తుందంటే ఈ ప్రాంతవాసులకు ఎంతో సంతోషం కలుగుతుంది. ఆ ప్రాంత ప్రజలతో పాటు.. చుట్టు పక్కల గ్రామాలకు కూడా ఆ రింగ్ రోడ్డు వల్ల ఎన్నో ఉపయోగాలు ఉంటాయి. రింగ్ రోడ్డును ఆనుకొని ఉన్న భూముల ధరలకు రెక్కలు వస్తాయి. అంతే కాకుండా.. రహదారుల సౌకర్యం పెరిగి, వాణిజ్య కార్యకలాపాలు విస్తరిస్తాయి. ఇప్పటికే తెలంగాణలో హైదరాబాద్ చుట్టూ నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేసిన విషయం అందరికీ తెలిసిందే.. తాజాగా సూర్యాపేట చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేసే విధంగా అధికారులు ప్లాన్ సిద్ధం చేశారు.సూర్యాపేట పట్టణ అభివృద్ధికి సరికొత్త అడుగులు పడుతున్నాయి. 2045 వరకు పట్టణ భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని.. అధికారులు ఒక సమగ్రమైన మాస్టర్ ప్లాన్‌ను రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందజేశారు. ఇది సూర్యాపేట రూపురేఖలను సమూలంగా మార్చనుంది. గతంలో 1982 నాటి జనాభా ఆధారంగా రూపొందించిన పాత మాస్టర్ ప్లానే నేటికీ అమలవుతుండటంతో.. స్థానికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా బఫర్, గ్రీన్ జోన్‌లలో ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు లభించక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ కొత్త ప్రణాళికతో పట్టణ జనాభా పెరుగుదలకు అనుగుణంగా ఆదాయ వనరులు కూడా పెరుగుతాయని ఆశిస్తున్నారు.మున్సిపల్ ప్లానింగ్ విభాగం రూపొందించిన ఈ మాస్టర్ ప్లాన్‌ను ప్రభుత్వం త్వరలోనే పరిశీలించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ఉంది. రాబోయే 20 సంవత్సరాల కాలాన్ని దృష్టిలో ఉంచుకొని.. ఈ నూతన మాస్టర్ ప్లాన్‌ను రూపొందించారు. గతంలో సూర్యాపేట పట్టణం 24 చదరపు మైళ్ల మేర విస్తరించి ఉండగా.. కొత్త ప్రణాళిక ప్రకారం ఇది 93.48 చదరపు మైళ్లకు విస్తరించనుంది. దాదాపు 950 కిలోమీటర్ల రోడ్లతో పట్టణం అభివృద్ధి చెందుతుంది. 2018లో మున్సిపాలిటీలో కలిసిన దురాజ్‌పల్లి, కుడకుడ, కుసుమవారిగూడెం, కుప్పిరెడ్డిగూడెం, రాయినిగూడెం వంటి ప్రాంతాలు కూడా ఈ కొత్త మాస్టర్ ప్లాన్ పరిధిలోకి వస్తాయి.ప్రస్తుతం పెరిగిన జనాభాతో పాటు.. రాబోయే 20 ఏళ్లలో పెరిగే అదనపు జనాభాను.. అలాగే ఆదాయ వనరులను దృష్టిలో పెట్టుకొని ఈ ప్రణాళికను రూపొందించారు. రోడ్లు, పార్కులు, వీధి దీపాలు, రవాణా వ్యవస్థ, డంపింగ్ యార్డులు, తాగునీటి వసతులు, ప్రజల మరుగుదొడ్లు, విద్య, వాణిజ్య సంస్థలు, కూడళ్లు, ఐటీ కేంద్రాలు, వైద్య కళాశాల, పర్యాటకం, పచ్చని ప్రాంతాలు వంటి మౌలిక వసతులను కల్పించేందుకు ఈ మాస్టర్ ప్లాన్ తయారు చేశారు.సూర్యాపేటకు ఒక ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) నిర్మించడానికి అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించారు. ఖమ్మం బైపాస్ రోడ్డు నుంచి బుర్కపేట తండా, కొత్త కలెక్టరేట్, దురాజ్‌పల్లి, కుసుమవారిగూడెం చుట్టూ రింగ్ రోడ్డు నిర్మించేలా ప్రణాళిక రూపొందించారు. ముసాయిదాకు ఆమోదం లభించాక.. ప్రజల సలహాలు, సూచనలు స్వీకరించి తుది రూపు ఇవ్వనున్నారు. ఈ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణంతో సూర్యాపేట చుట్టుపక్కల ప్రాంతాలకు అభివృద్ధి వేగం పుంజుకుంటుంది. రహదారుల సౌకర్యం పెరిగి, వాణిజ్య కార్యకలాపాలు విస్తరిస్తాయి. దీంతో ఆ ప్రాంతాల్లోని భూముల ధరలకు రెక్కలు వచ్చి.. స్థానికులకు ఆర్థికంగా మేలు జరగనుంది.ప్రస్తుతం సూర్యాపేట పట్టణంలోని కొత్త వ్యవసాయ మార్కెట్ రోడ్డు, శాంతినగర్, శబరినగర్, కొత్త బస్టాండ్ ఎదురు భాగం వంటి ప్రాంతాలు పారిశ్రామిక జోన్‌లో ఉన్నాయి. వీటితో పాటు సద్దుల చెరువు పక్కన ఉన్న కాలనీలు బఫర్ జోన్‌లో ఉండటంతో.. ఇక్కడ నిర్మాణాలకు మున్సిపాలిటీ అనుమతులు ఇచ్చేది కాదు. దీంతో చాలామంది అనుమతులు లేకుండానే ఇళ్లను నిర్మించుకుంటున్నారు. దీనివల్ల మున్సిపాలిటీ ఏటా దాదాపు రూ. 100 కోట్లకు పైగా ఆదాయాన్ని కోల్పోతోంది.అయితే.. నూతన మాస్టర్ ప్లాన్ ప్రకారం.. ఈ ప్రాంతాలన్నీ నివాసిత జోన్లుగా మారనున్నాయి. ఎస్పీ ఆఫీస్ సమీపంలో ప్రజల అవసరాల కోసం కొత్త ప్రతిపాదనలు చేశారు. దీనివల్ల ఈ ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు సులభంగా లభించడంతో పాటు, మున్సిపాలిటీకి ఆదాయం గణనీయంగా పెరుగుతుంది. మొత్తంగా.. ఈ కొత్త మాస్టర్ ప్లాన్ సూర్యాపేటను ఒక ఆధునిక, సుందరమైన పట్టణంగా తీర్చిదిద్ది.. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుంది.ఇదిలా ఉండగా.. ఇటీవల సూర్యాపేట మీదుగా రెండు రైల్వే లైన్లకు ఆమోదం తెలిపింది రైల్వే శాఖ. ఒకటి శంషాబాద్ నుంచి విశాఖపట్నం వరకు ఉండగా.. ఇది సూర్యాపేట మీదుగా వెళ్లనుంది. మరొకటి.. డోర్నకల్ నుంచి గద్వాల రైల్వే లైన్ నిర్మాణానికి కూడా అనుమతి లభించింది. వీటి నిర్మాణాలు కూడా పూర్తయితే.. సూర్యాపేట జిల్లా సమగ్రంగా అభివృద్ధి దిశలో దూసుకుపోనుంది.

# ఆళ్లగడ్డలో గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి..

## గణేష్ మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి..ఆళ్లగడ్డ సీఐ మురళీధర్ రెడ్డి

ఆళ్లగడ్డ రూరల్ పోలీస్ సర్కిల్ పరిధిలో రానున్న వినాయక చవితి పండుగ సందర్భంగా గణేష్ మందిరాల నిర్వాహకులు పోలీసు శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని రూరల్ సీ.ఐ. దాది మురళీధర్ రెడ్డి తెలిపారు. తమ కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ ఏడాది శ్రీ గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకునేందుకు పోలీస్ యంత్రాంగం గట్టి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రూరల్ పరిధిలోని చాగలమర్రి, ఆళ్లగడ్డ మండలం, ఉయ్యాలవాడ, దొర్నిపాడు మండలాలలో ఈనెల 27 న ఉత్సవాలు ప్రారంభమై 29న నిమజ్జనంతో ముగుస్తాయనిరూరల్ సీఐ మురళీధర్ రెడ్డి తెలిపారు.గణేష్ మండపాల నిర్వాహకులతో త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసి పోలీస్ శాఖ నియమ నిబంధనలను వివరించడం జరుగుతుందన్నారు. గణేష్ ఉత్సవాలలో ఎలాంటి అపసృతులకు తావు లేకుండా గట్టి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.గణేష్ ఉత్సవాల సందర్భంగా మండపాల వద్ద, ఊరేగింపు రోజున డీ.జే లకు అనుమతులు లేవని రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి స్పష్టం చేశారు.పోలీసు శాఖ నియమ నిబంధనలను అతిక్రమిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రూరల్ సిఐ మురళీధర్ రెడ్డి హెచ్చరించారు.

# పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా... పోరు తెలంగాణమా

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

తెలంగాణ సాంస్కృతిక సమాజానికి గద్దర్ విశేషమైన సేవలందించారు. సాహిత్యం, సామాజిక న్యాయం, అణగారిన వర్గాల కోసం ఆయన కొట్లాడారు.పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా... పోరు తెలంగాణమా..పోరు తెలంగాణమా..కోట్లాది ప్రాణమా.. అంటూ పాటలు పాడుతూ తెలంగాణ ఉద్యమాన్ని మరింత ఉధ్రుతలూగించాడు.గద్దర్ గా అందరికీ సుపరిచితమైన గుమ్మడి విఠల్ రావు గొప్ప విప్లవ కవి. ఈయనకు గద్దర్ అను పేరును స్వాతంత్ర్యం రాకముందు బ్రిటిష్ రాజ్యాన్ని వ్యతిరేకించిన గదర్ పార్టీ కి గుర్తుగా తీసుకోవడం జరిగిందని అంటారు. గద్దర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఇప్పటి తెలంగాణ రాష్ట్రంలోని మెదక్ జిల్లాలోని తూప్రాన్ గ్రామంలో లచ్చుమ్మ, శేషయ్యలకు 1948లో దళిత కుటుంబంలో జన్మించాడు. విద్యాభ్యాసం నిజామాబాదు జిల్లా మహబూబ్ నగర్ లో, ఇంజనీరింగ్ విద్య హైదరాబాద్ లో జరిగింది. 1969 తెలంగాణ ఉద్యమంలో గద్దర్ చురుగ్గా పాల్గొన్నాడు. భావ వ్యాప్తికోసం ఆయన ఊరురా తిరిగి ప్రచారం చేసారు. దీనికొరకు ఆయన బుర్రకథను ఎంచుకున్నాడు. ఆయన ప్రదర్శనను చూసిన సినిమా దర్శకులు బి.నరసింగరావు భగత్ సింగ్ జయంతి రోజున ఒక ప్రదర్శనను ఏర్పాటు చేసారు. ఆతర్వాత ప్రతి ఆదివారం ఆయన తన ప్రదర్శనలు ఇచ్చే వాడు. 1971 లో బి.నరసింగరావు ప్రోత్సాహంతో మొదటి పాట "ఆపర రిక్షా" రాశాడు. ఆయన మొదటి ఆల్బం పేరు గద్దర్. ఇదే ఆయన పేరుగా స్థిరపడింది.కుటుంబ నియంత్రణ, పారిశుధ్యం వంటి అనేక సామాజిక విషయాల గురించి ఆయన బుర్రకథలను తయారు చేసుకొని ప్రదర్శించి ప్రజలకు అవగాహన కల్పించేవాడు. ఆ తర్వాత అతను అనేక పాటలు రాసాడు. 1972 లో పల్లెల్లో జరుగుతున్న ఆకృత్యాలను ఎదురించేందుకు జననాట్య మండలి ఏర్పడింది. ఇది దళితులను మేల్కొలిపేందుకు, వారిని చైతన్య పరిచేందుకు ఏర్పడింది. అయితే 1975లో గద్దర్ బ్యాంకు రిక్రూట్ మెంట్ పరీక్షను రాసాడు. అయన కెనరా బ్యాంకులో క్లార్క్ గా చేరాడు, తర్వాత అతను విమలను వివాహం చేసుకున్నాడు. వారికి ముగ్గురు పిల్లలు, సూర్యుడు, చంద్రుడు, వెన్నెల.మాభూమి సినిమాలో సాయుధ పోరాట యోధుడు యాదగిరి పాత్రలో నటించి యాదగిరి పాడిన బండెనక బండి కట్టి అనే పాటను ఆయనే పాడి, ఆడాడు.1984 లో ఆయన క్లార్కు ఉద్యోగానికి రాజీనామా చేసాడు. 1985 లో కారంచేడులో దళితుల హత్యలకు వ్యతిరేకంగా పోరాడాడు. జన నాట్య మండలిలో చేరాడు. ఒగ్గు కథ, బుర్ర కథ, ఎల్లమ్మ కథ ల ద్వారా గ్రామీణ ప్రజల్లోకి వెళ్ళాడు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిషా, బీహార్ రాష్ట్రాల్లో కూడా ప్రదర్శనలు ఇచ్చాడు. కింద గోచి ధోతి, పైన గొంగళి ధరించేవాడు. ఆయన పాడే పాటలకు ప్రజల్లో చైతన్యం కలిగిస్తుంటాయి. దళిత పేదలు అనుభవిస్తున్న కష్ట, నష్టాలను ఆయన, ఆయన బృందం కళ్ళకు కట్టినట్టుగా పాటలు, నాటకాల రూపంలో తెలియ జెప్పేవారు. ఆయన పాటలు వందలు, వేలు కాసెట్ లు గా, సిడిలుగా రికార్డ్ అయ్యి అత్యధికంగా అమ్ముడుపోయాయి. మర్రి చెన్నారెడ్డి రెండవసారి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నక్సలైట్స్ పై ఆయన ఉదారంగా వ్యవహరించాడు, వారిపై నిషేధం ఎత్తి వేయబడింది. 1990 ఫిబ్రవరి 18 న జన నాట్య మండలి ఆధ్వర్యంలో గద్దర్ హైదరాబాద్ లోని నిజాం కాలేజీ గ్రౌండ్స్ లో నిర్వహించిన భారి భహిరంగ సభకు 2 లక్షల మంది ప్రజలు హాజరయ్యారు.1997 ఏప్రిల్ 6 న ఆయన పై పోలీసులు విరుచుకు పడ్డారు. ఆయన శరీరంలోకి అనేక బుల్లెట్లు గుచ్చుకున్నాయి. అన్ని బుల్లెట్ లను తొలగించారు కాని ఒక్క బుల్లెట్ ను మాత్రం డాక్టర్ లు తొలగించలేదు. అది తొలగిస్తే ఆయన ప్రాణాలకే ప్రమాదమని వదిలేశారు. ఆయన ఒంట్లో బుల్లెట్ ఉంది. ఆ తర్వాత నక్సలైట్ పార్టీలో ఉంటూ విప్లవ సాహిత్యాన్ని ప్రజల ముందు ఉంచారు. విప్లవ రచయితల సంఘం ద్వారా ప్రజలను చైతన్య పరిచారు. 2002 లో ప్రభుత్వంతో చర్చల సమయంలో నక్సలైట్స్ గద్దర్, వరవరరావు లను తమ దూతలుగా పంపారు. నకిలీ ఎన్కౌంటర్ లను ఆయన తీవ్రంగా నిరసించాడు.తెలంగాణ ఉద్యమం పునరుద్ధరించడంతో గద్దర్ మరోసారి వెనుకబడిన కులాలు, నిమ్న కులాల ఉద్ధరణ ఉద్దేశంతో ఒక ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కోసం తన మద్దతును తెలపటానికి ప్రారంభించాడు. బలమైన కమ్యూనిస్ట్ భావజాలం ఉన్నప్పటికీ, అతను ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని వ్యతిరేకించే భారతదేశం లోని కొన్ని కమ్యూనిస్ట్ పార్టీలతో తన భావాలను పంచుకోలేదు.గద్దర్ మొదటి నుండి తెలంగాణా వాదే. దేవేందర్ గౌడ్ నవ తెలంగాణా పార్టీ పెట్టినప్పుడు ఆయనకు కూడా మద్దతు తెలిపారు గద్దర్. గద్దర్ పై దాడి జరిగినప్పుడు హోం మినిస్టర్ దేవేందర్ గౌడ్. తెలంగాణ ఉద్యమంలో తెలంగాణా ప్రజా ఫ్రంట్ ను స్థాపించాడు.మాభూమి సినిమాలోని 'బండెనక బండి కట్టి' అనే పాటను పాడడంతోపాటు పాటలో నటించాడు. ఆయన రాసిన పాటల్లో "అమ్మ తెలంగాణమా" అనే పాట బహుల ప్రజాదరణ పొందింది. తెలంగాణా లోని అన్ని అంశాలను స్పృశిస్తూ సాగింది ఈ పాట. ఆయన రాసిన "నీ పాదం మీద పుట్టు మచ్చ నై చెల్లెమ్మ" అనే పాటకు ఉత్తమ గీతంగా నంది అవార్డు వచ్చింది అయితే ఆయన ఆ అవార్డును తిరస్కరించారు. ఆయన మరోసారి జై బోలో తెలంగాణా సినిమాలో తెరపైన కనిపించాడు. 'పొడుస్తున్న పొద్దూ' మీద పాట ఆయనే రాసి పాడి, అభినయించారు. ఈ పాట అద్భుత విజయం సాధించింది.ఈ పాటకు నంది అవార్డు సైతం వచ్చింది. అలాగే ఆయన రాసి పాడిన 'అమ్మా తెలంగాణ ఆకలికేకల గానమా' పాటను తెలంగాణ రాష్ట్ర గీతంగా రాష్ట్ర సర్కార్ ఎంపిక చేసింది.గుండెపోటు కారణంగా 2023 జూలై 20న హైదరాబాద్, అమీర్ పేట్ లోని అపోలో ఆసుపత్రిలో చేరిన గద్దర్ కు ఆగస్టు 3న వైద్యులు బైపాస్ సర్జరీ చేశారు.

# కాళేశ్వరం కమిషన్ తో కుదుపు

కరీంగనర్ , ఆగస్టు5,

కాళేశ్వరం కమిషన్ నివేదిక బీఆర్ఎస్ పార్టీలో కుదుపు మొదలైందా? ఆ పార్టీ నేతలు ఆలోచనలో పడ్డారా? బీఆర్ఎస్‌లో పొలిటికల్ కెరీర్ ఉండదని కొందరు నేతలు డిసైడ్ అయ్యారా? దాదాపు డజను మంది మాజీ ఎమ్మెల్యేలు పార్టీ మారేందుకు సిద్ధమయ్యారా? వీరితోపాటు మరో ఐదుగురు ఎమ్మెల్యేలు ఉన్నారా? జరుగుతున్న పరిణామాలతో బీఆర్ఎస్ కీలక నేతలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారా? అవుననే సంకేతాలు ఆ పార్టీ వర్గాల నుంచి బలంగా వినిపిస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవకతవకలు జరిగినట్టు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తేల్చి చెప్పింది. దీనిపై సోమవారం సాయంత్రం సీఎం రేవంత్ మొదలు కీలక మంత్రులంతా మీడియా ముందుకు వచ్చి చెప్పాల్సింది చెప్పారు. దీనిపై అసెంబ్లీలో చర్చిస్తామని, ఆ తర్వాత ఏం చెయ్యాలి అనేదానిపై నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు సీఎం రేవంత్‌రెడ్డి. కాలేశ్వరం కమిషన్ రిపోర్టుపై రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏ విధంగా అడుగులు వేయబోతోంది? అధికార పార్టీ తీసుకోబోయే నిర్ణయాలు బీఆర్ఎస్ పార్టీ భవిష్యత్తు ఏంటన్నది ఆధారపడి ఉంటుందా? కమిషన్ నివేదికను కారు పార్టీ నేతలు తప్పుబట్టే ప్రయత్నం చేస్తున్నారు. దీనిపై సిట్ ఏర్పాటు చేస్తే ప్రభుత్వానికి అనుకూలంగా దర్యాప్తు చేస్తుందని ఆ పార్టీ నేతలు రీసౌండ్ చేస్తారని భావిస్తోంది. అదే సీబీఐకి ఇస్తే ఏ విధంగా ఉంటుందనే ఆలోచన చేస్తోందట అధికార పార్టీ. ఇప్పుడు అధికార పార్టీ ఏ విధంగా అడుగులు వేస్తుందనేది అసలు ప్రశ్న. కమిషన్ రిపోర్టు బయటకు రాగానే పార్టీ నేతలతో కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. నివేదికపై దాదాపు ఆరుగంటలకు పైగానే చర్చించారు. సోమవారం నాడు జరిగిన.. జరుగుతున్న పరిణామాలను గమనించిన కేసీఆర్, నేతలను అలర్ట్ చేశారు. దర్యాప్తు పేరుతో ఎప్పుడైనా, ఎవరినైనా అరెస్టు చేసే ఛాన్స్ ఉందని చెప్పకనే చెప్పారు. ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని నేతలను హెచ్చరించారు. ఆనాటి మంత్రులతోపాటు తనను విచారణకు పిలిచి అరెస్టు చేస్తారని ముందుగానే సంకేతాలు ఇచ్చారు పెద్దాయన. జరుగుతున్న పరిణామాలను గమనిస్తున్న బీఆర్ఎస్ నేతలు ఆలోచనలోపడ్డారు. ఈ గండం నుంచి గట్టెక్కాలంటే బీజేపీ సాయం లేకుంటే కష్టమని అంటున్నారు. పార్టీని విలీనం చేయాలని బీజేపీ డిమాండ్ చేస్తే పరిస్థితి ఉందని అనుకుంటున్నారు. అలా చేసే బదులు మనకు జారుకుంటే బెటరని దాదాపు డజను మాజీ ఎమ్మెల్యేలు ఓ అంచనాకు వచ్చనట్టు తెలుస్తోంది. వీరు కాకుండా మరో ఐదుగురు ఎమ్మెల్యేలు పార్టీ మారే పనిలో ఉన్నట్లు ఫీలర్లు వస్తున్నాయి. పార్టీ మారే విషయంలో జాతీయ పార్టీల నుంచి స్పష్టమైన హామీ వచ్చిన తర్వాత జాయిన్ కావాలని ఆలోచన చేస్తున్నారట. ఏ నీళ్ల కోసం కొట్లాడి తెలంగాణను సాధించామని బీఆర్ఎస్ నేతలు పదేపదే రాజకీయ స్పీచ్‌లు ఇస్తున్నారు. అదే నీటి



ప్రాజెక్టు కారు పార్టీని నిట్ట నిలువునా ముంచేసిందనే చెప్పవచ్చు

కాకా రేపుతున్న రాజీనామాలు

బీఆర్ఎస్ పార్టీకి మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బిగ్ షాక్ ఇచ్చారు. పార్టీకి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను పార్టీ చీఫ్ కేసీఆర్‌కు పంపించారు. ఈ లేఖలో ఆయన కీలక విషయాలను ప్రస్తావించారు. రాజీనామా నిర్ణయం అంత ఈజీగా తీసుకున్నది కాదని.. ఎంతో ఆలోచించి, ఎన్నో విషయాలను పరిగణలోకి తీసుకున్న తర్వాత బాధతో పార్టీ నుంచి తప్పుకుంటున్నట్లు తెలిపారు. గత రెండు దశాబ్దాలుగా కేసీఆర్ నాయకత్వంలో పనిచేయడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ సమయంలో ఎన్నో విషయాలు నేర్చుకున్నట్లు తెలిపారు. కేసీఆర్ వల్లే తాను ఈ స్థాయిలో ఉన్నట్లు తెలిపిన గువ్వల.. కష్ట సమయంలో పార్టీని వీడడం బాధగా ఉందన్నారు. అయినా భవిష్యత్తు కోసం తప్పడం లేదని లేఖలో తెలిపారు.కాగా గువ్వల బీజేపీలో చేరనున్నట్లు తెలుస్తోంది. గువ్వలతో పాటు మరో ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు సైతం ఈ నెల 10న కమలం కండువా కప్పుకోనున్నట్లు సమాచారం. కాగా 2009లో నాగర్ కర్నూల్ లోక్‌సభ స్థానం నుంచి ఎంపీగా పోటీ చేసిన గువ్వల మంద జగన్నాథం చేతిలో ఓడిపోయారు. ఆ తర్వాత 2014లో అచ్చంపేట నుంచి పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి వంశీకృష్ణపై భారీ మెజార్టీతో గెలించారు. 2018లోనూ మరోసారి విజయకేతనం ఎగురవేశారు. 2022లో నాగర్ కర్నూల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. ఇక 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చిక్కుడు వంశీకృష్ణ చేతిలో ఓడిపోయారు. ఈ క్రమంలో బీజేపీలో చేరాలని నిర్ణయించుకుని పార్టీకి రాజీనామా చేసినట్లు తెలుస్తోంది.కాగా ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ సుప్రీం కోర్టును ఆశ్రయింగా.. ప్రస్తుతం బంతి స్పీకర్ కోర్టులో ఉంది. మూడు నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీం చెప్పింది. అంతేకాకుండా పలువురు కీలక నేతలు సైతం ఇతర పార్టీల్లోకి వెళ్లారు. ఇప్పుడు గువ్వల బాలరాజు సైతం ఆ లిస్ట్‌లో చేరారు. అయితే ఎవరు పోయిన పార్టీకి వచ్చిన నష్టం ఏమిలేదని గతంలో కేటీఆర్ వ్యాఖ్యానించారు. తాజాగా గువ్వల రాజీనామాపై ఎలా స్పందిస్తారో చూడాలి.

# దెయ్యాల జాబితాలో కేటీఆర్ మిస్

హైదరాబాద్ , ఆగస్టు5,

కేసీఆర్ దేవుడు.. ఆయన చుట్టూ దయ్యాలు వచ్చి చేరాయని" అని కవిత వేసిన బాంబు ప్రభావం ఇప్పటికీ ఇంకా తగ్గలేదు. ఆయన చుట్టూ ఉన్న వారెవరూ, వారిలో దయ్యాలు ఎవరు అని తెలుకునేందుకు మీడియా ఇప్పటికీ ఆపసోపాలు పడుతోంది. ఆ దయ్యాలెవరై ఉంటారనే విషయమై మీడియాలోని కాదు అన్ని పార్టీలలో ప్రముఖంగా చర్చకు వస్తూనే ఉంది. కొన్ని చానల్స్ కేసీఆర్ కు దగ్గరగా వ్యవహరించేవారిలో కేటీఆర్ ఒకరు కనుక ఆయన అయుండవచ్చని కథనాలు వచ్చాయి. అలాగే హరీష్ రావు, సంతోష్ కుమార్, జీవన్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి ఇలా చాలామంది నాయకుల పేర్లు సోషల్ మీడియాలో చక్కర్లు కూడా కొడుతున్నాయి. అయితే ఆ జాబితాలో కేటీఆర్ ఉండవచ్చని భావిస్తూ, వీరి మధ్య అంతర్యుద్ధం, ఆధిపత్య పోరు జరుగుతోందని కూడా ఎవరికివారే వ్యాఖ్యలు చేయడం, అవి చిలువలు పలువలుగా మీడియా కథనాలు కూడా రాసింది. కానీ ఇప్పటికీ ఆ దయ్యాలు ఎవరో కవిత బహిర్గతం చేయడం లేదు. పార్టీ పెద్ద మనుషులు కూడా ఆ ప్రశ్నలకు జవాబు చెప్పడం లేదు.యితే ఒక చానల్ ఇంటర్వ్యూలో యాంకర్ ఏదో విధంగా ఆ దయ్యాలు ఎవరై ఉంటారని తెలుసుకునేందుకు విశ్వ ప్రయత్నం చేసినా ఆమె జవాబు చెప్పకుండా దాటవేశారు. తాను తన తండ్రి కేసీఆర్ కు రాసిన లేఖను మీడియాకు బహిర్గతం చేసిన వారెవరో పార్టీ నాయకులే గుర్తించాలని, వారిపై చర్యలు తీసుకునే వరకు బిఆర్ఎస్ కు దూరంగా ఉంటానని తేల్చి చెప్పారు. కేసీఆర్ చుట్టూ ఉన్న దయ్యాలు ఎవరో కవిత తేల్చాలని చాలా మంది కోరుకుంటున్నారు. అని అడిగిన ప్రశ్నకు కూడా ఆమె దాటవేశారు. చివరికి తెలివిగా సెంటిమెంట్ ప్రశ్న వేసిన యాంకర్, ఆమె చెప్పిన జవాబుతో తన అనుమానాన్ని నివృత్తి చేసుకున్నాడు. ఈ సంవత్సరం కేటీఆర్ కు రాఖీ కట్టబోతున్నారా.? అని యాంకర్ అడగ్గా, గత సంవత్సరం



జైల్లో ఉండడంతో రాఖీ కట్టలేకపోయానని, ఈ సంవత్సరం తప్పకుండా రాఖీ కడుతానని ఆమె చెప్పారు. రాజకీయం వేరు రక్తసంబంధం వేరు అనిఅని ఆమె దొరికిపోయారు. రాజకీయాలు వేరు అంటున్నారు అంటే ఆ దయ్యాల్లో కేటీఆర్ కూడా ఒకరా అని వెంటవెంటనే అడుగగా, ఆమె కాదని జవాబు చెప్పగా, దయ్యాల జాబితా నుంచి ఒకరిని తొలగించవచ్చు అనడంతో ఆమె నవ్వుతూ అన్నతో తనకేమి ఇబ్బంది లేదని, ఒకటికి రెండుసార్లు చెప్పారు. అన్నయ్య అలాంటి వాడు కాదు అని, ఆ జాబితాలో అన్నయ్య లేదని తేల్చి చెప్పారు. అంటే ఇంకా కేసీఆర్ చుట్టూ ఉన్న దయ్యాల జాబితాలో ఎవరెవరు ఉన్నారో తెలుసుకునే పనిలో మీడియా తలమునకలయ్యింది. అయితే ఈ లేఖ బయటికి రావడం, దానిపై కవిత సీరియస్ గా స్పందించడం, అనంతరం పరిణామాలు అన్ని పార్టీ ప్రక్షాళనలో భాగంగా పెద్ద మనిషి వేసిన భారీ స్కెచ్ లో భాగమని తెలుస్తోంది. అసలు పార్టీని నట్టేట ముంచిన వారెవరో తెలుసుకొని, వారిని దూరం పెట్టే ప్రయత్నంలో భాగమని విశ్లేషిస్తున్నారు.

# గులాబీకి కష్టకాలమేనా

హైదరాబాద్, ఆగస్టు 5,

తెలంగాణలో బీఆర్ఎస్‌కు గడ్డు కాలం నడుస్తుంది. ఒకవైపు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు కొనసాగుతుండగానే, కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ రూపంలో బీఆర్ఎస్‌పై మరో పిడుగు పడింది. నేడో, రేపో స్థానిక ఎన్నికలంటూ హీట్ కొనసాగుతున్న వేళ.. వరుసగా బీఆర్ఎస్‌ను ఇబ్బంది పెట్టే అంశాలతో పార్టీ ఉక్కిరిబిక్కిరి అవుతుంది. ముప్పేట దాడి కారణంగా.. తెలంగాణలో బర్నింగ్ టాపిక్ అయినటువంటి బీసీ రిజర్వేషన్ అంశంపై ఫోకస్ చేయలేకపోతుంది బీఆర్ఎస్.నిన్న మొన్నటి వరకు ఈ కార్ రేసింగ్, ఫోన్ ట్యాపింగ్, గొర్రెల పంపిణీ కేసులంటూ ఎటాకింగ్‌కు దిగిన కాంగ్రెస్.. తాజాగా కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌ను ప్రజల ముందుంచింది. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌లో బీఆర్ఎస్ పెద్ద తలకాయలను టార్గెట్ చేశారు. మాజీ సీఎం కేసీఆర్, హరీశ్‌రావు పేర్లు ప్రస్తావించింది కమిషన్. దీంతో.. రివర్స్ ఎటాక్‌కు దిగింది బీఆర్ఎస్. అది కమిషన్ రిపోర్ట్ కాదు.. కాంగ్రెస్ రిపోర్ట్ అని స్వయంగా కేసీఆరే విమర్శించారు. అంతేకాదు.. కమిషన్ రిపోర్ట్ పేరుతో జరిగే డ్యామేజీని కంట్రోల్ చేసేందుకు నాయకుల్ని రంగంలోకి దింపారు. ఇందులో భాగంగానే ఇవాళ హరీశ్‌రావు ప్రజెంటేషన్ ఇవ్వబోతున్నారు. కమిషన్ పూర్తి రిపోర్ట్ బయటపెట్టకుండా.. కేసీఆర్ మీద నిందలు వేయడమే ప్రభుత్వం పనిగా పెట్టుకుందని విమర్శిస్తున్నారు.మరోవైపు.. కాంగ్రెస్ ఎటాక్‌తో ఇబ్బందుల్లో ఉన్న బీఆర్ఎస్‌ను బీజేపీ కూడా దెబ్బ కొడుతుంది. బీఆర్ఎస్ లాయలిస్టులకు గాలాలు వేసి.. బీజేపీలో చేర్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నల్లమల ప్రాంతానికి చెందిన గువ్వల బాలరాజును తమ దారికి తెచ్చుకోవడంలో సక్సెస్ అయ్యారు. రేపో, మాపో గువ్వల బీజేపీ కండువా కప్పుకోబోతున్నారు. ఒక్క గువ్వలే కాదు.. మరికొందరు గులాబీ నేతలు కూడా బీజేపీలోకి రావడం గ్యారంటీ అంటున్నారు రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు. అధికార కాంగ్రెస్ ముప్పేట దాడితో సతమతం అవుతున్న బీఆర్ఎస్‌కు,.. బీజేపీ కంట్లో నలుసుగా మారింది. ఎప్పుడు ఏ నాయకుడికి ఎర వేస్తుందనే టెన్షన్‌లో ఉన్నారు గులాబీ నేతలు.ఏదేమయినా.. కాంగ్రెస్, బీజేపీ వ్యూహాలకు బీఆర్ఎస్‌పై కారు మేఘాలు కమ్మాయి. దీంతో.. రెండు పార్టీలకు స్ట్రాంగ్ కౌంటర్స్ ఇస్తూ.. ప్రజలకు వాస్తవాలు వివరించే ప్రయత్నం చేస్తున్నారు బీఆర్ఎస్ నేతలు. మరోవైపు బీసీ కోటాపై బీఆర్ఎస్ స్టాండ్‌ను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లలేకపోతుంది.

# హిరోషిమా ఘోర కలికి 80యేళ్లు

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

హిరోషిమా, నాగసాకిలపై అణ్వస్త్ర దాడులు జరిగి నేటికి (ఆగష్టు 6, 2025) 80ఏళ్లు. ప్రపంచాన్నిగ్భ్రాంతిలో ముంచేసిన తీరని విషాదం. జపాన్లో 1945 ఆగస్టో జరిగిన అణు బాంబు పేలుళ్లతో హిరోషిమాలో లక్షా 40వేల మంది, నాగసాకిలో 74వేల మందిని బలి తీసుకున్న ఉదంతం. ప్రపంచంలోనే తొలి అణు బాంబు దాడిగా పేరొందిన ఈ దాడుల ధాటికి విలవిల్లాడిన జపాన్ శత్రు దేశాలకు లొంగిపోవడంతో 1945 ఆగస్ట్ 14న రెండో ప్రపంచ యుద్ధం ముగిసింది. జపాన్ దేశానికి చెందిన చారిత్రక పట్టణాల్లో హిరోషిమా ఒకటి. జపాన్‌లోని అతిపెద్ద ద్వీపమైన హోంషులో ఉంది. రెండవ ప్రపంచ యుద్ధం చివరిలో అనగా.. 1945 సంవత్సరం ఆగస్టు 6వ తేదీన అగ్రదేశం అమెరికా జపాన్‌పై యురేనియం-235తో తయారు చేసిన "లిటిల్ బాయ్" అణుబాంబు దాడి జరిపింది. ఈ దాడి జరిగిన క్షణాల్లోనే హిరోషిమా నగరం భస్మీపటలమైంది. ప్రపంచంలో మొట్టమొదటిసారిగా అణుబాంబు దాడికి గురైన నగరం కూడా ఇదే. ఆ తర్వాత అదే ఏడాది, అదే నెల 9వ తేదీన నాగసాకిపై అమెరికా రెండో అణు బాంబు ప్లూటోనియంతో తయారుచేసిప "ఫ్యాట్ మ్యాన్" అనే అత్యంత పవర్ఫుల్ బాంబును ప్రయోగించి ఆ ప్రాంతాన్ని సర్వనాశనం చేసింది.హిరోషిమా నగరాన్ని 1589లో మోరి టెరిమోటో స్థాపించాడు. ఆ తర్వాత జరిగిన యుద్ధాల్లో ఈ నగరం మరెందరో రాజుల వశమైంది. బలమైన ఆర్థిక వ్యవస్థ మరియు సైనిక వ్యవస్థను కలిగి ఉండటం దీని సొంతం. రెండో ప్రపంచ యుద్ధంలో చుగోకు ప్రాంత సైన్యపు ప్రధాన స్థావరం హిరోషిమా నగరం కావడం విశేషం. సైన్యానికి సరఫరా చేసే అనేక ఆయుధ డిపోలు ఈ నగరంలో ఉండేవి. అందుకే ఈ నగరంపై అమెరికా కన్నుపడింది.ఫలితంగానే అమెరికా 1945, ఆగస్టు 6వ తేదీన ఉదయం గం.8.15 నిమిషాలకు బి-29 అనే బాంబర్ విమానం ద్వారా అణుబాంబును హిరోషిమాపై జారవిడిచింది. ఇలా మొదటిసారిగా అణుబాంబు ద్వారా ధ్వంసం చేయబడ్డ తొలి నగరంగా హిరోషిమా ప్రపంచ చరిత్ర పుటలకెక్కింది. అణుబాంబు దాడి జరిగిన కొన్ని క్షణాల్లోనే 70 వేల మందికి పైగా మరణించగా, అణుధూళి వల్ల మరో 90 వేల నుంచి లక్షా 40 వేల మంది మరణించినట్లు గణాంకాలు చెపుతున్నాయి.నాటి దాడికి హిరోషిమాలోని భవనాల్లో సుమారు 69 శాతం నేలమట్టమయ్యాయి. అంతేకాదు 1942లో 4,19,182గా ఉన్న నగర జనాభా అణు దాడితో 1,37,197కు చేరిందంటే దాడి ప్రభావం ఎంత తీవ్రమైనదో అర్థం చేసుకోవచ్చు. నేటికి ఈ సంఘటన జరిగి సరిగ్గా 80సంవత్సరాలు. 1955 నాటికి పూర్తిగా కోలుకున్న ఈ నగరం.. అంచెలంచెలుగా అభివృద్ధి చెందింది.

# పట్టణంలో కనిపించని ఆహ్లాదం నేటికీ కలగానే మిగిలిన పార్కు ఏర్పాటు :సిపిఎం

ఆత్మకూరు : మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు ఆహ్లాదాన్ని కలిగించేందుకు పార్కులు, ఉద్యానవనాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శిఏ. రణధీర్ అన్నారు. మంగళవారం పట్టణంలో పార్కు ఏర్పాటు చేయాలని మున్సిపల్ శాఖ కమిషనర్ రమేష్ బాబు గారికి, కో ఆప్షన్ మెంబర్ రషీద్ గారికి సిపిఎం పార్టీ పట్టణ కమిటీగా మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏ. రణధీర్ మాట్లాడుతూ మారుతున్న జీవనశైలిలో ప్రతి ఒక్కరికి శారీరక మానసిక ప్రశాంతతో పాటు మానసికోలాసం ఎంతో కీలకము ఆత్మకూర్ మున్సిపాలిటీ పరిధిలో దాదాపు 55వేల జనాభా దాటిన ఒక్క పార్కు లేకపోవడం విచారకరమన్నారు. ఆత్మకూరు మేజర్ పంచాయతీ నుంచి నగర పంచాయతీ స్థాయికి 2011లో పెరిగింది 202021 మధ్య పురపాలక సంఘంగా మారింది జిల్లాలో దాదాపు అన్ని పురపాలకల్లో మాదిరి పెద్దది కాకపోయినా చిన్నపాటి పార్కు ఏదో ఒకటి ఉంది. ఆత్మకూరులో ప్రజలకు మాత్రం పార్కు కలగానే ఉండిపోయిందని అన్నారు. పార్కు ఏర్పాటు చేస్తామని ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రకటించిన ఇంతవరకు కార్యరూపం దాల్చలేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో పట్టణానికి ఊరు బయట దాదాపు రెండు కిలోమీటర్ల దూరంలో అతిథి హోటల్ వెనక ప్రణాళిక రూపొందించి ప్రతిపాదనలకే పరిమితమైంది తప్ప ఆచరణకు నోచుకోలేదని ఉదయం సాయంకాలం వేళల్లో శారీరక వ్యాయామాల్లో తో పాటు వాకింగ్ వంటివి చేసుకుంటూ ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలన్న తమ కోరిక ఎప్పుడు నెరవేరుతుందో అని ఆత్మకూరు మున్సిపాలిటీ ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని అన్నారు. ఆత్మకూర్ పురపాలికగా మారి 13 సంవత్సరాల అవుతున్న పార్కు ఏర్పాట్లు కాగితాలలో తప్ప క్షేత్రస్థాయిలో వాస్తవ రూపం దాల్చడం లేదన్నారు పిల్లలను సరదాగా బయటకు తీసుకు వెళ్ళాలేక పోతున్నారు పట్టణంలో పార్కు లేకపోవడంతో సెలవు దినాల్లో ఎక్కడికైనా ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి పట్టణ ప్రజలకు నెలకొంది అన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి పట్టణంలో పార్కు ఏర్పాటుకు తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు డి. రామ్ నాయక్, ఏ సురేంద్ర, జి నాగేశ్వరావు, ఎన్ వీరన్న, నాయకులు మహమ్మద్, గణపతి,సామేలు, రైట్ భాష, చాంద్, ముర్తుజావలి,ఫారుక్, సలీం, మౌలాలి, తదితరులు పాల్గొన్నారు

## భారత్ వికాస్ పరిషత్
### గురు వందన్ ఛాత్ర అభినందన్ లో చౌడూరి కి ఘన సన్మానం..



హైదరాబాద్, (భారత శక్తి ప్రత్యేక ప్రతినిధి) ఆగస్టు 5 :భారత్ వికాస్ పరిషత్ ఆర్యభట్ట మరియు జిజియా బాయి బ్రాంచీల సంయుక్త ఆధ్వర్యంలో, మాదాపూర్ లోని సి సి ఆర్ టి ఆడిటోరియంలో వైభవంగా జరిగిన గురువందన్ చాత్రాభినందన్ కార్యక్రమంలో నాగోలుకు చెందిన ప్రముఖ కవి, పండితుడు, వ్యక్తిత్వ వికాస నిపుణుడు చౌడూరి నరసింహారావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చౌడూరి కీలక ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమానికి బీవీపీ ఆర్యభట్ట బ్రాంచ్ అధ్యక్షులు అయ్యంగారి సురేందర్ రెడ్డి అధ్యక్షత వహించగా, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ముఖ్య అతిథిగా, ఎక్స్ ఎయిర్ ఫోర్స్ కమాండర్ డాక్టర్ వి ఆర్ కె రావు, హార్టికల్చర్ డీన్ %డ% ప్రొఫెసర్ డాక్టర్ ఎస్ అమరేందర్ రెడ్డి విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. బి వి పి రీజినల్ జాయింట్ సెక్రటరీ ఈ డి నాగరాజు, తెలంగాణ ప్రాంత అధ్యక్షులు నాగ శేఖర్ గుప్తా, ప్రాంత కార్యదర్శి శివరామకృష్ణ, ప్రాంత సంపర్క్ ప్రముఖ్ రఘు సతీష్ కుమార్, ప్రాంత జివిసిఏ కన్వీనర్ చౌడూరి నరసింహారావు, ప్రాంత ఉపాధ్యక్షుడు ఫణి కుమార్, ఆర్యభట్ట బ్రాంచ్ జీవీసీఏ కన్వీనర్ బాల్ద అశోక్, ఆర్యభట్ట మహిళా ప్రముఖ్ బాలభారతి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చెందిన సుమారు 30 మంది ఉపాధ్యాయులకు, 30 మంది మెరిట్ సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్ జ్ఞాపిక శాలువాలతో నిర్వాహకులు, అతిథుల చేతులమీదుగా సన్మానాలు జరిగాయి. తొలుత చిన్నారులు ప్రదర్శించిన గురు వందనం నృత్యం అందరినీ ఎంతో ఆకట్టుకుంది.

## పోలీస్ ఇన్స్ పెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన భారాస నాయకులు..



చైతన్యపురి, (భారత శక్తి) ఆగస్టు 05 :చైతన్యపురి పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన కే. సైదులుని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎల్బీ నగర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజిరెడ్డి, సొంటి చంద్రశేఖర్ రెడ్డి, కర్మన్ ఘాట్ హనుమాన్ ఆలయ మాజీ డైరెక్టర్ మధు సాగర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు జలంధర్, నరేష్, అఖిల్, సాయి ప్రశాంత్, చింటు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## చైతన్యనగర్ లో మాన్సూన్ శానిటేషన్ స్పెషల్ డ్రైవ్..



ఎల్బీనగర్, (భారత శక్తి) ఆగస్టు 05:బియన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని చైతన్యనగర్ లో నిర్వహించిన మాన్సూన్ శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ వంశీకృష్ణ,డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, కాలనీలలోని సమస్యలను పరిష్కరించడంతో పాటు పరిశుభ్రకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు మాన్సూన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం ఈఈ రమేష్ బాబు, శానిటేషన్ డిఈ నీలిమ, ఏఈ రవీందర్ రెడ్డి, గోపాలకృష్ణ, కాలనీ అధ్యక్షుడు జలంధర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, సంజీవరెడ్డి, వెంకట్ రెడ్డి, భూపాల్ రెడ్డి, నరసింహారెడ్డి, క్రాంతిరెడ్డి శానిటేషన్ ఎస్ఎస్ అజీమ్ ఉద్దీన్, జవాన్ యాదయ్య, ఎస్ఎఫ్ఏలు,కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు పై హరీష్ రావు పవర్ పాయింట్ ప్రజంటేషన్ అద్భుతం..

కరీంనగర్ ప్రతినిధి, ఆగస్టు 5(భారత శక్తి):తెలంగాణ భవన్లో మాజీ మంత్రి హరిశ్‌రావు కాళేశ్వరం ప్రాజెక్టు పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ అద్భుతంగా ఉందని, యావత్తు తెలంగాణ ప్రజల కళ్లు తెరిపించిందనీ, తెలంగాణ రాకుండా కుంట్రలు, కుతంత్రలు చేశారని అరోపించారు. త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వ లీకులు బట్టబయలు అవుతాయని, అసెంబ్లీలో రేవంత్ ప్రభుత్వాన్ని ఆధారాలతో సహా హరీష్‌రావు స్ట్రాంగ్ వార్నింగ్‌తో కడిగేస్తారనీ, ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చింది కేంద్ర ప్రభుత్వమని మాజీమంత్రి గంగుల కమలాకర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలంలోని చింతకుంట గ్రామంలోని బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ మంత్రి , ఎమ్మెల్యే హరీష్ రావు కాళేశ్వరం ప్రాజెక్టు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ పార్టీ జిల్లా నాయకులతో కలిసి తిలకించిన అనంతరం మాజీ మంత్రి గంగుల కమలాకర్ మీడియాతో మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి రిపోర్ట్ బయటకు వచ్చాక కాంగ్రెస్ సంగతి చూస్తామనీ హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసమే సీఎం రేవంత్‌రెడ్డి హడావుడి చేస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై పూర్తి ఆధారాలతో హరీష్‌రావు బ్రీఫింగ్ చేశారనీ, ఆ నివేదిక ట్రాప్ అని విమర్శించారు. ముఖ్యమంత్రి బాధ్యతను మాత్రమే కేసీఆర్ నిర్వర్తించారని, రాజకీయ జోక్యం ఎలా అవుతోందని ప్రశ్నల వర్షం కురిపించారని చెప్పారు. కేసీఆర్‌ను హింసించాలనే ధోరణి తప్పా.. సీఎం రేవంత్‌రెడ్డికి ప్రజా సమస్యలు పట్టడం లేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో చాలా కమిషన్లు న్యాయస్థానాల ముందు నిలబడలేదని గుర్తుచేశారు. కేసీఆర్ తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిపోతారని ఉద్ఘాటించారు. తెలంగాణలో కమీషన్ల ప్రభుత్వం నడుస్తోందని, 650పేజీల రిపోర్ట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ



వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతామని హెచ్చరించారు. కాళేశ్వరం నివేదికలో నచ్చిన పేరాలను లీక్ చేశారని, నచ్చని నాయకులను బద్నాం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రాజెక్టులల్లో నీరులేక ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అంధ్రకు చంద్రబాబు సాగునీరుకు దోసుకుపోతున్నాడని, గతంలో కాంగ్రెస్ గోదావరి నదిపై ఆనకట్ట కట్టలేధని, వారి కుటిల బుద్ధితో ఒక్క ఆనకట్ట కట్టలేదనీ చెప్పారు. ఉత్తర తెలంగాణ ఎడారిగా మారిపోయిందని, బ్రతుకు దెరువులేక దుబాయికి వలసపోతున్నారని ఆరోపించారు. తెలంగాణలో రైతుల సంక్షేమాన్ని కోరుతూ సాగునీరు కోసం గోదావరిపై మేడిగడ్డకట్టిన మహానుభావుడు కెసిఆర్ అని కొనియాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడం తెలంగాణ సస్యశ్యామలం అయిందనీ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తెలంగాణను పూర్తిగా ఎండబెడుతున్నారని ఆరోపించారు. కేసిఆర్‌పై కుట్రలతో లేనిపోనివి సృష్టించి బీఆర్ఎస్ ను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, మాజీ ఎస్సీ కార్పోరేషన్ ఛైర్మన్ బండ శ్రీనివాస్, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, కరీంనగర్ పీసీఎస్ చైర్మన్ పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా..




కరీంనగర్ ప్రతినిధి,ఆగస్టు 5 (భారత శక్తి):జిల్లాలోని ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం,ఆ సంఘాల పోరాట కమిటీ కన్వీనర్ రాజిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఎంప్లాయిస్ జె.ఏ.సీ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరు శ్రీనివాసరావు ల ఉద్యమ పిలుపు మార్చి నుండి జూన్ వరకు దశలవారీ పోరాటాలకు పెద్ద ఎత్తున ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గెజిటెడ్ అధికారులు, పెన్షనర్లు మద్దతు తెలపడంతో ప్రభుత్వం స్పందించిందన్నారు.ప్రభుత్వం స్పందనలో భాగంగా ఆఫీసర్ల కమిటీ, మంత్రుల కమిటీ ఏర్పాటు చేసి, నెలకు రూ.700 కోట్ల పెండింగ్ బకాయిలు చెల్లిస్తామని, కాంట్రిబ్యూషన్‌తోపాటు ఎంప్లాయిస్ హెల్త్ కార్డు అమలు చేస్తామని హామీలు ఇచ్చారని చెప్పారు. మరికొన్ని పెండింగ్ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారని, దాని అమలులో తీవ్ర జాప్యం చోటుచేసుకుంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆగస్టు 15 తర్వాత మరో ఉధృతమైన ఉద్యమాన్ని ప్రకటించనున్నట్లు రాష్ట్ర జేఏసీ స్పష్టం చేసింది. విరోచితంగా కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగుల జీవితం బజారున పడుతోందనీ, ఏ ప్రభుత్వమొచ్చినా ఉద్యోగుల పట్ల మాత్ర ప్రేమ కనబడడం లేదనీ ఆరోపించారు. తెలంగాణ ఏర్పాటైన తర్వాత మాకు రాజ్యాంగబద్ధంగా రావలసిన జీతాలు, డీఏలు, పీఆర్సీ, హెల్త్ కార్డులు, పెండింగ్ బిల్లులు మేనిఫెస్టోలో పెట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఉద్యోగుల సహనాన్ని పరీక్షించవద్దనీ, జీపీఎఫ్ పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు పెన్షన్ బెనిఫిట్స్ వెంటనే అందించాలని డిమాండ్ చేసారు. లేనిపక్షంలో రాష్ట్ర జేఏసీ పిలుపునిచ్చిన ఉద్యమాల్లో కరీంనగర్ జిల్లా పోరాట కమిటీ ముందుటందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ సభ్యులు రఘు, శంకర్ రెడ్డి, నారాయణ రెడ్డి, రామ్మోహన్, తిరుపతి, టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి సంఘం లక్ష్మణరావు, నాయకులు ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, గూడ ప్రభాకర్ రెడ్డి, కోట రామస్వామి, శంకర్, జలాలుద్దీన్ అక్బర్, నగేష్ గౌడ్, యుగంధర్, కర్ణాకర్, అజయ్, ఉపాధ్యాయులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# పేదలకు సౌకర్యాలు, సేవలు అందుబాటులో ఉంచాలి- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ ప్రతినిధి, ఆగస్టు 5(భారత శక్తి):ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని క్రిటికల్ కేర్ విభాగాన్ని, మాత శిశు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం సందర్శించారు. కేంద్రాల్లో అందుతున్న వైద్య సేవలను, పలు సౌకర్యాలను పరిశీలించారు. క్రిటికల్ కేర్ విభాగంలోని ఐసియు, వార్డులు, ఆపరేషన్ థియేటర్ తోపాటు బ్లాక్ లను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రిటికల్ కేర్ విభాగం నిర్వహణకు అవసరమైన ఆక్సిజన్ లైన్ సమకూర్చుకోవాలని, అవసరమున్న సౌకర్యాలు, సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. పేదలకు అన్ని రకాల సేవలను మరింత విస్తృతం చేసేందుకు వైద్యులను, ఇతర సిబ్బందిని సర్దుబాటు తీసుకోవాలని అన్నారు.

మాతా శిశు విభాగంలో సౌకర్యాలు:జనరల్ ఆసుపత్రిలోని



మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ఓపి విభాగం, స్కానింగ్ గదిని



పరిశీలించారు. గర్భిణీలతో మాట్లాడి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి గర్భిణీకి టీఫా పరీక్ష తప్పనిసరి అని, ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ సేవలు అందుబాటులో ఉన్నాయని గర్భిణీలకు తెలిపారు. ఓపి విభాగంలో ఉక్కపోత వల్ల గర్భిణీలు, పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున వెంటనే వీలైనన్ని ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని, వెంటిలేషన్ ఉండేలా చూడాలని సూపరింటెండెంట్ ను ఆదేశించారు. ఆస్పత్రి ఆవరణలో షెడ్ నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. చెప్పులు విడిచేందుకు ప్రత్యేక ర్యాక్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డి, ఆర్ఎంవో డాక్టర్ నవీనా పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేసిన అప్స స్వచ్ఛంద:



సరూర్ నగర్, (భారత శక్తి) ఆగస్టు 05:అప్స స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో భారత సేవాశ్రం సహకారంతో సరూర్ నగర్ లోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సరూర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి, పాఠశాల చైర్మన్ వసంత,సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కందికంటి శ్రీధర్ గౌడ్, మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. చదువుకున్న పాఠశాలకు సేవ చేయడం సంతోషం అన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలన మన అందరి సామాజిక బాధ్యత..



కరీంనగర్ ప్రతినిధి, ఆగస్టు 5 (భారత శక్తి):మాదక ద్రవ్యాల నిర్మూలన సామాజిక బాధ్యత అని బ్లూమింగ్ వొకేషనల్ కళాశాల కరస్పాండెంట్ అబ్దుల్ కుద్దుస్ అన్నారు. మంగళవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నగరంలోని బ్లూమింగ్ వొకేషనల్ జూనియర్ కళాశాల లో డ్రగ్స్ నిర్మూలన మన అందరి బాధ్యత అనే అంశం పై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ అబ్దుల్ కుద్దూస్ మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ ను నిర్మూలించడంలో ముందుండాలని అన్నారు. విద్యార్థులు చైతన్య వంతులు అవుతూ దానిని నిర్మూలించడానికి మన వంతుగా అందరికీ దాని వల్ల కలిగే నష్టాలను ప్రతి ఒకరికి తెలియచేయవలసిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. విద్యార్థులను చైతన్య పరచడానికి పిలవగానే వచ్చిన ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నిరంతరం విద్యార్థుల సమస్యలను పరిష్కరించడం కోసం పోరాటం అభినందనీయమని, సామాజిక సమస్యల పైన విద్యార్థుల అవగాహన కొరకు ఇట్లాంటి సెమినార్లు నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్ మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ నిర్మూలనలో ముందు ఉండాలని దానికోసం విద్యార్థులు చెడు మార్గంలో వెళ్లకుండా దానిని నివారించడానికి ప్రత్యేకంగా చైతన్యవంతులై అందరికి తెలియజేయాలని కోరారు, డ్రగ్స్ మాదకద్రవ్యాల వల్ల అనేకమంది అనారోగ్యానికి గురవుతున్నారని చెప్పారు. విద్యార్థులు డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు గన్నారపు రాకేష్ , విద్యార్థులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులకు క్యాష్ రివార్డు..



ఖమ్మం ప్రతినిది, (భారత శక్తి ) ఆగస్టు 05:ఉత్సాహంతో పనిచేసే పోలీస్ సిబ్బందిని మరింత ప్రోత్సహిస్తామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.ఇటీవల జిల్లాలో గంజాయి వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాల నియంత్రణలో కష్టపడి పనిచేసిన టాస్క్ ఫోర్స్ పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ఎస్ కె. ఖాసీంఅలీ, కానిస్టేబుల్ వి.గోపి, యం.సతీష్ లను పోలీస్ కమిషనర్ అభినందించి, క్యాష్ రివార్డు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... 33 గంజాయి కేసుల్లో 120 మంది నిందుతులను అరెస్ట్ చేయడంలో,192 కేజీల గంజాయి పట్టుకోవడంలో ఈ సిబ్బంది కీలకంగా వ్యవహరించారని తెలిపారు.ఇదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ.. సమాజ రక్షణ కోసం అంకితభావంతో భాధ్యతలు నిర్వహిస్తూ మెరుగైన సేవలు అందించాలని తెలిపారు.కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ, ఇన్స్పెక్టర్ ఉదయ్ కుమార్, ఎస్సై సురేష్ పాల్గొన్నారు.

# ముఖ గుర్తింపు హాజరు నమోదు శాతం పెంచాలి






కరీంనగర్ ప్రతినిధి, ఆగస్టు 5 (భారత శక్తి):జిల్లాలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్స్ ప్రిన్సిపాళ్లు, మండల విద్యాధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలు మోడల్ స్కూళ్లలో ముఖ గుర్తింపుతోపాటు విద్యార్థుల హాజరు 85 శాతానికి తగ్గకుండా ఉండాలని, క్రమం తప్పకుండా బడికి వచ్చేలా చూడాలని అన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశంలో విద్యార్థుల హాజరు శాతాన్ని తెలియజేయాలని, రోజు పిల్లల్ని పంపించే విధంగా కౌన్సిలింగ్ నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్లో కల్పించిన అన్ని సౌకర్యాలు వినియోగంలో ఉండాలని, నిరుపయోగంగా ఉంచితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కేజీబీవీ, మోడల్ స్కూళ్ల హాస్టళ్లలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయాలని ఆదేశించారు. హరిత విద్యాలయ రిజిస్ట్రేషన్లలో జిల్లా ప్రథమ స్థానంలో నిలవాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కామన్ డైట్ మెనూలో కారం, నూనె మసాలా వంటి వాటిని నిర్ణీత మోతాదుకు మించి వాడొద్దని అన్నారు. మండల విద్యాధికారులు జిల్లాలోని పాఠశాలలు, మోడల్ స్కూళ్లు, కేజీబీవీలను తరచూ సందర్శిస్తూ అల్పాహారం, మధ్యాహ్న భోజనం అమలు తీరును, నాణ్యతను పరిశీలించాలని ఆదేశించారు. పాఠశాలల్లో గదులను ఖాళీగా ఉంచరాదని, రీడింగ్, డైనింగ్, లైబ్రరీ తదితర అవసరాల కోసం వినియోగించుకోవాలని అన్నారు. గదులు, కల్పించిన సౌకర్యాలు నిరుపయోగంగా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ప్రాథమిక పాఠశాల స్థాయి విద్యలో చదవడం, రాయడం, బేస్ లైన్ ఫలితాల నమోదు వంటి ఆన్లైన్ అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా విద్యాధికారి చైతన్య జైనీ, విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్, ఆంజనేయులు, జిల్లా బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి పాల్గొన్నారు.

# అంజన్న ఆలయ అభివృద్ధి పనులు మొదలు పెట్టాలి- కలెక్టర్



వేములవాడ, ఆగస్టు 05 (భారత శక్తి) : అంజన్న ఆలయంలో అభివృద్ధి పనులు మొదలు పెట్టాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ మండలం అగ్రహారంలోని హనుమాన్ ఆలయం వద్ద రూ.31 లక్షలతో ఆర్చి,ప్రాకారం సాలహారంతో కలిసి,కమాన్ నిర్మాణానికి ఇటీవల శంకుస్థాపన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మంగళవారం ఆలయం వద్ద పరిశీలించి ఆలయ ఈవో శ్రీనివాస్ కు, అధికారులకు పలు సూచనలు చేశారు. సిరిసిల్ల - కరీంనగర్ ప్రధాన రహదారి మధ్య నుంచి 50 ఫీట్ల దూరం నుంచి ఆర్చి, ప్రాకారం సాలహారంతో కలిసి, కమాన్ నిర్మాణ పనులు ప్రారంభించాలని ఆదేశించారు.టెండర్ ప్రక్రియ ఇటీవల పూర్తి అయిందని వెల్లడించారు.

# మోడి గిఫ్ట్ పదవ తరగతి విద్యార్థులకు సైకిల్ ల పంపిణీ

చొప్పదండి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు,కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకల సందర్భంగా ప్రకటించిన సైకిళ్ల పంపిణీ (మోడీ గిఫ్ట్) కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 220 మంది పదవ తరగతి విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేయడం చాలా శుభ పరిమాణమమని గంగాధర మండల బీజేపీ అధ్యక్షులు పంజాల ప్రశాంత్ గౌడ్ అన్నారు

# వీడిన హత్య కేసు మిస్టరీ..





కరీంనగర్ ప్రతినిధి, ఆగస్టు 5 (భారత శక్తి):నగర శివారులోని బొమ్మకల్ ఫ్లైఓవర్ ప్రాంతంలోగల రైల్వే ట్రాక్ పక్కన జరిగిన హత్య కేసు మిస్టరీని కరీంనగర్ రూరల్ పోలీసులు ఛేదించారు. ఈ హత్యకు వివాహేతర సంబంధమే కారణమని దర్యాప్తులో తేలింది. ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు కరీంనగర్ సీపీ గౌస్ అలం తెలిపారు...మంగళవారం నగరంలోని పోలీస్ హెడ్ క్వార్టర్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఘటన వివరాలను తెలియజేశారు. గత నెల జులై 29న సుభాష్ నగర్ కు చెందిన ఐలవేణి సంపత్ (45) రైల్వే ట్రాక్ పక్కన అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. గ్రంథాలయంలో స్వీపర్‌గా పనిచేసిన సంపత్, తన కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా మృతుడి భార్య ఐలవేణి రమాదేవి (38)పై అనుమానం రావడంతో ఆమెను అదుపులోకి తీసుకుని ఆ దిశగా విచారించారని చెప్పారు.

వెల్లడైన సంచలన విషయాలు-

రమాదేవికి కిసాన్ నగర్ కు చెందిన కర్రె రాజయ్య (50) తో వివాహేతర సంబంధం ఉంది. భర్త సంపత్ మద్యానికి బానిస కావడంతో తరచూ రమాదేవిని కొట్టేవాడు. దీంతో విసిగిపోయిన రమాదేవి, రాజయ్య, తన దూరపు బంధువైన కీసరి శ్రీనివాస్ (35) (ఖాదర్ గూడెం) లతో కలిసి సంపత్‌ను హత్య చేయాలని ప్లాన్ వేసింది. ప్లాన్ ప్రకారం, రాజయ్య, శ్రీనివాస్ కలిసి సంపత్‌ను బొమ్మకల్ ఫ్లైఓవర్ వద్దకు రమ్మని చెప్పి, అక్కడ మద్యం తాగారని తెలిపారు. సంపత్ పూర్తిగా మత్తులోకి వెళ్లిన తర్వాత, రమాదేవి ఫోన్ చేసి అతడిని చంపమని వారికి ఫోన్ ద్వారా చెప్పడంతో ఆ మేరకు రాజయ్య, శ్రీనివాస్ తమ వెంట తెచ్చుకున్న గడ్డి మందు (హెర్బిసైడ్)ను సంపత్ చెవిలో పోసి హత్య చేశారని రమాదేవి పోలీసు విచారణలో వెల్లడించిందనీ చెప్పారు. సంపత్ చనిపోయాడని నిర్ధారించుకుని అక్కడి నుంచి వెళ్లిపోయారని,ఆ తర్వాత, రమాదేవి, రాజయ్య, శ్రీనివాస్ ముగ్గురూ కలిసి సంపత్ కోసం వెతుకుతున్నట్లు నటించారనీ చివరికి సంపత్ మృతదేహం ఉన్న ప్రాంతాన్ని చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసుల విచారణలో నిందితులు తమ నేరాన్ని అంగీకరించారని తెలియజేశారు. అరెస్ట్ అయిన నిందితులు నగరంలోని కిషన్ నగర్ కు చెందిన కర్రె రాజయ్య (50) అలియాస్ రాజు అలియాస్ రాజన్న, ఖాదర్ గూడెం కు చెందిన కీసరి శ్రీనివాస్ (35), బుట్టిరాజారాం కాలానికి చెందిన మృతుడి భార్య ఐలవేణి రమాదేవి (38)లు ఉన్నారు. ఈ హత్యకు ఉపయోగించిన రెండు మోటార్ సైకిళ్లు, మూడు సెల్ ఫోన్లను, మద్యం బాటిళ్లు , గడ్డి మందు (హెర్బిసైడ్) డబ్బాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. హత్య కేసును చాకచక్యంగా వ్యవహరించి మిస్టరీని చేధించిన కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి, ఎస్సై లు తాండ్ర నరేష్, లక్ష్మా రెడ్డి, పోలీసుల బృందాన్ని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ప్రత్యేకంగా అభినందించారు.

# ఎవరికి ఓటు వేస్తావని అడగకుండానే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం.. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి






ఖమ్మం ప్రతినిధి, (భారత శక్తి )ఆగష్టు 05:తిరుమలాయపాలెం మండలంలో వలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేదల సంక్షేమంపై ప్రభుత్వ వాగ్దానాలను పునరుద్ఘాటించారు.

గ్రామంలోని రెండు చోట్ల రూ.3.30 కోట్ల విలువైన పీఆర్ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి, అనంతరం రైతు వేదిక వద్ద నూతన రేషన్ కార్డులు, కళ్యాణలక్ష్మి, సీఎంఆర్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాం.

ఇంకా మూడు విడతల్లో మరిన్ని ఇళ్లు ఇవ్వబోతున్నాం. ఎవరి రాజకీయ అభిప్రాయం ఎలా ఉన్నా, ఎవరికి ఓటు వేస్తారో అడగకుండానే ఇళ్లు ఇస్తాం అని స్పష్టం చేశారు.రాష్ట్రంలో 15 కొత్త ఐటీఐ కాలేజీలలో ఒకటి తిరుమలాయపాలెంకు కేటాయించామని, 30 పడకల ఆసుపత్రిని 26 కోట్ల రూపాయలతో 50 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేస్తున్నామని తెలిపారు. తిరుమలాయపాలెం మండల అభివృద్ధికి ఇప్పటివరకు రూ.77.50 కోట్లు కేటాయించినట్టు వెల్లడించారు.ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, సన్నబియ్యం పంపిణీ కొనసాగుతున్నాయని గుర్తు చేశారు.

ధరణి పేదలకు శాపంగా మారింది. దానిని బంగాళాఖాతంలో పడేసి, భూ భారతి వ్యవస్థను తెచ్చాం. రెండు సార్లు మాయమాటలతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్‌ను ప్రజలు మూడోసారి చెంపచెల్లుమనిపించారు అని మంత్రి విమర్శించారు.ఎన్నికల ముందు కేసీఆర్ దోచుకున్నారని మేము చెప్పాం. 15 నెలల విచారణ తర్వాత జస్టిస్ పీసీ ఘోష్ 665 పేజీల తీర్పు ఇచ్చారు. కాళేశ్వరం అవకతవకలు అందులో రుజువయ్యాయి.

అక్రమంగా దోచుకున్న డబ్బులు మళ్లీ ఖర్చు పెట్టడానికి మీ దగ్గరకు వస్తారు. ఆ డబ్బు తీసుకుని బీఆర్ఎస్‌కు రెండు చెంపలు చెళ్లుమనిపించాలి అని పిలుపునిచ్చారు.రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు అందజేస్తామని, ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరూ అభద్రతకు గురికావద్దని భరోసా ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో ప్రజల దీవెనలు ఇందిరమ్మ ప్రభుత్వానికి లభించాలని కోరుతూ తన ప్రసంగాన్ని ముగించారు.

# 17 వేల కోట్ల భారం వేసారు

## జగన్ కు వారసుడు చంద్రబాబు :వైఎస్ షర్మిలా రెడ్డి

విజయవాడ

విద్యుత్ సర్దుబాటు పేరుతో ప్రజల మీద కూటమి ప్రభుత్వం విధిస్తున్నది సర్దుపోటు. పెంచేది లేదంటూనే జనాలకు బాబు గారు పెడుతున్నవి షాకుల మీద షాకులని ఏపీసీసీ ఛీఫ్ షర్మిలా రెడ్డి మండిపడ్డారు. అవి ట్రూ అప్ ఛార్జీలు కాదు..సామాన్యుడిని నడ్డి విరిచే ఛార్జీలు. రాష్ట్ర ప్రజానీకాన్ని పీల్చి పిప్పి చేసే ఛార్జీలు. జనం నెత్తిన మీరు పెడుతున్నది గుదిబండ. ఇప్పటికే రూ.17 వేల కోట్ల భారాన్ని మోపారు. ఇది చాలదన్నట్లు మరో రూ.12 వేల కోట్ల మేర అధిక భారాన్ని మోపాలని చూడటం దుర్మార్గమని న్నారు. ట్రూ అప్ చార్జీల వసూళ్లపై విద్యుత్ నియంత్రణ మండలి ప్రజా అభిప్రాయం సేకరిస్తుంటే.. కూటమి ప్రభుత్వం మౌనం వహించడం సిగ్గుచేటు. కరెంటు ఛార్జీల వీర బాదుడులో జగన్ కి చంద్రబాబు వారసుడు. కూటమిని గెలిపిస్తే ఒక్క రూపాయి పెంపు ఉండదన్నారు. అవసరమైతే ఛార్జీల్లో 30 శాతం తగ్గిస్తామని గొప్పలు చెప్పారు. తీరా పవర్ దక్కాక 14 నెలల్లోనే రూ.30 వేల కోట్ల సర్దుబాటు భారాన్ని జనం నెత్తిన పెడుతున్నారు. హామీలను మరిచి ఓటేసిన పాపానికి పేదోడి ఇళ్లను గుళ్ళ చేస్తున్నారు. ట్రూ అప్ తప్పు మీది కాదు సరే.. అలాగని గత వైకాపా తప్పిదాలను ప్రజల నెత్తిన రుద్దుతారా ? వైకాపా పెట్టిన భారాన్ని జనాల దగ్గర ముక్కు పిండి వసూలు చేస్తారా ? గత పాలకుల తప్పులను సరిదిద్దడం అంటే జనాలను బాదడమా ? ఏనాడో వాడిన కరెంటుకు ఇప్పుడు అదనపు ఛార్జీలు వేయడం ఏంటి ? ట్రూ అప్ పేరుతో ఎన్నాళ్లు ఈ దోపిడని ప్రశ్నించారు.

విద్యుత్ ఛార్జీల విషయంలో ప్రజలకు చంద్రబాబు చేసింది నమ్మక ద్రోహం. కూటమి ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. రూ.12 వేల కోట్ల సర్దుబాటు భారాన్ని ప్రజలపై పడకుండా చూడండని అన్నారు. ఆ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలి. వెంటనే చంద్రబాబు ఏపీ ఈఆర్సీకి లేఖ రాయాలి. గతంలో విధించిన రూ.17 వేల కోట్ల భారాన్ని సైతం వెనక్కి తీసుకోవాలి. గత ప్రభుత్వం తప్పు చేసినా.. ప్రజా కోర్టులో పడే శిక్ష మీకే అన్న సంగతి చంద్రబాబు గుర్తు పెట్టుకోవాలని అన్నారు.

# యంగ్ ఇండియా స్కూళ్లతో కొత్త విద్యా యుగానికి నాంది..





ఖమ్మం ప్రతినిధి, (భారత శక్తి ) ఆగష్టు 05:ఏదులాపురం మున్సిపాలిటీ : ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో మంగళవారం పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ, 1వ, 59వ, 60వ డివిజన్లకు చెందిన 8వ తరగతి బాలికలకు ఈ సైకిళ్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ...

పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఇప్పటికే 8, 9, 10వ తరగతి విద్యార్థులకు పీఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా సైకిళ్లు ఇచ్చాం. వచ్చే ఏడాది నుంచి జూనియర్ కాలేజీ విద్యార్థులకు కూడా సైకిళ్లు అందజేయనున్నాం అని హామీ ఇచ్చారు.గతంలో విద్యలో వెనుకబడిన ఈ ప్రాంతానికి ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లోనే రూ. 470 కోట్లను విద్యాభివృద్ధికి కేటాయించామని తెలిపారు. జేఎన్‌టీయూ ఏర్పాటు కోసం 208 కోట్లు, పాలేరు నియోజకవర్గంలో ఐటీఐ కాలేజీ మంజూరు చేయించామని చెప్పారు.గత ప్రభుత్వం నిర్మించిన రెసిడెన్షియల్ స్కూళ్లు కోళ్లఫారాలు, రైస్ మిల్లుల్లో మారిపోయాయని విమర్శించారు. కానీ ఇందిరమ్మ ప్రభుత్వంలో అందరూ ఒకే వేదికపై చదువుకునేలా యంగ్ ఇండియా స్కూళు నిర్మిస్తున్నాం. స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ కూడా ప్రారంభించాం అని పేర్కొన్నారు.బీ ఆర్ ఎస్ నిర్వాకం వల్లే విద్యార్థులు ఈ దుస్థితికి చేరుకున్నారు. కాబట్టి ఈ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు మీకు లేదు అంటూ గత ప్రభుత్వ పెద్దలపై విమర్శలు గుప్పించారు.ఎన్ని ఇబ్బందులు వచ్చినా పిల్లలను మణిరత్నాలుగా తీర్చిదిద్దుతాం. తల్లిదండ్రులు కష్టపడి పాఠశాలకు పంపిస్తున్నారు. ఆ కోరిక నెరవేర్చే బాధ్యత మీది. విద్యార్థుల కోసం ఏదైనా కావాలన్నా నేను సాయం చేస్తా అని భరోసా ఇచ్చారు.

# జుక్కల్ మండల కేంద్రంలోని లక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు అధ్యక్షతన నూతన రేషన్ కార్డుల పంపిణి..







కామారెడ్డి,(భారత శక్తి ప్రతినిధి) ఆగస్టు 05: జుక్కల్ మండల కేంద్రంలోని లక్ష్మి ఫంక్షన్ హాల్ లో సోమవారం ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు అధ్యక్షతన నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంఘ్వాన్ హాజరయ్యారు. జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావుతో కలిసి 925 నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ అని, కొత్త రేషన్ కార్డుల కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న ఈ రేషన్ కార్డుల వలన సన్న బియ్యంను పొందడమే కాకుండా ప్రభుత్వం అందించే ఏ సంక్షేమ పథకానికైనా ఈ రేషన్ కార్డులు ఎంతో ఉపయోగపడుతాయని అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జుక్కల్ నియోజకవర్గానికి మొదటి విడతలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజురు అయ్యాయని అన్నారు. కామారెడ్డి జిల్లాలోనే మొట్టమొదటి 35 ఇందిరమ్మ ఇండ్లు జుక్కల్ మండలంలోని బంగారు పల్లి గ్రామంలో ఇండ్లు పూర్తి చేశారని ఆయన తెలిపారు. ఇది కేవలం రేవంత్ రెడ్డి పాలనలో సాధ్యమైందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, హౌసింగ్ పీడీ, తహసీల్దార్ మారుతీ, ఎంపీడీఓ శ్రీనివాస్, మద్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అయిల్వార్ సౌజన్య రమేష్, సొసైటీ చైర్మన్, నాయకులు కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోరాట వీరుల రక్తంతో ఏర్పడిన ఎర్రజెండా:






ములుగు జిల్లా ప్రతినిధి, ఆగస్టు 5 (భారత శక్తి ): ములుగు జిల్లా కేంద్రంలోని డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం నిర్వహించిన జిల్లా తృతీయ మహాసభ ను పురస్కరించుకొని, ఎర్ర జెండా పుట్టిందే పేదల కోసం, పోరాట వీరుల రక్తంతో ఏర్పడిందే ఎర్రజెండా అని తెలంగాణ రాష్ట్ర సిపిఐ పార్టీ ప్రధాన కార్యదర్శి, కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. జిల్లా కేంద్రం లోని ఏరియా హాస్పిటల్ నుండి డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ వరకు సిపిఐ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున ర్యాలీగా బయలుదేరి మహాసభ ప్రాంగణానికి చేరుకున్నారు. ములుగు జిల్లా సిపిఐ పార్టీ నాయకులు జంపాల రవీందర్, జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన సిపిఐ ములుగు జిల్లా తృతీయ మహాసభకు ముఖ్య అతిథులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివరావు, రాష్ట్ర సలహాదారులు తక్కలపెల్లి శ్రీనివాసరావు హాజరై మాట్లాడారు. భారతదేశంలోని మొట్టమొదటిగా ఏర్పడిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అలాగే ఎర్రజెండా పుట్టిందే బడుగు బలహీన వర్గాల కోసం భారత కమ్యూనిస్టు పార్టీ పోరాటం చేస్తుందని, పోరాటాల వీరుల రక్తంతో ఏర్పడిన ఎర్రజెండా అని అందరికీ తెలిసిన విషయమే అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. ములుగు జిల్లా వెనుకబడిన ప్రాంతం ఎన్ని ప్రభుత్వాలు మారిన ఎలాంటి అభివృద్ధి మాత్రం జరగలేదన్నారు. ఇప్పటివరకు కూడా పేద కుటుంబాలకు ఎలాంటి న్యాయం జరగలేదని, ప్రభుత్వాలు మారుతున్న పేదరికం మారలేదని ములుగు జిల్లాలో అభివృద్ధి లేక జిల్లా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. బడా పారిశ్రామిక వ్యక్తులు బ్యాంకులలో నుంచి వందలాది కోట్లు అప్పు తీసుకొని కట్టకుండా విదేశాల్లో తల దాచుకున్నారని ఆరోపించారు. ఇలా జరిగినప్పటికీ నరేంద్ర మోడీకొమ్ముకాస్తున్నారని ఆరోపించారు. బిజెపి రాజకీయాలు చేస్తూ అంబానీ అతని ఆస్తులు పెంచడానికి మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నారని, దేశంలో బిజెపి కొంత మంది ఆస్తులు పెంచడానికి పనిచేస్తుందని ఆరోపించారు. దేశంలో కమ్యూనిస్టు లు, ముస్లింలు, క్రిస్టియన్ లు ఉండకూడదనేది బిజెపి సిద్ధాంతామని హిందూ మతం పేరుతో చెప్పి ఓట్లు దండుకునే అధికారం ఎవరిచ్చారని ప్రశ్నించారు. ఇలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజలను ఇబ్బంది పెడుతూ రాజకీయ పబ్బ%శీ% కడుపుకుంటున్నారని ఎద్దేవ చేశారు. సిపిఐ పార్టీ డిసెంబర్ 26 వరకు వంద సంవత్సరాలు పూర్తి చేసుకోనుందని, డిసెంబర్ 26న దేశంలో ఉన్న భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులందరూ పెద్ద ఎత్తున జరిగే సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చి ములుగు జిల్లాలో అభివృద్ధి పనులు చేసి పేద కుటుంబాలను ఆదుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి తోట మల్లికార్జున రావు, సహాయ కార్యదర్శి జంపాల రవీందర్, సీనియర్ నాయకుడు ప్రసాద్, ఆ పార్టీ నాయకులు ఎండి అహ్మద్ పాషా, ఇంజన్ కొమురయ్య, రాజు, నటరాజు, ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో వేములవాడ క్రీడాకారుల ప్రతిభ:



వేములవాడ, ఆగస్ట్ 05 (భారత శక్తి ): సిరిసిల్ల పట్టణంలోని ముస్లిం షాదిఖానలో ఆగస్టు 3వ తేదీన గోజు రోయ్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో వేములవాడ పట్టణానికి చెందిన ఒకినావ స్పోర్ట్స్ అకాడమీ చెందిన 40 మంది క్రీడాకారులు వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచినట్లు జిల్లా ఓకినావ స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఫౌండర్, సీనియర్ మాస్టర్ అబ్దుల్ మన్నాన్ తెలిపారు.అనంతరం క్రీడాకారులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు 20 బంగారు,8 వెండి, 12 కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు. అనంతరం విజేతలను సీనియర్ మాస్టర్లు కె.వసంత్ కుమార్,అక్బర్ ఖాన్, అక్బర్ ఖాన్,జిల్లా కరాటే మాస్టర్లు ఆర్.విజయ్ం,నేరెళ్ల శ్రీధర్ గౌడ్, రామకృష్ణ,కనకయ్య, కనకరాజు లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఒకినావ స్పోర్ట్స్ అకాడమీ జిల్లా కోచ్ లు ఎం. తిరుపతి , కే.రాజశేఖర్,అర్జున్ సింగ్, అప్సర్, పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య అంగన్వాడీని కేంద్రాలను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ అశ్వినీ తానాజీవాకడే..





కరీంనగర్ ప్రతినిధి, ఆగస్టు 5 (భారత శక్తి):ప్రాథమిక ఆరోగ్య, అంగన్వాడీ కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మంగళవారం తనిఖీ చేశారు.కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ డివిజన్ లోని వీణవంక మండలం చల్లూరు గ్రామాల్లోనీ అంగన్వాడీ కేంద్రంలో పిల్లల హాజరు నమోదు పరిశీలించి బరువు తక్కువ ఉన్న పిల్లల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారికి అదనపు రేషన్ ఇవ్వాలని సూచించారు. పిల్లలు ఎవరైనా అతిగా బరువు తక్కువగా ఉంటే వారిని గుర్తించి కరీంనగర్ ఎన్ఆర్సి కేంద్రానికి రిఫర్ చేయాలని తెలిపారు. అంగన్వాడీలో ఇచ్చే డైట్ మెనూ అందరికీ కనబడే విధంగా ప్రదర్శించాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్ మందుల నిల్వలను, రిజిస్టర్ లను తనిఖీ చేశారు. ఓపి, ఐపి రిజిస్ట్రేషన్ లను పరిశీలించి అక్కడీ రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే మెడికల్ క్యాంపులు నిర్వహించాలని వైద్యాధికారులను ఆదేశించారు.

ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ:పట్టణ ఆరోగ్య కేంద్రం యొక్క హాజరు పట్టిక, అసంక్రమిత వ్యాధులైన అధిక రక్తపోటు, డయాబెటిస్ రోగుల రికార్డులను తనిఖీ చేసిన జిల్లా వైద్యారోగ్యాధికారి డాక్టర్ వెంకటరమణ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారికి పంపిణీ చేస్తున్న మందుల వివరాలను పరిశీలించారు, పేషంట్లు అందరూ ప్రభుత్వము ఉచితంగా సరపరా చేస్తున్న మందులను సద్వినియోగం చేసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. లేబరేటరీని పరిశీలించి రోగుల రక్త నమూనాలను పరీక్ష నిమిత్తము టీ -హబ్ కి పంపిస్తున్న వివరాల రికార్డులను పరిశీలించారు.ఫార్మసీ స్టోర్స్ లో మందులను పరిశీలించి ఈ సీజన్లో వచ్చే వ్యాధులకు అనుగుణంగా మందుల నిల్వలను ఉంచుకోవాలన్నారు. తయారు చేసుకున్న యాక్షన్ ప్లాన్ ప్రకారము ప్రతి ఇంటింటికి ఫీవర్ సర్వేను చేస్తూ జ్వర పీడితులను గుర్తించి చికిత్స అందించాలన్నారు.

దోమలను పుట్టనివ్వద్దు-కుట్టనివ్వద్దు

ధ్యేయంగా గృహస్తులకు దోమ లార్వా నివారణ చర్యలపైన అందుకు ప్రతి మంగళవారం శుక్రవారం రోజుల్లో డ్రైడే కార్యక్రమాలపై అవగాహన కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఓ ఎంహెచ్ఎన్ డాక్టర్ సన జవేరియా , పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఇమ్రాన్,సూపర్వైజర్ బేగ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎస్ఈలో డాక్టర్ సుధారాణికి పీహెచ్ డీ



సంగారెడ్డి, (భారత శక్తి ప్రతినిధి)ఆగస్టు 5:హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సీఎస్ఈ) విభాగం పరిశోధక విద్యార్థిని సీహెచ్. సుధారాణి డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'సమగ్ర చొరబాటు గుర్తింపు వ్యవస్థ ఫ్రేమ్ వర్క్ కోసం అధునాతన ఆప్టిమైజేషన్ అల్గారిథమ్ లు, మెషిన్ లెర్నింగ్ టెక్నిక్ ల రూపకల్పన'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. కృత్రిమ మేధస్సును ఉపయోగించి నెట్ వర్క్ భద్రతను మెరుగుపరచడంలో గణనీయమైన సహకారాన్ని అందించారు.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ సీఎస్ఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి. యుగంధర్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ సుధారాణి మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్, అడ్వాన్స్ డ్ ఆప్టిమైజేషన్ టెక్నిక్ లను సమగ్రపరచడం ద్వారా అనామలీ-ఆధారిత నెట్ వర్క్ ఇంట్రూషన్ డిటెక్షన్ సిస్టమ్ లను మెరుగుపరచడానికి నూతన పద్ధతులను అభివృద్ధి చేసినట్టు తెలిపారు. ఏఈ-ఎస్వీఎం-గోవా మోడల్: గతంలో తెలియని దాడులను సమర్థవంతంగా గుర్తించడానికి ఆటోఎన్ కోడర్లు, సపోర్ట్ వెక్టర్ మెషీన్లు, గ్రాస్ షాపర్ ఆప్టిమైజేషన్ అల్గారిథమ్ లను కలిపే వినూత్న హైబ్రీడ్ మోడల్.

2. బీఎఫ్వో-ఆర్ఎఫ్ ఆప్టిమైజేషన్ టెక్నిక్: డాస్, ప్రోబ్, యూ2ఆర్, ఆర్2ఎల్ వంటి బహుళ దాడి రకాలను గుర్తించడానికి శక్తివంతమైన ఫీచర్ ఎంపిక, వర్గీకరణ విధానం, మెరుగైన గుర్తింపు ఖచ్చితత్వాన్ని నిర్ధారిస్తుంది.

3. రెగ్యులరైజ్డ్ ఎల్ఎస్ టీఎం వర్గీకరణ: సమర్థవంతమైన, నమ్మదగిన చొరబాటు గుర్తింపు కోసం ఆప్టిమైజ్ చేసిన ఫీచర్ ఎంపిక, హైపర్ పారామీటర్ ట్యూనింగును ఉపయోగించే అధునాతన లోతైన అభ్యాస ఫ్రేమ్ వర్క్. ఆధునిక నెట్ వర్క్ వాతావరణాలకు బలమైన సైబర్ భద్రతా ప్రమాణాలను నిర్ధారిస్తాయని వివరించారు.గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి, అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్. సీతారామయ్య, సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ షేక్ మహబూబ్ బాషా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు డాక్టర్ సుధారాణిని ప్రశంసించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పటాన్చెరు పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్:



సంగారెడ్డి, (భారత శక్తి ప్రతినిధి )ఆగస్టు 5:సంగారెడ్డి జిల్లా పటాన్చెరు పోలీసు స్టేషన్ ను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డుల మెయింటెనెన్స్, అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు, స్టేషన్ రికార్డును తనిఖీ చేశారు. పెండింగ్ కేసులలో నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ ను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. లాంగ్ పెండింగ్ కేసుల చేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని ఇన్వెస్టిగేషన్ లో ఎలాంటి సందేహాలున్న ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని ఎస్.హెచ్.ఓ కు సూచించారు.ఆస్తి సంభందిత నేరాలు జరుగుతున్న ప్రాంతాలను హాట్ స్పాట్ గా గుర్తించి, ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఎస్.హెచ్.ఓ కు సూచనలు చేశారు. సిబ్బంది ప్రతి ఒక్కరు అన్నిరకాల విధులను తెలుసుకొని ఉండాలని, మారుతున్న సమాజానికి అనుగుణంగా, ఎలాంటి విధులనైనా చేయగలిగే విధంగా కంప్యూటర్ పరిజ్ఞానాన్ని/ ఆధునిక సాంకేతికతను అందించుకోవాలని సూచించారు.జిల్లాలో పటాన్ చెర్వు సబ్-డివిజన్ ఏరియాలో అధికంగా సైబర్ నేరాలు జరుగుతున్నాయని, సైబర్ నేరాల నివారణ గురించి ప్రజలలో విధ్యా సంస్థలాల్లో కమ్యూనిటీ పోలీసింగ్ ప్రోగ్రామ్స్ ద్వారా మరియు సోషల్ మీడియా ద్వారా అవగాహన కల్పించాలన్నారు. సులభ మార్గంలో అధిక డబ్బులు సంపాధించాలనే అత్యాశతో యువత ఆన్లైన్ బెట్టింగ్స్ ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ.. సైబర్ మోసగాళ్ళ పన్నిన వలలో చిక్కుతున్నారని, ఈసీ్స మనీ అనేది సైబర్ నేరగాళ్ల పన్నాగం అని గుర్తించాలని యువతకు సూచించారు. నేరాల నియంత్రణ, జరిగిన నేరాలను చేధించడానికి కీలకంగా ఉపయోగపడే సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ.. ధాబాలు, పెట్రోల్ పంపులు, విధ్యా సంస్థలు, షాప్స్ లలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలన్నారు.అనంతరం పోలీసు స్టేషన్ కు వచ్చిన ఫిర్యాది దారులతో స్వయంగా మాట్లాడుతూ.. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పటాన్ చెర్వు పోలీసులు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. పోలీసు శాఖ మరిన్ని మెరుగైన సేవలను అందించడానికి పోలీసు శాఖ పని తీరుపై ప్రజల అభిప్రాయం చాలా అవసరం అని అన్నారు.

## జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంను పకడ్బందీగా నిర్వహించాలి:



రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 05(భారత శక్తి ) : జిల్లాలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం ను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వాహణ పై అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1 నుండి 19 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరికీ, వివిధ అన్ని విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థులకు, జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో ఆగష్టు 11 నాడు అల్బెండజోల్ మాత్రలు అందచేయాలని ఆదేశించారు.జిల్లాలోని ఏ.ఎన్.ఎం.లు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, వర్కర్ల ద్వారా ఆగష్టు 11 రోజున స్కూల్, కాలేజీ, ఇంటింటికి వెళ్లి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికి అల్బెండజోల్ మాత్రలను వంద శాతం వేయాలని, ఒక వేళ ఈ రోజున మిస్ అయిన పిల్లలకు ఆగష్టు 18 నాడు మాప్ అప్ డే నాడు తప్పక అందించాలని అన్నారు.ఈ కార్యక్రమాన్ని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒకరి చొప్పున అంగన్వాడీ సూపర్వైజర్లు, సి.డి.పి.వో. లు, మెప్మా సిబ్బంది పర్యవేక్షణాధికారులుగా విధులు నిర్వహించాలని, అవగాహన ర్యాలీలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు సిబ్బంది అందరూ భాగస్వామ్యులు కావాలని అన్నారు. అనంతరం జిల్లా వైద్యా ఆరోగ్య శాఖాధికారి రజిత మాట్లాడుతూ జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో అల్బెండజోల్ మాత్రలను 19 సంవత్సరాల లోపు పిల్లలందరికి వేయాలని, గ్రామాల్లో పట్టణంలో ముందుగా చాటింపు చేయాలని సూచించారు.ఈ సమావేశం లో డి.ఎం.హెచ్.ఓ. డా. రజిత, వేములవాడ ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. పెంచాలయ్య, జిల్లా విద్యా శాఖ అధికారి వినోద్ కుమార్ డి.డబ్ల్యూ.ఓ, లక్ష్మి రాజం, డిపిఆర్ఓ, వి.శ్రీధర్, డి.పి.ఓ షరీఫ్దీన్ మున్సిపల్ కమిషనర్లు ,ప్రోగ్రామ్ ఆఫీసర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కి వినతి:



ములుగు జిల్లా ప్రతినిధి, ఆగస్టు 5 (భారత శక్తి): ఎన్ని ప్రభుత్వాలు మారినప్పటికీ ఇప్పటివరకు జర్నలిస్టులకు న్యాయం జరగడం లేదని, జర్నలిస్టులు కష్టాలనుఅనుభవిస్తూ జర్నలిస్టు వృత్తిని కొనసాగిస్తున్నారు. పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు తెలంగాణ ప్రభుత్వం నుండి ఇప్పించాలని కలం కార్మికులు ములుగు జిల్లా ప్రెస్ క్లబ్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం సిపిఐ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను అసెంబ్లీలో చర్చించాలని, ఆయనను కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సాంబశివరావు జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు వచ్చే విధంగా అసెంబ్లీలో ప్రభుత్వంతో కొట్లాడుతానని, కలం కార్మికులతో పాటు అన్ని విధాలా కార్మికులకు మా పార్టీ అండగా ఉంటుందని తెలిపా. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఆలుగొండ రమేష్, చల్లగురుగుల రాజు, ఎనగందుల కొమురయ్య, చుంచు రమేష్, మహేందర్, మధుకర్, నూతి వెంకటేశ్వర్లు, వివిధ మండలాల జర్నలిస్టులు పాల్గొన్నారు.

## అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న మంత్రి శ్రీధర్ బాబు

మంథని అభివృద్దే ధ్యేయంగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పనిచేస్తున్నారని ముత్తారం మాజీ జెడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు పేర్కొన్నారు. మంగళవారం ముత్తారం మండలంలోని మారుమూల గ్రామమైన శాత్రాజుపల్లిలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మరియు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శీను బాబు ల చిత్రపటానికిముత్తారం మాజీ జెడ్పిటిసి నాగినేని జగన్ మోహన్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్తారం మండల కేంద్రంలోని చౌరస్తాలో ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. ముత్తారం మాజీ జెడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు మాట్లాడుతూ ముత్తారం మండలంలో మారుమూల గ్రామమైన శత్రాజుపల్లిలో 3కోట్ల 40 లక్షల విలువైన విద్యుత్ ఉప కేంద్రంను మరియు 8 కోట్ల వ్యయంతో తారు రోడ్డు కోసం నిధులను మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు కేటాయించారని తెలియజేశారు. ఓట్ల కోసం రాజకీయం చేసే వ్యక్తిత్వం మంత్రి శ్రీధర్ బాబు ది కాదని, కేవలం అభివృద్ధి మాత్రమే చేసి చూపించే వ్యక్తిత్వం అయినదని అన్నారు.గత పాలకులు ఐదు గ్రామాల ప్రజలను విస్మరించి శాత్రాజ్ పల్లి గ్రామ అభివృద్ధి చెందకుండా అడ్డుకున్నారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పలు సమస్యలను శ్రీధర్ బాబు దృష్టికి మేము తీసుకపోవడం ద్వారానే ఈ సబ్ స్టేషన్ మంజూరు చేయించడమే కాకుండా, ఏడు కోట్ల రూపాయలతో సిమెంట్ రోడ్డు కు హామీ ఇచ్చారని అన్నారు. మంథని నుంచి ఓడేడు వరకు రూ. 60 కోట్ల రూపాయలతో రోడ్డు మంజూరు చేయించి, సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయబోతున్నారని, గత 10 ఏండ్లు అధికారంలో ఉన్న పాలకులు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి అర్హులైన కుటుంబానికి రేషన్ కార్డు అందజేసిన ఘనత శ్రీధర్ బాబు దే అని కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు కు, శ్రీను బాబు కు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య,ఏఎంసి డైరెక్టర్ బొల్నేని బుచ్చం రావు, ముత్తారం సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరిరావు, డైరెక్టర్లు అల్గం

# నేడు తెలంగాణ సిద్ధాంతకర్త , ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ జయశంకర్ సార్ 91 వ జయంతి:

హైదరాబాద్,(భారత శక్తి )ఆగస్టు 5: సిద్ధాంత కర్తగా, ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 91 వ జయంతి నేడు...రాష్ట్ర వ్యాప్తంగా ఆయన జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. తెలంగాణ సిద్ధాంత కర్తగా, ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన నిరంతర కృషిని, ఆయన ధృడ సంకల్పాన్ని తెలంగాణ రాష్ట్రం ఎప్పటికీ మరచిపోదు.తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ పాత్ర మరువలేనిది. తెలంగాణ చరిత్రలో ఎప్పటికీ గుర్తిండిపోయే వ్యక్తి జయశంకర్ సార్. ఉద్యమకారుడి నుండి మహోపాధ్యాయుడి దాకా ఆయన తెలంగాణకు దిక్సూచిగా నిలిచారు. తెలంగాణ భావజాల వ్యాప్తికి జీవితాంతం కృషి చేసిన ప్రొఫెసర్ జయశంకర్ సేవలను తెలంగాణ ప్రజలు, భవిష్యత్ తరాలు గుర్తుంచుకునే విధంగా వారి సంకల్ప బలం రాష్ట్ర సాధనకు చేసిన నిర్విరామ కృషి అంచలంచలుగా ఆశయ ఆలోచనలకు పదును పెడుతూ, రాష్ట్ర సాధనకు ఆయువుపట్టు అయినారు. అందరి హృదయాలలో నిలిచారు.విశ్వబ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన కొత్తపల్లి జయశంకర్ వరంగల్ జిల్లా ఆత్మకూరు మండలంలోని అక్కంపేట అనే గ్రామంలో తల్లి మహాలక్ష్మి, తండ్రి లక్ష్మీకాంత్‌రావు అనే పుణ్యదంపతులకు 6 ఆగష్టు1934 జన్మించారు. ఆయనకు ముగ్గురు అన్నదమ్ములు, ముగ్గురు అక్కచెల్లెళ్లు ఉన్నారు. జయశంకర్ తల్లిదండ్రులకు రెండో సంతానం. సొంత కుటుంబాన్ని నిర్మించుకోకుండా తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా మిగిలిపోయాడు.తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీషు భాషల్లో మంచి ప్రావీణ్యం ఉన్న జయశంకర్ తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా జీవించారు. ఆర్థికశాస్త్రంలో పీహెచ్‌డి పట్టా పొంది, ప్రిన్సిపాల్‌గా, రిజిస్ట్రార్‌గా పనిచేసి కాకతీయ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ వరకు ఉన్నత పదవులు పొందారు. 1969 తెలంగాణ ఉద్యమంలోనూ, అంతకు ముందు నాన్ ముల్కీ ఉద్యమంలో, సాంబార్- ఇడ్లీ గోబ్యాక్ ఉద్యమంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఏర్పాటులో కె.చంద్రశేఖరరావుకు సలహాదారుగా, మార్గదర్శిగా వెన్నంటి నిలిచారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై పలు పుస్తకాలు రచించారు.

ఉద్యోగ జీవితం..

బెనారస్,అలీగఢ్ విశ్వవిద్యాలయాల నుండి ఆర్థికశాస్త్రంలో పట్టా అందుకున్న జయశంకర్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ చేశాడు. 1975 నుంచి 1979 వరకు వరంగల్ లోని సీకేఎం కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేశాడు. 1979 నుండి1981 వరకు కాకతీయ విశ్వవిద్యాలయం రిజస్ట్రార్‌గా, 1982 నుంచి 1991 వరకు సీఫెల్ రిజిస్ట్రార్‌గా, 1991 నుంచి 1994 వరకు అదే యూనివర్శిటీకి ఉపకులపతిగా పనిచేశాడు.

అధ్యాపకుడిగా..

అధ్యాపకుడిగా ఆయన ఎంతో మందికి మార్గనిర్దేశం చేశారు. వృత్తిపట్ల నిబద్ధతను, తెలంగాణ ఉద్యమం పట్ల చిత్తశుద్ధిని వారిలో నూరిపోశారు. ఎమర్జెన్సీ కాలంలో ఆయన సీకేఎం కళాశాలకు ప్రిన్సిపల్‌గా పనిచేశారు. సీకేఎం కళాశాల అంటేనే జిల్లాలో విప్లవ విద్యార్థి ఉద్యమానికి కేంద్రంగా అప్పట్లో పేరుండేది. విప్లవ కవి వరవరరావు లాంటి వాళ్ల ఆ కాలేజీలో అధ్యాపకులుగా వ్యవహరించారు. ఎమర్జెన్సీ గడ్డురోజుల్లో ఆయన కళాశాలను నడిపి ఎంతో మంది విద్యార్థుల్ని, అధ్యాపకుల్ని ఆయన నిర్బంధం నుండి కాపాడారు. ఆయన అధ్యాపకుడిగా హన్మకొండలోని మల్టీపర్పస్ స్కూల్లో మొదట తెలుగు బోధించారు. ఒక అధ్యాపకున్ని విద్యార్థులు గుర్తుపెట్టుకోవడం సర్వసాధారణమే కానీ ఒక అధ్యాపకుడే తన విద్యార్థుల్ని గుర్తుపెట్టుకొని పేరుపెట్టి పిలవడం ఒక్క జయశంకర్ సార్ కే సాధ్యం. జయశంకర్ సార్ విద్యార్థుల్లో అనేక మంది దేశవిదేశాల్లో ప్రస్తుతం ప్రముఖ స్థానంలో ఉన్నారు. వీరిలో కేయూ మాజీ ప్రొఫెసర్ ఎన్. లింగమూర్తి, ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ, ప్రొఫెసర్ కే. సీతారామావు తదితరులు అనేక మందికి ఆదర్శ గురువు జయశంకర్ సార్.

తెలంగాణా ఉద్యమంలో..

1969 తెలంగాణా ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నాడు. 1952 లో జయశంకర్ నాన్ ముల్కీ ఉద్యమంలో, సాంబార్, ఇడ్లీ గోబ్యాక్ ఉద్యమంలో పాల్గొన్నాడు. తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల విలీనాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థి నాయకుడిగా ఆయన 1954 లో ఫజల్ అలీ కమిషన్‌కు నివేదిక ఇచ్చాడు. కె.సి.ఆర్‌కు సలహాదారుగా, మార్గదర్శిగా తోడ్పాటు అందించాడు. తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై ఆయన పుస్తకాలు రాసాడు. తెలంగాణలోనే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లో, విదేశాల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత గురించి ప్రసంగాలు చేసాడు. జయశంకర్ తన ఆస్తిని, జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేశాడు. “అబ్ తో ఏక్ హీ ఖ్వాయిష్ హై, వొ తెలంగాణ దేఖ్‌నా ఔర్ మర్‌జానా” ( ఇప్పుడైతే నాకు ఒకే కోరిక మిగిలింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కళ్ళారా చూడాలి, తర్వాత మరణించాలి ) అని అనేవాడు.విదేశాల్లో తెలంగాణ ఉద్యమాన్ని నడిపిన తెలంగాణ ఉద్యమాన్ని గల్లీ నుండి ఢిల్లీదాకా, ఢిల్లీ నుండి అమెరికా దాకా వ్యాప్తి చేయడంలో ఆయన పాత్ర మరువలేనిది. విద్యార్థి దశ నుండే తెలం'గానం'ఆచార్య జయశంకర్ విద్యార్థి దశ నుండే తెలంగాణకు జరుగుతోన్న అన్యాయాల పట్ల, అసమానతల పట్ల తీవ్రంగా పోరాటం చేశారు. 1952 నాన్ ముల్కీ ఉద్యమంలోకి ఉరికి ఆనాటి నుండి సమరశీల పాత్రను పోషించారు. ఎవరూ మాట్లాడటానికి సాహసించని కాలంలోనే 1954 విశాలాంధ్ర ప్రతిపాదనను ఎండగట్టిన ధీశాలి జయశంకర్. విశాలాంధ్ర ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ మొదటి ఎస్సార్సీ కమిషన్ ముందు హాజరై తెలంగాణ వాణిని బలంగా వినిపించిన మేధావి కొత్తపల్లి జయశంకర్. అధ్యాపకునిగా, పరిశోధకుడిగా ఆయన ఏం చేసినా తెలంగాణ కోణంలోనే నిత్యం ఆలోచించి ఆచరించే మహనీయుడు. తెలంగాణ డిమాండ్‌ను 1969 నుండి సునిశితంగా అధ్యయనం చేస్తూ, విశ్లేషిస్తూ ప్రతీరోజూ రచనలు చేసాడు. తెలంగాణలోని ప్రతీపల్లె ఆయన మాటతో



పోరాట గుత్ప అందుకున్నది. ఆయన తిరగని ప్రాంతం అంటూ లేదు. తెలంగాణ విషయంలో ఆయన చెప్పని సత్యం లేదు. జాతీయ, అంతర్జాతీయ వేదికలమీద, విశ్వవిద్యాలయాల పరిశోధనా సంస్థల సభలో, సమావేశాల్లో తెలంగాణ రణ నినాదాన్ని వినిపించిన పోరాట శీలి.ఉస్మానియా విద్యార్థుల గురించి సార్ ఆలోచనలు:- ఉస్మానియా విద్యార్థుల గురించి 'ఉస్మానియాను తలుచుకుంటే తెలంగాణ వాడినైనందుకు గర్వంతో ఛాతి ఉబ్బుతుంది. ఎన్నెన్ని పోరాటాలకు, ఆరాటాలకు అది వేదికైంది. అందరికీ ఉస్మానియా యూనివర్శిటీ అంటే చెట్లు కనిపిస్తాయి. కానీ మొన్నటికి మొన్న తెలంగాణ కోసం అమరులైన అనేక మంది విద్యార్థులు ఆ చెట్ల సాక్షిగా నాకు కళ్లముందే కదుల్తు కనిపిస్తారు... వారు గుర్తుకొస్తే దు:ఖమొస్తది అనేవారు. అయితే నాలుగుకోట్ల తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచే అదృష్టం ఎంతమందికి దక్కుతుంది. వాళ్లకు మరణం లేదు. అదే ఉస్మానియాలో డిసెంబర్ 9 ప్రకటన తర్వాత పిల్లలు జరుపుకున్న సంబరం నా జీవితంలో మర్చిపోలేని గొప్ప జ్ఞాపకం. కానీ వారి భవిష్యత్ కలలతో ఆడుకున్నది ఎవరు? వారి ఆశలతో ఆడుకుని... వారి శవాలపై ప్రమాణం చేసిన రాజకీయనాయకులకు వాళ్ల ఉసురు తగలకుండా పోతుందా' తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర కాంక్ష గురించి మా వనరులు మాకున్నాయి. మా వనరులపై మాకు అధికారం కావాలి. యాచక దశ నుండి శాసక దశకు తెలంగాణ రావాలి! మా తెలంగాణ మాగ్గావాలి అనే వారు.

# మెడకు విద్యుత్ వైర్లు బిగించుకున్న నిరసన తెలిపిన అఖిలపక్షం:ఆదాని ఆస్తుల పెంపు కోసం స్మార్ట్ మీటర్లు, ప్రజల జేబులు లూటీ చేస్తున్న కూటమి ప్రభుత్వం

పోరుమామిళ్ళ, (భారత శక్తి ప్రతినిది) ఆగస్టు 05: పోరుమామిళ్ల పట్టణంలో స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని, అఖిలపక్ష ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ నుండి ర్యాలీ నిర్వహించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డౌన్ డౌన్ అన్న నినాదంతో విద్యుత్ కార్యాలయం వరకు నిరసన తెలియజేసి ఏడి రవిచంద్ర కు వినతి పత్రం జరిగింది,ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఎం మండల కార్యదర్శి భైరవ ప్రసాద్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు అన్వర్ భాష ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ మనోజ్ కుమార్ లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై విద్యుత్ చార్జీలు స్మార్ట్ మీటర్ల రద్దు చేయాలని వారు కోరారు.అలాగే కేంద్రంలో మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం , గతంలో పనిచేసిన వైసిపి ప్రభుత్వం తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచితే, కూటమి ప్రభుత్వం యధావిధిగానే కొనసాగిస్తుందని. గతంలో ప్రతిపక్షంలో



ఉన్నటువంటి టిడిపి బాదుడే బాదుడు కార్యక్రమాన్ని పెట్టి ఎక్కడ స్మార్ట్ మీటర్లు బిగించిన అక్కడికి వెళ్లి పగలగొట్టమని స్వయానా లోకేష్ గారు చెప్పడం జరిగింది. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వంలో పెంచినటువంటి విద్యుత్తు చార్జీలను అలానే సాగిస్తూ పేదలను ఇబ్బంది పెట్టడం ఏ మాత్రం తగదని వారన్నారు. రాష్ట్రంలో విద్యుత్తు చార్జీలు ఎక్కువగా పెంచి పేదలపై భారాన్ని మోపడం తగదని వారు మండిపడ్డారు. ఐదేళ్ల తర్వాత కూడా లోటు వచ్చిందని పేరుతో ట్రూ ఆఫ్ సర్దుబాటు చార్జీలు పేరుతో జనం నుండి వసూలు చేసే విధానాన్ని సంస్కరణలో భాగంగా టిడిపి ప్రభుత్వం గతంలో ప్రవేశపెట్టిందని అక్రమ ఒప్పందాలు అవినీతి చర్యలతో ఖర్చులు పెంచి ప్రజల నుండి ఈ సర్దుబాటు చార్జీలు వసూలు చేయడం అన్యాయం అదనంగా 3000 కోట్లు ట్రూ ఆఫ్ చార్జీలు గత 36 నెలల నుండి వసూలు చేస్తున్నారు ప్రతినెల అదనంగా 40 పైసల ఇంధన సర్దుబాటు చార్జీల బాదుడు సాగుతూనే ఉంది ఈ ఒక్క సంవత్సరంలోనే 2007 కోట్లు అదనపు భారం వేశారని ఒకవైపున మిగులు ఉందని చెబుతూనే అదనపు సర్దుబాటు చార్జీలు వసూలు చేయడం దుర్మార్గమని వ్యాపారులు చిన్న పరిశ్రమలపై విద్యుత్తు సుంకం యూనిట్కు ఆరు పైసల నుండి 100 పైసలు కు వైసిపి ప్రభుత్వం పెంచింది కూటమి ప్రభుత్వం దాన్ని తగ్గించకపోగా చట్ట సవరణ చేసి భారం కొనసాగిస్తున్నదని అదనపు లోడు పేరుతో డెవలప్మెంట్ చార్జీలు వినియోగదారుల డిపాజిట్ల సాకుతో వేల రూపాయలు దొడ్డి దారిన వసూలు చేస్తూనే ఉన్నారు ఈ భారాలు అన్నిటిని కప్పిపుచ్చి ?450 కోట్లు చార్జీలు ట్రూ డౌన్ ద్వారా తగ్గిస్తున్నట్లు నమ్మబలుకుతున్నారు ఆదాయాలు పెరగక కరెంటు బిల్లులు కట్టలేక జనం అవస్థలు పడుతున్నారు అని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కేశవ, సఫా, వీరయ్య, చాంద్ భాషా, గురమ్మ, షాహిదా, జ్యోతి, ఆదెమ్మ, సిపిఎం నాయకులు గౌసియా, శ్రీను, రఫాయల్, రాజు, లోర్దు మేరీ,, వ అధిక సంఖ్యలో మండల నాయకులు ఎమ్మార్పీఎస్, కాంగ్రెస్, ఏఐటీయూసీ, ఇన్సాఫ్, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# బద్వేల్ లో పత్రికా విలేకరుల నిరసన

బద్వేలు రాష్ట్ర వ్యాప్త జర్నలిస్ట్ కోరికల దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో బద్వేల్ లో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఆర్డీవో ఆఫీస్ లోని ఏవో భారతిగారికి వినతిపత్రం సమర్పించారు వర్కింగ్ జర్నలిస్టులకు వెంటనే అక్రిడేషన్ మంజూరు చేయడం సహా పలు సమస్యలను పరిష్కరించాలి.. జర్నలిస్టులకు అక్రిడేషన్లు జారీ జాప్యం చేయడం వల్ల అనేక సదుపాయాలను కోల్పోతున్నారని 2019లో 23 వేల మంది జర్నలిస్టులు అక్రిడేషన్లు తీసుకోగా 2019 నుండి 24 మధ్య అడ్డగోలు నిబంధనలతో 9వేలకు కుదించారని అక్రిడేషన్ల గడువు పదేపదే పొడిగిస్తూ ఉండటం వల్ల జర్నలిస్టులు హెల్త్ కార్డు పొందే అవకాశాన్ని కోల్పోతున్నారని కూటమి ప్రభుత్వం హామీ మేరకు అడ్డగోలు నియమాలను సవరించి అక్రిడేషన్లు మంజూరు చేయాలి.. రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల హెల్త్ కార్డుల లోటుపాట్లను సవరించి ప్రయోజనకరంగా డబ్ల్యూ జి హెచ్ పథకం వర్తింపజేయాలి.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సమాచార శాఖ, ఆరోగ్య హెల్త్ కేర్ ట్రస్ట్ ,జర్నలిస్టు సంఘాలకు త్రైపాక్షిక పర్యవేక్షణ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి.. జర్నలిస్టుల విశ్రాంత జీవితాన్ని గౌరవప్రదంగా గడపడానికి వీలుగా పలు రాష్ట్రాల్లో అమలు చేస్తున్న పథకాన్ని మన రాష్ట్రంలో ప్రారంభించాలి.. జర్నలిస్టులకు 2016లో ప్రవేశపెట్టిన బీమా పథకాన్ని వెంటనే పునః ప్రారంభించాలి.. జర్నలిస్టులకు ఇస్తామన్న ఇళ్ల స్థలాలను ,పట్టాలను వెంటనే మంజూరు చేయాలి.. అక్రిడేషన్ కమిటీలో రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీలను యూనియన్లకు ప్రాధాన్యం ఇవ్వాలి.. తదితర డిమాండ్లతో బద్వేల్ ప్రింటర్ ఎ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఏవో భారతి కి వినతి పత్రాన్ని సమర్పించారు.. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నియోజకవర్గం నాయకులువెంకటేష్ .,సుదర్శన్ రెడ్డి, జానీ, కిషోర్ ,మహ టీవీ వెంకటేష్ ,మోహన్ ,అనీల్ ,రఘు ,హుస్సేన్, ప్రసాద్,ఆర్ టి వి కిషోర్, బిగ్ టీవీరాజు, రవి, ప్రజాశక్తి రాజు,శేఖర , నరసింహ తరులు పాల్గొన్నారు.

# ఆర్గొండ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇంటి నిర్మాణ ప్రగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్:





కామారెడ్డి,(భారత శక్తి ప్రతినిధి) ఆగస్ట 05:మంగళవారం జిల్లా కలెక్టర్ ఆర్గొండ గ్రామంలో పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారు శ్యామవ్వ ఇంటి నిర్మాణ ప్రగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కాగా గ్రామములో 27 ఇందిరమ్మ ఇండ్లు మంజూరి కాగా. 16 ఇండ్లకు మార్కౌట్ ఇవ్వడం జరిగింది. 7 ఇండ్లు బేస్మెంట్ వరకు నిర్మాణం పూర్తయింది,8 మంది లబ్ధిదారులు వివిధ కారణములచే ఇండ్లు నిర్మించుకోవడం లేదని వ్రాత పూర్వకంగా తెలిపారు. అట్టి వారి మంజూరు ఉత్తర్వులు రద్దుకు పిడి, హౌసింగ్ గారికి తెలిపారు. ఆరుగురు లబ్ధిదారులకు %×%.00 లక్ష చొప్పున వారి అకౌంట్ లో జమ కావడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక, మొరంకు ఎలాంటి ప్రాబ్లం లేదని మంజూరి అయిన అన్ని ఇండ్లు ప్రోగ్రెస్ లోనికి తీసుకు వచ్చి తొందరగా పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ, ఏఇ, తాసిల్దార్, ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.ఆర్గొండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి మధ్యాహ్నం భోజనం పరిశీలించి మెనూ ప్రకారం చిన్నారులకు ఆహారం అందించాలని అనంతరం విద్యార్థులతో ముచ్చటించి ఆహారం తీసుకునేటప్పుడు ఖచ్చితంగా చేతులను శుభ్రం చేసుకోవాలని, ప్రతిరోజు న్కూలుకు హాజరుకావాలని సూచించారు.వనమహోత్సవ కార్యక్రమం ద్వారా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి ప్రతి ఒక్క విద్యార్థి తల్లి పేరు మీద మొక్క నాటి ప్రతిరోజు నీళ్లు పోసి సంరక్షించాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డీఈవో రాజు, ఎంఈఓ, తహసిల్దార్, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

# కోర్కెల దినం రోజున జర్నలిస్ట్ ల సమస్యలను తీర్చాలని వినతి పత్రం అందజేత ఎపిజెడబ్ల్యు డిమాండ్:

## రాష్ట్రంలో వర్కింగు జర్నలిస్టులకు అక్రెడిటేషన్లు వెంటనే జారీ చేయడం సహా జర్నలిస్టుల పెండింగు సమస్యల పరిష్కారం కోరుట - గురించి.



పోరుమామిళ్ల,(భారత శక్తి ప్రతినిధి) ఆగస్టు 05: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వర్కింగు జర్నలిస్టులకు కొత్త అక్రెడిటేషన్లు జారీ చేయడంలో అనవసర జాప్యం చేస్తున్నది. అక్రెడిటేషన్ లేక పోవడంతో జర్నలిస్టులు పలు సదుపాయాలను పొందలేకపోతున్నారు. 2019 నాటికి రాష్ట్రంలో 23,000 మంది జర్నలిస్టులకు అక్రెడిటేషన్లు ఉండగా 2019 -2024 మధ్య గత ప్రభుత్వ హయాంలో అడ్డగోలు నిబంధనలతో, అసంబద్ధ నియమాలతో అక్రెడిటేషన్ల సంఖ్యను 9 వేలకు కుదించింది,పాత అక్రెడిటేషన్ల గడువును పదేపదే పొడిగిస్తూ కొత్త అక్రెడిటేషన్లు ఇవ్వకుండా గత ప్రభుత్వం జర్నలిస్టులను తీవ్రంగా వేధించింది. దాంతో అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ లేకపోవడమే కాకుండా వారికి హెల్త్ కార్డ్ పొందే అవకాశాన్ని కూడా కోల్పోయారు.గతప్రభుత్వం అమలు చేసిన అడ్డగోలు నియమాలను సవరించి పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్లు జారీ చేస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చింది. అయితే కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి ఏడాది దాటినా ఇంతవరకూ అక్రెడిటేషన్ నియమాల సవరణకు సంబంధించిన కొత్త జీవో విడుదల కాలేదు. దాంతో గత ప్రభుత్వం నాటి అక్రెడిటేషన్లు మాత్రమే ఇంకా కొనసాగుతున్నాయి. ఈ ఏడాదిలో పాత అక్రెడిటేషన్ల గడువును ఇప్పటికే మూడుసార్లు పొడిగించారు. ప్రస్తుతం కొనసాగుతున్న అక్రెడిటేషన్ల గడువు ఆగస్ట్ 31 వ తేదీకి ముగుస్తున్నది. మరోసారి గడువు పొడిగించకుండా అర్హులైన జర్నలిస్టులు అందరికీ కొత్త అక్రెడిటేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము.రాష్ట్రంలో అమల్లో ఉన్న వర్కింగ్ జర్నలిస్టుల హెల్త్ కార్డ్ పథకంలో ఉన్న లోటుపాట్లను సవరించి దాన్ని మరింత ప్రయోజనకరంగా తీర్చిదిద్దాలని కోరుతున్నాము. %ఔజీనూ% పథకం అమల్లో ఎదురవుతున్న రోజువారీ సమస్యల పరిష్కారానికి సమాచార శాఖ, ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతో ఒక త్రైపాక్షిక పర్యవేక్షక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలనీ, తద్వారా జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.జర్నలిస్టుల సర్వీసును, వయసును, విధినిర్వహణ ద్వారా సమాజానికి చేసిన సేవలను దృష్టిలో ఉంచుకుని, విశ్రాంత జీవితాన్ని గౌరవప్రదంగా గడపడానికి వీలుగా పలు రాష్ట్రాల్లో అమలు చేస్తున్న పాత్రికేయ పింఛను పథకాన్ని మన రాష్ట్రంలో ప్రారంభించాలని కోరుతున్నాము.గౌ.శ్రీ. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో 2016 లో ప్రవేశపెట్టగా, గత ప్రభుత్వం నిలిపి వేసిన ప్రమాద బీమా పథకాన్ని వెంటనే పునః ప్రారంభించాలని కోరుతున్నాము. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామన్న కూటమి ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలని కోరుతున్నాము.వర్కింగు జర్నలిస్టుల పెండింగు సమస్యల పరిష్కారం కోరుతూ %ఝాఖఔజీ% రాష్ట్ర పిలుపు మేరకు 2025 ఆగస్ట్ 5 వ తేదీన చేపట్టిన “రాష్ట్రవ్యాప్త డిమాండ్స్ డే” సందర్భంగా ఈ వినతి పత్రాన్ని మీకు అంద చేస్తున్నాము!

1. పాత అక్రెడిటేషన్ల గడువును ఇక ముందు పొడిగించకుండా, రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ కొత్త అక్రెడిటేషన్లు వెంటనే ఇవ్వాలి.

2. రాష్ట్ర,జిల్లా స్థాయి, అక్రెడిటేషన్ కమిటీలలో జర్నలిస్టుల యూనియన్స్ కు ప్రాతినిధ్యం కల్పించాలి. 3. వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ మరింత ప్రయోజనకరంగా తీర్చిదిద్దాలి. స్కీం అమలులో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి ఒక త్రైపాక్షిక పర్యవేక్షక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి.

4. వర్కింగు జర్నలిస్టుల ప్రమాద బీమా పథకాన్ని తక్షణం పునరుద్ధరించాలి.

5. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామన్న కూటమి ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలి.

6. విశ్రాంత పాత్రికేయులకు ఇతర రాష్ట్రాలలో అమలు చేస్తున్న పాత్రికేయ పింఛను పథకాన్ని మన రాష్ట్రంలో కూడా ప్రారంభించాలి

# ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్.. 'ఉస్తాద్ భగత్‌సింగ్' పవన్ షెడ్యూల్ పూర్తి

: పవన్ కల్యాణ్ హీరోగా హరీశ్ శంకర్ దర్శకత్వంలో రానున్న చిత్రం 'ఉస్తాద్ భగత్‌సింగ్' ఈ సినిమా కోసం అభిమానులు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్నారు. తాజాగా వారికి దర్శకుడు (గుడ్‌న్యూస్ చెప్పారు. ఈ సినిమాలో పవన్‌కు సంబంధించిన షెడ్యూల్ పూర్తయినట్లు తెలుపుతూ ఓ ప్రత్యేక ఫొటో పంచుకున్నారు.

ఇటీవలే 'హరి హర వీరమల్లు'తో పలకరించిన పవన్‌కల్యాణ్ అదే జోష్‌తో ఇప్పుడు 'ఉస్తాద్ భగత్‌సింగ్'ను పూర్తి చేశారు. ఆయన సపోర్ట్ వల్లే ఈ షెడ్యూల్ త్వరగా పూర్తయినట్లు హరీశ్ తెలిపారు. ఈ సందర్భంగా పవన్‌పై ప్రశంసలు కురిపించారు. "మాటిస్తే నిలబెట్టుకోవడం, మాట మీదే నిలబడడం.. మీరు పక్కనుంటే కరెంట్ పాకినట్లే" అంటూ ఆయనతో దిగిన ఫొటోను పంచుకున్నారు. ఈ రోజును తన జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేనని దర్శకుడు తెలిపారు. పవన్ ఎనర్జీ సినిమాకు మరింత పవర్‌ను ఇచ్చిందన్నారు. సపోర్ట్ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం హరీశ్ షేర్ చేసిన ఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇందులో పవన్ సింపుల్ లుక్‌లో కనిపించడంతో



అభిమానులు షేర్ చేస్తున్నారు.

'గబ్బర్‌సింగ్' తర్వాత పవన్‌కల్యాణ్ – హరీశ్‌శంకర్ కాంబోలో రూపొందుతోన్న ఈ చిత్రంపై ప్రేక్షకులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఇందులో పవన్ కల్యాణ్ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. ఆయన సరసన శ్రీలీల రాశీ ఖన్నా నటిస్తున్నారు. దేవీశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం పవన్ 'ఓజీ'లో నటిస్తున్నారు. సుజీత్ దర్శకత్వంలో గ్యాంగ్‌స్టర్ డ్రామాగా ఇది రానుంది.

# బాషా – ఆంటోనీలా.. దేవా – సైమన్

"సినిమా సెట్స్‌కు వెళ్లినప్పుడు బోర్ కొట్టకుండా ఉండాలంటే ఎప్పటికప్పుడు వైవిధ్యభరితమైన పాత్రలు చేయాల"ని అన్నారు నటుడు నాగార్జున. తాను 'కూలీ'లో ప్రతినాయక పాత్ర పోషించడానికి కారణమిదేనని తెలిపారు. రజనీకాంత్ కథానాయకుడిగా నటించిన ఈ 'కూలీ' చిత్రాన్ని లోకేశ్ కనగరాజ్ తెరకెక్కించారు. సన్‌పిక్చర్స్ సంస్థ నిర్మించింది. నాగార్జున, ఆమిర్ ఖాన్, శ్రుతిహాసన్, సత్యరాజ్, ఉపేంద్ర, సౌబిన్ షాహిర్ తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈనెల 14న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ వేడుకని నిర్వహించారు. ఈ సందర్భంగా రజనీకాంత్ ప్రత్యేక వీడియోని తెలుగు ప్రేక్షకులతో పంచుకున్నారు.

ఈ చిత్ర కథ విన్నప్పుడు నాగార్జున పోషించిన సైమన్ పాత్రను తానే చేయాలన్నంత ఆసక్తి కలిగిందన్నారు. ఎందుకంటే ఆ పాత్ర చాలా స్టైలిష్‌గా, శక్తిమంతంగా ఉంటుందని తెలిపారు. "కూలీ' కథ విన్నాక సైమన్ పాత్ర ఎవరు పోషిస్తారా అని ఆసక్తిగా ఎదురు చూశా. దాన్ని నాగార్జున చేస్తున్నారని తెలియగానే ఆశ్చర్యపోయా. తనతో కలిసి 33ఏళ్ల క్రితం ఒక సినిమా చేశా. ఆయన అప్పుడెలా ఉన్నారో.. ఇప్పటికీ అలాగే ఉన్నారు. నాకు జుట్టు కూడా ఊడిపోయింది (నవ్వుతూ). నాగ్‌తో కలిసి థాయ్‌లాండ్‌లో చేసిన 17రోజుల షెడ్యూల్‌ని నా జీవితంలో మర్చిపోలేను. బాషా – ఆంటోని ఎలాగో.. కూలీ దేవా – సైమన్ అలా శక్తిమంతంగా ఉంటుంది" అని రజనీ ఆ వీడియోలో చెప్పారు.



నాగార్జున, శ్రుతిహాసన్

అప్పుడంతా నన్ను వెనక్కి లాగాలనుకున్నారు!

'ఖైదీ' చూశాక లోకేశ్ దర్శకత్వంలో చేయాలని బలంగా అనుకున్నానని.. ఆ కోరికే 'కూలీ'తో అతన్ని నాకు దగ్గర చేసిందని అన్నారు నాగార్జున. "నిన్నే పెళ్లాడతా' చేశాక 'అన్నమయ్య' చేస్తుంటే 'ఇప్పుడిలాంటి ప్రయోగం ఎందుక'ని అందరూ తనని వెనక్కి లాగే ప్రయత్నం చేసినట్లు చెప్పారు. "నా కెరీర్‌లో చాలా ప్రయోగాలు చేశా. చాలా దెబ్బలు తిన్నా. మంచి విజయాలూ అందుకున్నా. రజనీ చెప్పినట్లు ఎప్పుడూ మంచి వాళ్లలాగే నటిస్తే బాగుండదు కదా. లోకేశ్ నన్ను కలిసినప్పుడు 'మీరు విలన్‌గా చేస్తానంటే మీకొక కథ చెప్తా' అన్నప్పుడు చాలా ఆసక్తికరంగా అనిపించింది.

తొలిరోజు షూట్‌లో రజనీని కలిసినప్పుడు ఆయన కాసేపు నన్ను అలాగే చూస్తూ ఉండిపోయారు. 'మీరిలా ఉన్నారని తెలిస్తే మన సినిమాలో నాగ్ వద్దని లోకేశ్‌కు చెప్పేవాణ్ని' అని సరదాగా అన్నార"ని చెప్పారు నాగార్జున. దర్శకుడు లోకేశ్ కనగరాజ్ మాట్లాడుతూ.. సైమన్ పాత్ర కోసం నాగార్జునకు ఏడు నరేషన్స్ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రుతిహాసన్, సత్యరాజ్, దిల్‌రాజు, సురేశ్‌బాబు, సునీల్ నారంగ్, జాన్వీ నారంగ్ తదితరులు పాల్గొన్నారు.

# 'రాంఝనా' క్లైమాక్స్ మార్పుపై ధనుష్ ఆవేదన.. స్పందించిన 'ఇరోస్ ఇంటర్నేషనల్'

'రాంఝనా' సినిమా ఏఐ క్లైమాక్స్ విషయంలో ధనుష్ చేసిన వ్యాఖ్యలపై ఇరోస్ ఇంటర్నేషనల్ సంస్థ స్పందించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో క్లైమాక్స్ మార్పు గురించి తమ ప్రతినిధి.. ధనుష్ టీమ్‌ను నేరుగా సంప్రదించిందని, అయితే విడుదలకు ముందు వారు అభ్యంతరం తెలపలేదని పేర్కొంది.

ధనుష్ హీరోగా ఆనంద్ ఎల్. రాయ్ తెరకెక్కించిన ఈ రొమాంటిక్ డ్రామా మూవీ 2013లో విడుదలై, విజయం అందుకున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రాన్ని డిస్ట్రిబ్యూట్ చేసిన ఇరోస్ ఇంటర్నేషనల్ తమిళ్ వెర్షన్‌ను ఈ నెల 1న రీ రిలీజ్ చేసింది. సాడ్ ఎండింగ్‌ను ఏఐ సాయంతో హ్యాపీ ఎండింగ్‌గా మార్చి రిలీజ్ చేశారు. దీనిపై దర్శకుడు ఆనంద్, ధనుష్ ఆవేదన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఏఐతో




రూపొందించిన క్లైమాక్స్‌తో 'రాంఝనా' సినిమాను రీ-రిలీజ్ చేయడం తనను కలతకు గురిచేసిందన్న ధనుష్.. అది సినిమా ఆత్మనే కోల్పోయేలా చేసిందని పేర్కొన్నారు. సంబంధిత సంస్థ పేరు ప్రస్తావించకుండా.. తాను అభ్యంతరం తెలిపినప్పటికీ సినిమాని విడుదల చేశారని ఆరోపించారు. భవిష్యత్తులో ఇలాంటి పద్ధతులను నివారించేందుకు కఠినమైన నిబంధనలను అమలు చేస్తారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

# అప్పుడే చిత్రసీమ అభివృద్ధి

"మంచి వినోదంతో సాగే థ్రిల్లర్ చిత్రం 'గుర్రం పాపిరెడ్డి'. ఇది నాకెంతో ప్రత్యేకమైన సినిమా" అన్నారు నటుడు బ్రహ్మానందం. నరేశ్ అగస్త్య, ఫరియా అబ్దుల్లా జంటగా నటించిన ఈ చిత్రాన్ని మురళీ మనోహర్ తెరకెక్కించారు. వెను సద్ది, అమర్, జయకాంత్ సంయుక్తంగా నిర్మించారు. బ్రహ్మానందం, యోగిబాబు, ప్రభాస్ శ్రీను తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం హైదరాబాద్‌లో టీజర్‌ని విడుదల చేశారు. ఈ సందర్భంగా బ్రహ్మానందం మాట్లాడుతూ.. "కొత్త వాళ్లు ఇండస్ట్రీకి రావాలి. అప్పుడే చిత్రసీమ మరింత అభివృద్ధి చెందుతుంది. ఈ సినిమాలో జడ్జి పాత్రలో అందర్నీ నవ్వించనున్నాను. యోగిబాబు పాత్ర ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణ" అన్నారు.



యోగిబాబు, బ్రహ్మానందం


"ఇంత మంచి వినోదాత్మక చిత్రంతో నేరుగా తెలుగు ప్రేక్షకుల ముందుకొస్తున్నందుకు ఆనందంగా ఉంద"న్నారు నటుడు యోగిబాబు. హీరో నరేశ్ అగస్త్య మాట్లాడుతూ.. "ఈ చిత్రంలో నా పాత్రతో పాటు ప్రతి ఒక్కరికీ ఎంతో ప్రాధాన్యముంది. నేనిప్పటి వరకు ఇంత విభిన్నమైన పాత్ర పోషించలేద"న్నారు. ఈ కార్యక్రమంలో ఫరియా అబ్దుల్లా, మురళీ మనోహర్, కృష్ణ సౌరభ్, ప్రభాస్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వారమైనా సోషల్ మీడియాకు దూరంగా ఉండండి.. హృతిక్ సలహా

స్క్: సోషల్ మీడియాను ఎంత తక్కువ వినియోగిస్తే అంత ఎక్కువ సమయం మనకు కలిసి వస్తుందని హీరో హృతిక్ రోషన్ చెప్పారు. ప్రస్తుతం 'వార్ 2' (2) ప్రచారంలో బిజీగా ఉన్న ఆయన తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ గతంలో తాను సోషల్ మీడియా నుంచి బ్రేక్ తీసుకోవడంపై స్పందించారు. ఓ వారం పాటు సోషల్ మీడియాకు దూరంగా ఉండేందుకు ప్రయత్నించాలని ప్రజలను కోరారు.

ఇన్‌స్టాను తన ఫోన్‌లో తొలగించాలనే నిర్ణయంపై హృతిక్ మాట్లాడుతూ.. "నిరంతరం ఆన్‌లైన్‌లో ఉండడం వల్ల ఎంత నష్టమో అర్థం చేసుకున్నాను. అందుకే యాప్‌ను కొన్ని రోజులు తొలగించాను. అందరికీ ఇచ్చే సలహా ఒక్కటే.. కనీసం ఒక వారమైనా అన్నిటికీ దూరంగా ఉండడానికి ప్రయత్నించండి. నేను ప్రయత్నించి ఫలితం చూశాను కాబట్టే చెబుతున్నాను. ఎంతో సమయం ఆదా అవుతుంది. ఎన్నో విషయాలు తెలుసుకోవచ్చు" అని చెప్పారు. తాజాగా హృతిక్ తన తల్లి చేసిన డ్యాన్స్ వీడియోను పంచుకున్నారు. 'వార్ 2' 2) లవ్ సాంగ్ హుక్ స్టెప్‌ను ఆమె ప్రాక్టీస్ చేస్తున్నట్లు తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.

ప్రస్తుతం ఈ హీరో 'వార్ 2' ప్రచారంలో బిజీగా ఉన్నారు. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించిన ఈ సినిమా



ఆగస్టు 14న ప్రేక్షకుల ముందుకురానుంది (తాజాగా ఇందులోని 'ఊపిరి ఊయలగా' అనే పాటను విడుదల చేయగా అది ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఈ పాటలో కియారాతో కలిసి డ్యాన్స్ చేయడానికి కష్టపడినట్లు హృతిక్ తెలిపారు. రిహార్సల్స్ చేసినప్పటికీ తాను ఎన్నో టేక్స్ తీసుకున్నట్లు వెల్లడించారు.

# రూమర్స్ వేళ.. పెళ్లి ఫొటోలు డిలీట్ చేసిన హన్సిక

నటి హన్సిక విడాకులు తీసుకోనున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా ఆ వార్తలకు మరింత బలం చేకూరుస్తూ ఆమె తన ఇన్‌స్టాలోని పెళ్లి ఫొటోలను డిలీట్ చేశారు. దీంతో మరోసారి ఈ విషయం చర్చనీయాంశంగా మారింది.

2022 డిసెంబర్‌లో హన్సిక తన ప్రియుడు సోహైల్‌ను వివాహం చేసుకున్నారు. వీరి వివాహాన్ని 'లవ్ షాదీ డ్రామా' అనే పేరుతో డాక్యుమెంటరీ సిరీస్‌గా కూడా విడుదల చేశారు. అయితే కొన్ని రోజులుగా హన్సిక, సోహైల్ విడివిడిగా ఉంటున్నట్లు టాక్ వినిపిస్తోంది. త్వరలోనే విడాకులు తీసుకోనున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ వార్తలను సోహైల్ ఖండించినప్పటికీ హన్సిక (%ఝుఅంఅఝు వీశీఝుఅఅ%) మాత్రం ఇప్పటివరకూ మౌనంగానే ఉన్నారు. తాజాగా ఆమె పెళ్లి ఫొటోలను డిలీట్ చేయడంతో మరోసారి ఇది హాట్ టాపిక్‌గా మారింది.

ఇక సినిమా విషయానికొస్తే.. ఇటీవల 'గార్డియన్'తో పలకరించారు. ప్రస్తుతం 'శ్రీ గాంధారి'గా ప్రేక్షకుల్ని భయపెట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఆర్.కన్నన్ దర్శకత్వం వహించిన ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్



పనుల్లో బిజీగా ఉంది. హన్సిక దీంట్లో హిందూ ట్రస్ట్ కమిటీ హెడ్ ఆఫీసర్‌గా కనిపించనున్నారు. శతాబ్దాల క్రితం ఓ రాజు నిర్మించిన గంధర్వ కోటలోకి ఓ ప్రాజెక్ట్ కోసం ఆఫీసర్‌గా అడుగుపెడుతుంది. మరి ఆ కోట కథేంటి? దాంట్లోని రహస్యాల్ని ఆమె ఎలా బయటపెట్టింది? అన్నది ఇందులో చూపించనున్నారు.

# మరో ప్రేమ కథలో దుల్కర్


కథానాయకుడు దుల్కర్ సల్మాన్ తెలుగులో మరో కొత్త చిత్రానికి శ్రీకారం చుట్టారు. సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ పాన్ ఇండియా సినిమాతో రవి నేలకుదిటి దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఈ సినిమా సోమవారం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి నాని క్లాప్ కొట్టగా.. బుచ్చిబాబు సానా కెమెరా స్విచ్చాన్ చేశారు. గుణ్ణం సందీప్, నాని, రమ్య గుణ్ణం స్క్రిప్ట్ అందించారు. రవి గౌరవ దర్శకత్వం వహించారు. "ఇది బలమైన భావోద్వేగాలతో నిండిన ప్రేమకథతో రూపొందుతున్న సినిమా. సాంకేతికంగా ఉన్నతంగా ఉంటుంది.

# గణేశ మండపాలా.. గల్లీలను మూసేసే అవరోధాలా..?

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్, ఆగష్టు 05 ( భారత శక్తి ) :
గణేష్ నవరాత్రులు వచ్చేశాయి.. అందరిలో జోష్ పెరిగింది.. ఇక ఎక్కడ చూసినా గణేశ మండపాలు, పూజలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసాదాల వితరణ.. ఇలా ఈ నవరాత్రులు వైభవోపేతంగా గడిచిపోతాయి.. ఇది చాలా సంతోషించదగిన విషయమే.. హైందవ ధర్మాన్ని పాటిస్తూ.. హిందూ ధర్మ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావడం ముదావహం.. ప్రతి ఒక్కరిలోనూ ముఖ్యంగా యువతలో భక్తి భావం ఏర్పడటం ఆనందదాయకం.. కానీ ఇలా భక్తిని అడ్డుపెట్టుకుని కొందరు ఆకతాయిలు, కొందరు ముష్కరులు సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం అన్నది క్షంతవ్యం కాదు.. ఇది వాంఛనీయం అసలే కాదు..

భారతదేశంలోని ప్రముఖ పట్టణాల్లో గణేశ నవరాత్రులు అంగరంగ వైభవంగా జరుగుతాయి.. ముంబై, బెంగుళూరు, లాంటి పట్టణాలతో పాటు హైదరాబాద్ మహానగరంలో కొన్ని దశాబ్దాలుగా గణేశ ఉత్సవాలు నిరాటంకంగా జరుగుతున్నాయి.. ముఖ్యంగా ఖైరతాబాద్ గణేషుడు, పాతబస్తీ గణేషుడు, బాలాపూర్ గణేషుడు ఇలా అన్ని నగరంలోని ప్రాంతాల్లో గణేశ ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు.. అలాగే గణేశనిమజ్జనం రోజు.. మండపాల దగ్గర నివేదించిన లడ్డూల వేలంపాట ఒక ప్రత్యేకతను సంతరించుకుంది.. లక్షల్లో పాట పాడి గణేష్ లడ్డూను సొంతం



చేసుకుంటారు.. ఆ లడ్డూను పరమ పవిత్రంగా భావిస్తారు.. అందరికి పంచుతారు.. ఇది శుభదాయకం.. కానీ అసలు సమస్య ఏమిటంటే.. ఉత్సవాలు చేసుకోవద్దని ఎవరూ అభ్యంతరం పెట్టడం లేదు.. కానీ ఉత్సవాల పేరుతో అలజడి సృష్టించడం మాత్రం తగదు.. ఒక బస్తీలో ఒక మండపాన్ని చూసి, మరొక మండప నిర్వాహకులు వారికంటే గొప్పగా ఉండాలని పెద్ద పెద్ద గణేశ విగ్రహాలను నెలకొలుపుతూ ఉంటారు.. రోడ్లకు అడ్డంగా మండపాలను నిర్మిస్తారు.. సాధారణ జనజీవనానికి ఆటంకం కలిగిస్తుంటారు.. ఇదేం పద్ధతి అని ప్రశ్నిస్తే దౌర్జన్యం చేయడానికి కూడా కొందరు వెనుకాడరు.. భగవంతుడు కోరుకునేది ఇది కాదు కదా..? ఇలా చేస్తే పుణ్యం రాకపోగా అంతులేని పాపాన్ని మూటకట్టుకోవలసి వస్తుంది.. ఇది వ్యక్తులకే కాకుండా ఆ వ్యక్తుల కుటుంబాలకు కూడా అరిష్టమే..

ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు పర్యావరణానికి హానీ :
పెద్దలు మేధావులు ఎప్పుడూ చెబుతుంటారు.. పర్యావరణానికి హానీ కలిగించని మట్టి విగ్రహాలు ప్రతిష్టించాలని.. అలాగే ప్రభుత్వం కూడా హెచ్చరిస్తూనే ఉంటుంది.. జీ.హెచ్.ఎం.సి. ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను కూడా సరఫరా చేస్తుంది.. కొన్ని సంస్థలు కూడా మట్టి విగ్రహాలను అందిస్తున్నాయి.. పూర్తిగా ఉచితంగా.. కానీ ఎంతమంది ఈ విగ్రహాలను తీసుకుని ప్రతిష్టిస్తున్నారు..? ఒక్కసారి పునరాలోచన చేసుకోవాలి.. మట్టి విగ్రహాలైతే నిమజ్జనం అనంతరం నీటిలో సులువుగా కరిగిపోతుంది.. ఎలాంటి రసాయనాలు ఉండవు.. అలాగే ఎలాంటి హానీ కరమైన, ప్రమాదకరమైన లోహాలు ఉండవు.. దీంతో పర్యావరణానికి, భక్తులకు కూడా ఏవిధమైన ప్రమాదం సంభవించకుండా ఉంటుంది..

బలవంతపు వసూళ్లకు పాల్పడటం దుర్మార్గం :



విఘ్నేశ్వరుడు ఇంత సంపన్నంగా.. ఇంత గొప్పగా నా విగ్రహాలు ప్రతిష్టించాలని కోరుకోడు.. భక్తులే ఉన్మాదులుగా మారి ఖరీదైన భారీ విగ్రహాలను నెలకొల్పుతుంటారు.. దీనికోసం డబ్బులు కావాలి కదా..? అందుకు చందాల రూపంలో బలవంతపు వసూళ్లకు పాలుపడుతుంటారు.. ఇది గర్హనీయం.. చట్టప్రకారం నేరం కూడా.. కొండలు ఉన్నవాళ్లు వుంటారు కొందరు లేని వాళ్ళు ఉంటారు.. అందరినీ బలవంతం చేయడం సబబు కాదు.. మీ దగ్గర ఉంటే, మీ శక్తి కొలది మట్టి విగ్రహాలను నెలకొల్పి శాంతిగా, భక్తిగా పూజలు చేయండి.. అంతే కానీ ఇలాంటివి చేస్తే గణేష్ మహారాజ్ మిమ్మల్ని క్షమించడు..

హంగు, ఆర్భాటాలు మరో ఎత్తు :
ఇక మండపాల నిర్మాణం విషయానికి వస్తే.. భారీ ఎత్తున హంగులతో నిర్మిస్తున్నారు.. ఒకరికి ఒకరు పోటీ పడుతూ లక్షలు ఖర్చుపెట్టి మండపాలు నిర్మిస్తారు.. దీనితో జనజీవనానికి ఆటంకం కలుగుతుంది.. ట్రాఫిక్ స్థంభించిపోతుంది.. లెక్కలేకుండా విద్యుత్ కాంతులతో దీపాలు ఏర్పాటు చేస్తారు.. పొరబాటున ఏదైనా విద్యుత్ అంతరాయం కలిగి ప్రమాదం సంభవించే అవకాశాలు లేకపోలేదు.. అదే విధంగా శబ్ద కాలుష్యం వెదజల్లే డీజే సౌండ్లు ఒకవైపు.. మండపాల దగ్గర హంగామా చేసే ఆకతాయిలు ఎక్కువైపోతున్నారు.. రాత్రుళ్ళు మండపాల దగ్గర ఉంటే కొంతమంది మండపంలోని లిక్కర్ తీసుకుని అటువైపు వచ్చే వాళ్ళను ఆటపట్టించడం, వారిపై దాడులు చేయడం కూడా చూశాం..

ఇక నిమజ్జనం మరొక ప్రసహనం :
నవరాత్రులు ఒక ఎత్తు అయితే.. నిమజ్జనం ప్రక్రియ మరొక ఎత్తు.. హైదరాబాద్ మహానగరం పూర్తిగా స్తంభించి పోతుంది.. విపరీతమైన ట్రాఫిక్ అంతరాయం కలుగుతుంది.. ఒక్కోసారి, చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధులు ప్రమాదాల బారినపడి చనిపోతుంటారు.. ప్రభుత్వం, పోలీసులు, జీ.హెచ్.ఎం.సి. అధికారులు సిబ్బంది తమ విధులు నిర్వహిస్తున్నా.. కొందరు రౌడీ మూకలను అరికట్టడం కష్టసాధ్యం అవుతోంది.. పైగా మతాల ఘర్షణ ఏర్పడటం.. కులాలకు, మతాలకు అతీతంగా సంబురాలు జరుగుతూ ఉంటాయి.. ఈ ప్రక్రియలో కొందరు ముష్కరులు ప్రవేశించి అలజడులు సృష్టిస్తారు.. దీనిని నివారించడం ఎంతో అవసరం..చివరిగా చెప్పుకునేది ఏమిటంటే.. ఈ గణేశ నవరాత్రులు ఆనందదాయకంగా.. భక్తి పారవశ్యంతో జరుపుకోండి.. ఎవరికీ ఇబ్బందులు కలుగకుండా చిన్న చిన్న చిన్న మండపాలను నిర్మించుకోండి.. ఎలాంటి శబ్ద కాలుష్యం, వాతావన కాలుష్యం లేకుండా జాగ్రత్తలు తీసుకోండి.. ముఖ్యంగా చిన్నసైజు మట్టి విగ్రహాలను మాత్రమే ప్రతిష్టించండి.. ప్రభుత్వానికి, అధికారులకు సహకరించండి.. సంతోషాలు వెల్లి విరిసేలా.. హిందూ ధర్మం పరిఢవిల్లేలా.. మత సామరశ్యం వెల్లివిరిసేలా ఈ గణేశ నవరాత్రులు జరుపుకోవాలని " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ " భక్తాదులను ప్రార్థిస్తోంది.. జై గణేశా.. జై జై గణేశా..

# ధరాలి బాధితుల క్షేమం కోసం ప్రార్థిస్తున్నా: మోదీ

మొదటి పేజీ తరువాయి

న్యూఢిల్లీ: ఉత్తరాఖండ్‌లో మెరుపు వరదలకు ధరాలీ గ్రామం అతలాకుతులం కావడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ధరాలి బాధితుల క్షేమం కోసం ప్రార్థిస్తున్నామని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పుష్కర్ ధామితో మాట్లాడానని, పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటున్నానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణలో సహాయక కార్యక్రమాలు జరుగుతున్నాయని, కేంద్రం అన్నివిధాలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ప్రజలను కాపాండేందుకు కేంద్ర బృందాలు అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నాయని తెలిపారు.

సీఎంతో మాట్లాడిన అమిత్‌షా
కాగా, కేంద్ర మంత్రి అమిత్‌షా ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామితో ఫోనులో మాట్లాడారు. ధరాలిలో తాజా వరదల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధిత ప్రజలను ఆదుకునేందుకు ఏడు రెస్క్యూ టీమ్‌లను పంపుతున్నట్టు తెలిపారు. సమీపంలోని మూడు ఐటీబీపీ టీమ్‌లను ఘటనా స్థలికి పంపామని, నాలుగు ఎన్‌డీఆర్‌ఎఫ్ టీమ్‌లు కూడా బయలుదేరాయని, సాధ్యమైనంత త్వరగా అక్కడకు చేరుకుని సహాయక కార్యక్రమాలు చేపడతాయని అమిత్‌షా తెలిపారు.

ధరాలిలో విలయం
మెరుపు వరదలతో ధరాలీ గ్రామం కొట్టుకుపోయింది. సముద్రం విరుచుకుపడినట్టుగా మేఘాలు వర్షించడంతో నీరు, మట్టి కలిసి భారీ ఎత్తున వరద ధరాలిని కప్పేసింది. గంగోత్రికి వెళ్లే దారిలో ధరాలి గ్రామం ఉండగా, వరదల తాకిడికి పలు ఇళ్లు దెబ్బతిన్నాయి. మరికొన్ని కొట్టుకుపోయాయి. కనీసం నలుగురు మరణించినట్టు అధికారులు చెబుతున్నారు. మరో 50 మందికి పైగా జాడ గల్లంతయినట్టు తెలుస్తోంది. కాగా, సమాచారం తెలియగానే ఉత్తరాఖండ్‌లోని మాట్లి గ్రామంలో నిలిపి ఉంచిన ఐటీబీపీ 12వ బెటాలియన్‌కు చెందిన 16 మంది సభ్యుల బృందం ధరాలి చేరుకుని సహాయక కార్యక్రమాలు ముమ్మరంగా చేపడుతోంది.

# మాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం: మంత్రి శ్రీధర్‌బాబు



మొదటి పేజీ తరువాయి

మేడ్చల్: ఆగష్టు 05 అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని తెలంగాణ ఐటీ, పురపాలక శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. మేడ్చల్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గంలోని ఐదు మండలాల లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, కలెక్టర్ మనుచౌదరితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తమది మాటల ప్రభుత్వం కాదని.. చేతల ప్రభుత్వమని చెప్పారు. పేదవాడు ఆత్మగౌరవంతో బతికేలా రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం అందజేస్తున్నామన్నారు. మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో 40 వేల రేషన్ కార్డులు అందించామని.. మరో 60 వేల దరఖాస్తుల పరిశీలన పూర్తికాగానే అందజేస్తామన్నారు. భారత రాష్ట్ర సమితి హయాంలో 'మీ సేవ' కేంద్రాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగినా రేషన్ కార్డులు ఇవ్వలేదని విమర్శించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలను నెరవేర్చడంలో సఫలీకృతమయ్యామని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు.

# మంత్రి పదవి ఇస్తానంటేనే కాంగ్రెస్‌లోకి వచ్చాను ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

మంత్రి పదవి ఇస్తానంటేనే కాంగ్రెస్‌లోకి వచ్చా అని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కుండబద్దలు కొట్టారు. జూనియర్లకు మంత్రిపదవి ఇచ్చి తనను దూరం పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇవాళ(మంగళవారం) ఆయన మీడియాతో మాట్లాడారు.

మొదటి పేజీ తరువాయి

నల్గొండ :ఆగష్టు 05 కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎక్కడో ఓ చోట కాంగ్రెస్‌లో విభేదాలు బయటపడుతూనే ఉన్నాయి. తాజాగా కాంగ్రెస్ పార్టీలో మరోసారి విభేదాలు రాజుకున్నాయి. కాంగ్రెస్ పార్టీపై మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజల కోసం మరోసారి పదవీ త్యాగానికైనా రెడీ అని బాంబు పేల్చారు.ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇవాళ(మంగళవారం) మీడియాతో మాట్లాడారు. మంత్రి పదవి ఇస్తానంటేనే కాంగ్రెస్‌లోకి వచ్చా అని కుండబద్దలు కొట్టారు. జూనియర్లకు మంత్రిపదవి ఇచ్చి తనను దూరం పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భువనగిరి ఎంపీని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తామని కాంగ్రెస్ పెద్దలు చెప్పారని తెలిపారు. తనకు మంత్రిపదవి ఇస్తారా.. లేదా అనేది కాంగ్రెస్ పార్టీ ఇష్టమని, అందరిలాగా.. పదవుల కోసం కాళ్లు పట్టుకునే నైజం తనది కాదని స్పష్టం చేశారు. ఇకపై తాను ఎంత దూరమైనా వెళ్తానని తేల్చి చెప్పారు. మనసు చంపుకుని బతకడం తన వల్ల కాదని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.

# తెలంగాణలో స్థానికత వ్యవహారంపై సుప్రీంలో

## ముగిసిన విచారణ.. తీర్పు రిజర్వు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణ స్థానికత వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. పదో తరగతి తర్వాత రెండేళ్లు బయట ఉంటే స్థానికత వర్తించదన్న రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులపై పలువురు విద్యార్థులు హైకోర్టును ఆశ్రయించారు. విద్యార్థుల పిటిషన్‌పై విచారించి.. తగిన నిబంధనలు రూపొందించాలని హైకోర్టు తీర్పు ఇచ్చింది. స్థానికత అంటే ఏమిటి? ఎవరు దీని పరిధిలోకి వస్తారు? అందుకు ఉన్న పరిమితులపై మార్గదర్శకాలు జారీ చేయాలని హైకోర్టు తీర్పులో పేర్కొంది. దీంతో హైకోర్టు తీర్పును విద్యార్థులు సుప్రీంలో సవాల్ చేశారు. ఈ పిటిషన్లపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. రెండేళ్లు బయట ప్రాంతంలో చదువుకోవడానికి వెళితే తప్పేంటని విచారణ సందర్భంగా సీజేఐ ప్రశ్నించారు. పదేళ్లు స్థానికంగా ఉండి.. రెండేళ్లు బయటకు వెళితే స్థానికత ఎలా కోల్పోతారని ప్రశ్నించారు. 2014లో నిబంధనలు తీసుకొచ్చారు.. అప్పుడు ఈ రెండు, నాలుగేళ్ల సమయం గురించి అందులో ప్రస్తావించారా అని ధర్మాసనం ప్రశ్నించింది. 2024లో తీసుకొచ్చిన నిబంధనను 2028కి వర్తింపజేస్తే సరిపోతుందని సీజేఐ ధర్మాసనం అభిప్రాయపడింది. స్థానికత నిబంధనల కారణంగా తెలంగాణ విద్యార్థుల హక్కులకు అన్యాయం జరగకూడదని వాదనల సందర్భంగా సీజేఐ అభిప్రాయం వ్యక్తం చేశారు."కోటా, దుబాయ్ లాంటి ప్రాంతాలకు చదువుకోవడానికి వెళ్లిన విద్యార్థులకు స్థానికత వర్తించదంటే ఎలా? ఒక విద్యార్థి తెలంగాణలో పుట్టి పెరిగి.. రెండేళ్లు బయట చదువుకున్నంత మాత్రాన కోటా వర్తించదంటే ఎలా? ప్రతి విద్యార్థి 371డి అధికరణం గురించి తెలుసుకోవాలన్నట్టుగా మీ వాదనలు ఉన్నాయి.

# ఎంపీ వేమిరెడ్డి కుమారుడినని చెప్పి మోసాలు.. కేటుగాడి అరెస్ట్

హైదరాబాద్: ఏపీలోని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కుమారుడినని చెప్పి మోసాలకు పాల్పడుతున్న కేటుగాడిని కేపీహెచ్‌బీ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడిని గుంటూరు జిల్లాకు చెందిన విక్రాంత్‌రెడ్డి అలియాస్ వెంకటేశ్వర్లుగా గుర్తించారు.
పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కేపీహెచ్‌బీలోని ఓ లేడీస్ హాస్టల్‌లో తన బంధువును విక్రాంత్ చేర్పించాడు. ఈ క్రమంలో హాస్టల్ యజమానిగా ఉన్న మహిళతో పరిచయం పెంచుకున్నాడు. తాను ఎంపీ కుమారుడినని.. జూబ్లీహిల్స్‌లో జ్యూయలరీ షాపు ఉందని నిందితుడు ఆమెను నమ్మించాడు. దీంతో రీమోడలింగ్ చేయించాలంటూ గొలుసును విక్రాంత్‌కు హాస్టల్ యజమాని ఇచ్చారు. దీనికి మరింత బంగారం అవసరమని చెప్పి నిందితుడు రూ.లక్ష తీసుకుని కనిపించకుండా పోయాడు. మోసపోయినట్లు గ్రహించిన హాస్టల్ యజమాని.. కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడిపై గతంలో 14 కేసులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy